
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

కడప


గురువారం 17 ఆగస్టు 2017

6 లో

భూగద్దలపై అధికారులు సీరియస్

- అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె భూకబ్జాలపై విచారణ
- రాజంపేట ఆర్డీవో నేతృత్వంలో 6 టీమ్‌ల ఏర్పాటు
- భూఆక్రమణలపై 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు

దొరికిన కాడికి ఆక్రమించుకోవడం, దర్జాగా సాగు చేసుకోవడం, అర్హత లేకున్నా ఆక్రమణల పర్వంతో భూములు గుప్పిట్లో పెట్టుకోవడం లాంటి భూగద్దలపై రెవెన్యూ అధికారులు సీరియస్ అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం నేతృత్వంలో 6 టీమ్‌లతో విచారణ చేపట్టనున్నారు.



అక్రమార్కుల చెట్ట'పట్టా'ల్

- వాగు, చెరువు, ప్రభుత్వ భూములకు ప...
- అసైన్డ్‌కమిటీ ఆమోదం లేకుండా వందల ఎకరాలు స్వాహా
- కాశినాయన, అట్లూరు మండలాల్లో మహా భూమాయ

ప్రభుత్వ భూముల్లో భూగద్దలు


బడా బాబుల చేతుల్లో వేల ఎకరాలు

అన్యాక్రాంతం భూములను పరిశీలించిన అఖిలపక్షం

ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలు

కడప గడపలో 'పవన'కాంతులు

కడప గడపలో పవన (విండ్) విద్యుత్ కాంతులు వెదజల్లనున్నాయి. 400 మెగా వాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ఆరేళ్ల క్రితం ప్రారంభమైన పనులు చకచకా జరుగుతున్నాయి. ఇప్పటికే 150 మెగావాట్ల విద్యుత్ వినియోగంలోకి వచ్చింది. పవన విద్యుత్ టవర్లు (గాలిమరలు) ఏర్పాటైన రెండు ప్రాంతాల్లో అటవీ, రెవెన్యూ శాఖల మధ్య స్థలానికి సంబంధించి గ్రీన్ కోర్టులో వివాదం నడుస్తున్నా మిగతా చోట్ల పనులు వేగం పుంజుకున్నాయి. ఓ వైపు సోలార్ (సూర్యరశ్మి) విద్యుత్, మరోవైపు పవన విద్యుత్ ఉత్పత్తితో జిల్లాలో విద్యుత్ కాంతులు మరింత వెదజల్లే పరిస్థితులున్నాయి. మిగతా గాలిమరల ఏర్పాటుతో లక్ష్యం 400 మెగావాట్ల ఉత్పత్తి జిల్లా వినియోగంలో భాగస్వామ్యం కానుంది.



- 20 కంపెనీలు.. 500 గాలిమరలు
- 400 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యం
- వినియోగంలోకి ఇప్పటికే 150 మెగావాట్లు

6 లో

చుక్కల భూముల రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోండి

గాలివీడు: చుక్కల భూములు కల్గిన రైతులు సంబంధిత ఆధారాలతో మీసేవలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ భవానీ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ చుక్కల పట్టాల భూములకు సంబంధించిన ఆర్‌హెచ్‌ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి పొందాలన్నారు. ఆర్‌హెచ్ నకలుతో పాటు వంశ పారంపర్యంగా పొందిన భూములైతే వారసత్వ, మరణ ధృవపత్రాలను జతపరిచి మీసేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలా కాకుండా చుక్కల భూముల క్రయ విక్రయాలు చేసి ఉంటే రిజిస్ట్రారు డాక్యుమెంటు నకళ్లు, రెవెన్యూ రికారుల్లో పొందుపర్చిన 1బీ అడంగల్ ప్రతులతో దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తులను తాము పరిశీలించి రైతులకు నోటీసులు ఇస్తామన్నారు. 15 రోజుల అనంతరం సదరు భూములపై ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే రికార్డుల మేరకు నివేదికలను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. చుక్కల పట్టాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీటీ చిట్టిబాబు, సీనియర్ సహాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, సర్వేయర్ బాలాజీ, వీఆర్‌వోలు పుష్పరాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి యువత నడుం బిగించాలి


కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న కందుల రాజమోహన్‌రెడ్డి


కందుల రాజమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన యువకులు

బద్వేలు : జిల్లాలో బీజేపీని బలోపేతం చేసేందుకు యువత నడుం బిగించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కందుల రాజమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో భారతీయ యువమోర్చ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కందుల రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలనలో అన్ని వర్గాల వారికి మేలు కలుగుతుందన్నారు. ముఖ్యంగా యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి వివరించే బాధ్యత తీసుకోవాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందుతున్నాయా లేవా, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బద్వేలు నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అన్నివర్గాల ప్రజల వారు నరేంద్రమోదీ పరిపాలనకే జైకొడుతున్నారని, తిరిగి 2019 ఎన్నికల్లో కూడా కేంద్రంలో బీజేపీ తిరుగులేని మెజార్టీ సాధించి, తిరిగి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, వారు చేసిన ద్రోహం రాష్ట్ర ప్రజలు మరువలేరని ఆయన పేర్కొన్నారు. అనంతరం కందుల రాజమోహన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు బీజేపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాకప్పి కందుల రాజమోహన్‌రెడ్డి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చలమారెడ్డి, కేవి రమణయ్య, మైనారిటీ నాయకుడు మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షుడు నానబాల వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, పసుపులేటి బాల, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ ప్రణాళికలు

కడప, అర్బన్ : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ బాబూరావునాయుడు సూచించారు. బుధవారం రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడప, రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లోని 45 ప్రమాద స్థలాలను గుర్తించినట్లు తెలిపారు. వీటి నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశామని పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. వచ్చే భద్రతా కమిటీ సమావేశంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 13 రోడ్లలో 1123 ప్రదేశాలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వీటి నివారణకు రూ.7.45 కోట్లు అంచనాతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వాహన చోదకులు సైతం నిబంధనల మేర డ్రైవింగ్ చేయాలని లేకుంటే కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజంపేట, చిట్వేలి జంక్షన్ వద్ద ఒంటిమిట్ట, మంగంపేట అలంఖాన్ పల్లె వద్ద బోర్డులు పెట్టాలన్నారు. జాతీయ రహదారుల నుంచి గ్రామాలకు వెళ్లే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి ఓవర్ టేక్ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ యాజమాన్యంతో సమన్వయపరచి వాహనాల వెనుకవైపు రేడియం స్టిక్కర్లు అంటించి వాహనాలు నడిపేలా అవగాహన తేవాలన్నారు. కడప మున్సిపల్ పరిధిలోని అప్సర థియేటర్, ఐటీఐసర్కిల్, బిల్టప్, పాతరిమ్స్ వద్ద నెలలోపు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాయచోటి ఘాట్‌లో మొన్న రాత్రి జరిగిన వాహన ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది రిమ్స్‌లో చేర్చి ప్రాణాలు కాపాడారని వారికి క్యాష్ అవార్డు అందించారు. ఏఎస్ఐ రఘురామ్, పోలీసు కానిస్టేబుళ్లు రాజగోపాల్, యోబులకు కలెక్టర్, ఎస్పీలు అవార్డులు అందించారు. సమావేశంలో డీటీసీ బసిరెడ్డి, సీపీవో తిప్పేస్వామి, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సంజీవరావు, ఆర్అండ్‌బీ ఈఈ చంద్రశేఖర్, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా జట్టు విజయం

కడప, రవీంద్రనగర్ : కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం క్రీడామైదానాల్లో జరుగుతున్న అండర్-16 అంతర్ జిల్లా క్రికెట్‌పోటీలో కృష్ణా జిల్లా వెస్టుగోదావరిపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మరో మ్యాచ్ తూర్పుగోదావరి, విశాఖపట్నం మధ్య హోరాహోరీగా జరుగుతోంది. వైఎస్ఆర్ ఏసీఏ క్రీడామైదానంలో నెల్లూరు-చిత్తూరు మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.


చిత్తూరు-నెల్లూరు మధ్య మ్యాచ్

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం

● రైల్వేకోడూరులో సీసీ కెమెరాల గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ





కోడూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ బాబూజీ, కోడూరులో సీసీ కెమెరా పనితీరు పరిశీలిస్తున్న ఎస్పీ

రైల్వేకోడూరు: ప్రజల సహకారంతో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ తెలిపారు. బుధవారం రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల గదిని ప్రారంభించారు. అలాగే ఏపీఎండీసీ సీపీవో కేదార్‌నాథ్ రెడ్డి పోలీసు రెస్ట్‌హౌస్‌ను ప్రారంభించారు. ఎస్పీని రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌కు సాదరంగా కోడూరు సీఐ కె.సాయినాథ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైల్వేకోడూరు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, దీంతో పోలీసులు చాలా ముందుకు వెళ్లేందుకు అవకాశాలు ఉన్నాయని, దాతలు సీసీ కెమెరాలకు ఇచ్చిన సహకారం మరువలేమన్నారు. రైల్వేకోడూరులో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి కృషి చేసిన ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంను అభినందించారు. సీసీ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలు అరికట్టవచ్చని, చాలావరకు దొంగతనాలకు గురౌతున్న వాహనాలను పట్టుకోవడం సులభతరంగా ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం దిశగా పయనించాలని పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలను పరిశీలించారు. కంప్యూటర్‌లో ఎలాంటి సమాచారాలు వస్తున్నాయని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సం, జిల్లా డెమోకారిడార్ నోడల్ ఆఫీసర్ సుధాకర్, ఒంటిమిట్ట సీఐ రవికుమార్, రాజంపేట రూరల్ సీఐ మురళీనాయక్, సీఐ రామాంజినాయక్, ట్రైనీ ఇన్‌స్పెక్టర్స్ రాజాబాబు, పసుపులేటి విజయభాస్కర్, కడప ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం, బెరైటీస్ వ్యాపారీ తోటసుబ్రమణ్యం సాయి, భుజంగేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ పరిటాల జగన్నాధం, వైసీపీ పట్టణ కన్వీనర్ సీహెచ్ రమేష్‌బాబు, అధికార ప్రతినిధి మందల నాగేంద్ర, పట్టణ ఉప కన్వీనర్ రౌఫ్, ప్రముఖ న్యాయవాది శంకరయ్యనాయుడు, మామిడి వ్యాపారి తిమ్మిశెట్టి పల్లెమణి, యువ టీడీపీ నాయకుడు పోతురాజు నవీన్, కోడూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కూటీని ఢీకొన్న కారు - వ్యక్తి మృతి

బద్వేలు: బద్వేలు - మైదుకూరు జాతీయ రహదారి చెన్నంపల్లె సమీపంలో పెట్రోలు బంకు వద్ద బుధవారం స్కూటీని కారు ఢీకొన్న సంఘటనలో ఎం.వాసుదేవుడు(72) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బద్వేలు పట్టణం కుమ్మరికొట్టాలకు చెందిన వాసుదేవుడు తనస్కూటిపై తన మనవరాలిని ఎక్కించుకొని చెన్నంపల్లె సమీపంలో ఉన్న పెట్రోలు బంకుకు ఇంటి నుంచి బయలుదేరాడు, పెట్రోలు బంకువద్ద స్కూటిలో ఉన్న మనవరాలిని రోడ్డుపక్కన దింపి రోడ్డుకు అటువైపు ఉన్న పెట్రోలు బంకుకు వెళుతుండగా బద్వేలు నుంచి వేగంగా వస్తున్న ఏపీ04ఏవి0127అను నెంబరుగల కారు స్కూటీని ఢీ కొనడంతో వాసుదేవుడు అక్కడిక్కడే మృతి చెందాడు. కారును సంఘటన స్థలంలోనే వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాసుదేవుడు

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలిలో నాలుగు చక్రాల బండిపై రోజూ బిక్షమెత్తుకుంటూ జీవిస్తున్న సుమారు 80 వయసున్న గుర్తుతెలియని వృద్ధుడు బుధవారం సాయంత్రం మృతిచెందినట్లు ఎఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అంత్యక్రియల కోసం నగరపంచాయతి వారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. వృద్ధుడు ఆచూకితెలిస్తే తమకు తెలపాలని ఆయన వివరించారు. ఎస్ఐ కేసునమోదుచేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

పులివెందుల ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావు



ఏఎస్పీ కృష్ణారావుకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న సీఐలు

పులివెందుల టౌన్: పులివెందుల ఏఎస్పీగా ఐపీఎస్ అధికారి కృష్ణారావు బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బాధ్యతలు చేపట్టారు. పులివెందుల ఏఎస్పీగా పనిచేస్తున్న అన్బురాజన్ గత నెలలో బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఇక్కడ ఎవరినీ నియమించలేదు. ప్రభుత్వం మళ్లీ ఐపీఎస్ అధికారినే ఏఎస్పీగా పులివెందులకు నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ గ్రేహౌండ్స్ నుంచి ఇక్కడికి ఏఎస్పీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐలు ప్రసాద్, రామకృష్ణుడులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆయనకు స్వాగతం పలికారు.

తప్పిపోయిన వ్యక్తి అప్పగింత

లింగాల: గత 7 సంవత్సరాల క్రితం తప్పిపోయిన వ్యక్తిని లింగాల పోలీసులు పట్టుకొని వారి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. అకక్కలగారి పల్లె గ్రామానికి చెందిన దేవిరెడ్డి మోహన్ రెడ్డి గత 7 సంవత్సరాల క్రితం కనిపించకుండా పోయాడు. దీంతో అతని భార్య లక్ష్మికాంతమ్మ, బంధువులు ఎంత వెతికినా కనిపించలేదు. 2015లో లింగాల పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో లింగాల పోలీసులు వెతుకులాట కొనసాగిస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు అతని ఆచూకీ బెంగుళూరులో లభించడంతో తమ సిబ్బందితో వెళ్లి అతనిని తీసుకొచ్చి అతని భార్యకు అప్పగించినట్లు తెలిపారు.



తప్పిపోయిన మోహన్‌రెడ్డిని భార్యకు అప్పగిస్తున్న ఎస్ఐ

నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

● రాష్ట్ర పరిపాలన గాలికి వదిలేసిన ప్రభుత్వం ● సీపీఐ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య

పులివెందుల టౌన్ : నంద్యాల ఉప ఎన్నికల కోసం ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని సీపీఐ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య విమర్శించారు. వందల కోట్లు నష్టం చేస్తూ రాష్ట్ర పరిపాలన గాలికి వదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై సీపీఐ బృందం అన్ని జిల్లాల్లో పర్యటన చేస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా పులివెందుల తాలూకా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓబులేసుతో కలిసి స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో కరువు తాండవం చేస్తున్నా నివారణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తొండూరు మండలం కృష్ణంగారిపల్లె గ్రామంలో ఎక్కడా చీనీ చెట్లకు కాయలు కాచే పరిస్థితి కనిపించలేదన్నారు. వందల ఎకరాల్లో చెట్లు కొట్టిన పరిస్థితి కనిపిస్తోందన్నారు. వేరుశనగ పూర్తిగా ఎండిపోయిందని, కరువు నివారణ చర్యలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పైడిపాళెం రిజర్వాయర్‌లో చుక్కనీరు లేవన్నారు. ఈ రిజర్వాయర్ నుంచి పులివెందులను సస్యశ్యామలం చేస్తామని, ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని ప్రభుత్వం బూటకపు మాటలు చెప్పిందన్నారు. ఒక్క సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల ప్రాంతానికి తప్పా మరెక్కడా నీళ్లు రాలేదన్నారు. పులివెందుల నియోజకవర్గానికి పైడిపాళెం నుంచి నీళ్లు ఇస్తామని నమ్మబలికి సతీష్‌రెడ్డి తన గడ్డాన్ని తీయించుకునేందుకు రాజకీయ జిమ్మిక్కులు చేశారన్నారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఒక నంద్యాలకే పరిమితమయ్యారని, దీంతో పాలన గాడి తప్పిందన్నారు. ఈ నెల 18, 19 తేదీలలో కరువు పరిస్థితిపై ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా సెక్రటరీ ఈశ్వరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రామయ్య, రైతు సంఘం నాయకులు ఎం.వి సుబ్బారెడ్డి, చంద్ర, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బషీరున్నిసా, విజయలక్ష్మి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, ఓబులేసు

కత్తర్‌లో అష్టకష్టాలు పడుతున్న కోడూరు యువకుడు

● తన కుమారుడిని స్వదేశానికి రప్పించాలని జిల్లా ఎస్పీకి విన్నవించిన తల్లి

రైల్వేకోడూరు: కత్తర్‌లో పట్టణంలోని రంగనాయకులపేటలో నివాసం ఉంటున్న లక్ష్మీ, నారాయణరెడ్డిలకు చెందిన కుమారుడు బూజుల పవన్‌కుమార్‌రెడ్డి (22) అష్టకష్టాలు పడుతున్నాడని అతన్ని స్వదేశానికి రప్పించాలని జిల్లా ఎస్పీ బాబూజీకి యువకుడి తల్లి లక్ష్మీ విన్నవించింది. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఎస్పీకి ఆ మేరకు ఆమె వినతిపత్రం అందజేశారు. రాజంపేటకు చెందిన గల్ఫ్ ఏజెంట్ కత్తర్‌కు పంపించాడని షేట్ ఇంటిలో డ్రైవర్‌గా ఉంటున్నాడన్నారు. కత్తర్‌లో పోలీసులు పవన్‌కుమార్ నడుపుతున్న కారుకు అపరాధ రుసుం రూ.2.5 లక్షలు వేశారని తెలియడంతో అంతుచిక్కని అయోమయంలో అతను వెంటనే ఎంబసీ వారిని ఆశ్రయించాడని, అయినా అక్కడి అధికారులు పట్టించుకోలేదన్నారు. పవన్ నడుపుతున్న కారుకు మొత్తం రూ.2.5 లక్షలు చెల్లించాలని కత్తర్ పోలీసులు తెలపడంతో కత్తర్‌లో కష్టాలగురించి షేట్‌కు విన్నవించాడు. పవన్‌కుమార్‌రెడ్డికి షేట్ పాస్‌పోర్టుతో పాటు టిక్కెట్‌కూడా ఇచ్చాడు. తీరా ఎయిర్‌పోర్టుకు వెళితే షేట్ ఇచ్చిన టిక్కెట్ ఫేక్ అని తేలిపోయింది. ఇంతకు కత్తర్‌లోని షేట్ దగ్గర జరుగుతున్న తతంగం గురించి అర్థం కాకపోవడంతో పవన్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆందోళనలో పడ్డాడన్నారు. తనని పంపిన ఏజెంట్‌ను కూడా పట్టించుకోలేదని, తమ కుమారుడిని స్వదేశానికి పిలించాలని తల్లి లక్ష్మీ జిల్లా ఎస్పీ బాబూజీని విన్నవించారు. ఆయన చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు విన్నవించినట్లు బాధితురాలు లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు.



జిల్లా ఎస్పీ బాబూజీకి విన్నవిస్తున్న బాధితురాలు

విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించండి

రాజంపేట టౌన్ : విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభుడు ప్రశాంతX ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాజంపేట వసతి గృహాల్లో నిద్రలో భాగంగా పట్టణంలోని బాలుర వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి





బీసీ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న అవ్వారు మల్లికార్జున, తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీసీ నేతలు

ఒంటిమిట్ట : చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషనX లు కల్పించాలని ఆంధ్రప్రదేశX బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టిన రాజకీయ బీసీ సంకల్పయాత్ర బుధవారం ఒంటిమిట్టకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో రిజర్వేషనX లను సాధించుకు నేందుకు బీసీ నాయకత్వాలన్నీ ఐక్యం కావా ల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో కూడా బీసీలకు తీవ్ర వివక్ష కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు గానూ బీసీల జనాభా ప్రకారం 85 నుంచి 90సీట్లు రావాల్సి ఉండగా కేవలం 20 నుంచి 30 సీట్లు మాత్రమే ఇస్తు న్నారని బీసీ జనా భాను లెక్కించి రాజ్యాంగ పరంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బీసీ ఉద్యోగులకు పదోన్నతు ల్లో రిజర్వేషనX లను, బీసీ సబ్‌ప్లానX ను వెంటనే అమలు చేయాలని, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన ఇతర కులాలను బీసీలో చేర్చేప్రయత్నాన్ని విరమించాలని ఆయన కోరారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీసీ మహాసభ కడప పార్లమెంట్ కన్వీనర్ రామపరమాత్మ, ఓబీసీ సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షుడు జి.కె.మునయ్య, బీసీ మహాసభ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ నరసింహులు, యువజన నాయకులు అవ్వారు రామ్మోహనX , బీసీ నేతలు పాల్గొన్నారు.

బీసీలు బలోపేతంకావాలి

రాజంపేట : బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం కావాలని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, కడప పార్లమెంట్ కన్వీనర్ గాలి రామపరమాత్మలు పేర్కొన్నారు. బుధవారం మహాసభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ సంకల్పయాత్ర రాజంపేట మెయిన X రోడ్డు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం వారు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన X కల్పించాలని, బీసీ జనాభాను లెక్కించి రాజ్యాంగపరంగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ ఆంజనేయులు, తొగటవీర క్షత్రియ రాష్ట్ర యూతX అధ్యక్షుడు పత్తుపోగుల ఆదినారాయణ, బీసీ మాజీ అధ్యక్షులు వర్దిసుధాకర్ బాబు, చలపతి, రాజాబాబు, సూర్య, చంద్రగోవర్ధనX , వెంకటసాయి పాల్గొన్నారు.

కొటికేవాండ్లపల్లెను పీడిస్తున్న జ్వరాలు

● బెంగుళూరు, తిరుపతిలలో చికిత్సలు.. ● అయినా తగ్గని పరిస్థితి



జ్వరంతో బాధపడుతున్న 6వ తరగతి విద్యార్థిని వెంకటేశ్వరి

సుండుపల్లె: మండలంలోని చిన్నగొల్లపల్లెలోని కొటికావాండ్లపల్లెను నెలరోజులుగా జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. దీంతో చాలామంది జ్వరపీడితులు బెంగుళూరు, తిరుపతి తదితర ప్రధాన పట్టణాల్లో వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారు. గ్రామంలో 25 కుటుంబాల వారు జీవిస్తున్నారు. వంద మందికిపైగా జనాభా కల్గిన ఈ గ్రామంలో ప్రతి ఇంటిలో ఇద్దరి నుంచి ముగ్గరు చొప్పున జ్వరాలతో బాధపడుతున్నారు. వర్షాకాలం కావడంతో దోమల బెడద అధికమై రోజురోజుకు జ్వరాలు విజృంభిస్తున్నాయి. రాయచోటి పట్టణంలో వైద్యసేవలు పొందినప్పటికీ జ్వరాలు తగ్గకపోవడంతో 20 మందికిపైగా బెంగుళూరు పట్టణంలో చికిత్సలు చేయించుకుంటున్నారు. మరో పది మంది తిరుపతిలోని పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకుంటుండగా మిగిలిన వారు సుండుపల్లె, రాయచోటి, కడప తదితర ప్రాంతాల్లో చికిత్సలు చేయించుకుంటుండగా కొంత మంది మాత్రలతో సరిపెట్టుకుంటున్నారు. అలాగే వెంకటేశ్వరి, బాలాజీ అనే 6వ తరగతి విద్యార్థులు 15 రోజులుగా జ్వరంతో బాధపడుతూ ప్రతిరోజు రాయచోటికి ఇంటికి తిరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇకపోతే వర్షాలు కురిసిన సమయంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై గ్రామీణులకు అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది గత మూడు నెలలుగా ఆచూకి లేరని ఆ గ్రామస్తులు అంటున్నారు. దీంతో పొలం పనులు, కూలి పనులు మానేసి ప్రతిరోజు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.

ఇంటిల్లిపాదికి జ్వరాలే..



మా ఇంటిల్లిపాదికి జ్వరాలే. ఇంట్లో 7 మంది ఉంటే అందరూ జ్వరాలతో బాధపడుతున్నారు. ఒకరి తరువాత ఒకరికి జ్వరాలు వస్తుండడంతో నెల రోజులుగా ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నాం. అయినా జ్వరాలు తగ్గడం లేదు. కొంత మంది బెంగుళూరుకు వెళ్లి చికిత్సలు చేయించుకోవడంతో జ్వరాలు కొంత అదుపులోకి వచ్చాయి.

-రామాంజులు, కొటికేవాండ్లపల్లె

వైద్య సేవలు అందడంలేదు



మా గ్రామానికి వైద్య సిబ్బంది వచ్చి మూడు నెలలు అయింది. జ్వరాలతో నెల రోజులుగా అల్లాడుతున్నా పట్టించుకునేవారు లేరు. వైద్య సేవలు సకాలంలో అందితే సమస్యలుండవు. ఒక్కొక్క ఇంటికి 20 నుంచి 40 వేల రూపాయల వరకు జ్వరాలకు ఖర్చు పెట్టుకున్నాం.

- రఘునాథనాయుడు, కొటికేవాండ్లపల్లె

మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి



ప్రతి రోజు వ్యవసాయ పనులు, కూలీ పనులు చేసుకుని జీవిస్తున్న మాకు నెల రోజులుగా జ్వరాలు పట్టిపీడిస్తుండడంతో అన్నీ కష్టాలే.. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఆసుపత్రికి వెళ్లాలంటే వేలకు వేలు ఖర్చు అవుతోంది. అయినా జ్వరాలు తగ్గడం లేదు. ప్రభుత్వ వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదు.

- కాంతమ్మ, కొటికేవాండ్లపల్లె

నేడు రెవెన్యూ గ్రామ సదస్సు

సుండుపల్లె: మండలంలోని గుండ్లపల్లెలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు డీటీ పరమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశానికి సర్వేయర్, వీఆర్‌వోలు, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది హాజరవుతారని, భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ

రాజంపేట రూరల్ : చెత్త నుంచి సంపద తయారీ చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి రమణయ్య తెలిపారు. రాజంపేట మండలం కూచివారిపల్లె గ్రామంలో బుధవారం ప్రత్యేక అధికారి రమణయ్య ఆధ్వర్యంలో చెత్త సేకరణ సిబ్బంది రిక్షాను ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మనX మల్లికార్జుననాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటయ్యనాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామనరసింహులు, మాజీ ఉపసర్పంచX అజయ్ భాస్కర్, జగదీష్, కిషోర్‌లు హాజరై మాట్లాడుతూ రెండు బుట్టలలో తడి, పొడి చెత్తలుగా వేరు చేసే గ్రీనX అంబాసిడర్లో సేకరిస్తారన్నారు.

ఇంటి వద్దకు వెళ్ళి సేకరించి న చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలిం చి అక్కడ వేరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఏపీవో దినకర్‌బాబు, ఆర్పీ ముత్తయ్య, కార్యదర్శి నరసింహులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఎస్సీ, ఎస్టీలకు మంత్రి క్షమాపణ చెప్పాలి

సుండుపల్లె: దళిత జాతిని అవమాన పరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలకు క్షమాపణ చెప్పాలని డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరనాగయ్య, చంద్రశేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు శ్రీనివాసులు, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు మాదిక ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా దళితులను కించపర్చే విధంగా దళితులు శుభ్రంగా ఉండరని, సరిగ్గా చదవరని వంటి అవమానంగా మాట్లాడారని వారు తెలిపారు. వెంటనే మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బోరుబావులు మూసివేత

సుండుపల్లె: మండలంలోని సిద్దారెడ్డిగారిపల్లె, పెద్దమాదిగపల్లెతో పాటు మరోపల్లెలో రైతు పొలంలో వేసి నిరుపయోగంగా ఉన్న మూడు బోరుబావులను మూసివేసినట్లు వీఆర్‌వో-2 హేమనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరుబావులు వేసుకుని ఎటువంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా ఉన్న బోర్లను గుర్తించామని, ఎటువంటి ప్రమాదం సంభవించకముందే వాటిని మూసివేశామని ఆయన తెలిపారు. వీఆర్ఏ, గ్రామ నౌకర్ల సహాయంతో మూడు బోరుబావులను మూశామని ఆయన తెలిపారు. ఇలా నిరుపయోగంగా ఉన్న బోర్లను గుర్తించి మూసివేయడం జరుగుతుందన్నారు.

నేడు కార్పొరేషనX రుణాలకు ఇంటర్వ్యూలు

సిద్దవటం : కార్పొరేషనX రుణాలకు గురువారం ఉదయం 10గంటలకు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయసింహ తెలిపారు. మండలంలో నిరుద్యోగ యువతీ, యువకులు వారు ఒరిజినల్ ఆధార్‌కార్డు, రేషనX కార్డు, కులధృవీకరణపత్రములతో హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలకు సంబందిత శాఖ అధికారులు, బ్యాంకర్లు హాజరవుతారని ఆయన కోరారు.

నేడు ఉచిత పశువైద్యశిబిరం

సిద్దవటం : మండల పరిధిలోని మూలపల్లెలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎం.మురళీ తెలిపారు. ఉచిత పశువైద్యశిబిరం ఉదయం 7గంటలకు ప్రారంభమవుతుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ శిబిరం, మార్కెట్ కమిటీ చైర్మనX మల్లు సంజీవరెడ్డి అధ్వర్యంలో జరుగుతుందని సెక్రటరీ తెలిపారు.

సీహెచX వో కుసుమకుమారికి అభినందనల వెల్లువ

రాజంపేట : చిట్వేలి సీహెచX వోగా పనిచేస్తున్న కుసుమకుమారికి అభినందనలు వెల్లువెత్తాయి. ఆమె ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజంపేట ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే, విప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మంల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా వైద్యశాఖలో ఆమె సేవలు అందిస్తున్నారని ఇందుకు ప్రభుత్వం అవార్డు అందజేయడం అభినందనీయమని రాజంపేట, చిట్వేలి వైద్యశాఖా సిబ్బంది, ఆమెను ప్రశంసించారు.

కృషి పట్టుదలతో లక్ష్యం సాధించాలి




సమావేశంలో మాట్లాడుతున్న కమాండెంట్ రాజాకిషోర్‌బాబు, కమాండెంట్‌కు సన్మానం చేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

సిద్దవటం : కృషి, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని 11వ బెటాలియనX కమాండెంట్ రాజాకిషోర్‌బాబు అన్నారు. మాధవరంలోని చైతన్య హ్యాపీకిడ్స్ పాఠశాలలో 11వ బెటాలియనX కమాండెంట్ రాజాకిషోర్‌బాబు రాష్ట్రపతి విశిష్ట సేవాపతకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అందుకున్న సందర్భంగా కరస్పాండెంటు అనిల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో మెలిగి భవిషత్తులో మంచి ఉన్నత పదవులు సాధించాలన్నారు. చదువులో వెనకపడ్డామని నిరాశ చెందకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని సాధించేటప్పుడు ఎన్నో ఆటుపోట్లు ఎదరవుతాయని, వాటిని ఛేదించుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. అనంతరం కమాం డెంటుకు, రిటైర్డ్ ఆర్మీ మేజర్ రామచంద్రారెడ్డికి పాఠశాల తరపున పూలమాల, శాలువా కప్పి సన్మానం చేశారు. ముందుగా పెద్దపల్లె మాజీ సర్పంచX కె.వి.సుబ్బయ్య, బీసీ మండల ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య కమాండెంట్ రాజాకిషోర్‌బాబు పతకం అందుకున్న సంతోషంతో ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి, రామకృష్ణకవి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద డ్రైవర్ల కోసమే ఎల్‌ఎల్‌ఆర్



ఆటో డ్రైవర్లకు ఎల్‌ఎల్‌ఆర్‌లు అందజేస్తున్న ఎంవీఐ రాజాబాబు

రాజంపేట రూరల్ : ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు వారి బ్యాడ్జీలకు అవసరమైన ఎల్‌ఎల్‌ఆర్‌లు మంజూరు చేయడం జరిగిందని ఎంవీఐ రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం ఆటో యూనియనX నాయకుల ఆధ్వర్యంలో మంజూరైన ఎల్‌ఎల్ ఆర్‌లను ఎంవీఐ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంవీఐ ఎనX వీరాజాబాబు మాట్లాడుతూ ఆటో నడిపే వారు ప్రమాదాలు జరుగకుండా ఆటోలు నడపాలని సూచించారు. ఎల్‌ఎల్‌ఆర్ పొందిన వారు వారి బ్యాడ్జీల లైసెన్సు చేసుకొని లబ్ధిపొందాలన్నారు. సుమారు 100మందికి పైగా రాజంపేటలో ఆటో డ్రైవర్లకు లైసెన్సుల కోసం ఎల్‌ఎల్ ఆర్‌లు ఇచ్చామన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియనX నాయకుడు ఎంఎస్ రాయుడు, సీపీఐ మహేష్, సికిందర్, ఎంవీఐ సిబ్బంది నాగేంద్ర, ఆదినారాయణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

జగనX వి దిగజారుడు రాజకీయాలు




సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనరసయ్య

నందలూరు : ప్రతిపక్ష నేత వైఎస్ జగనX మోహనX రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు. బుధవారం అరవపల్లెలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలోని టీడీపీ మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తున్నారన్నారు. ఆర్‌టీసీ మాజీరీజనల్ చైర్మనX ఎద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పేరుగాంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జగనX ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదని దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి కుమారుడు అన్న పేరు తప్ప ఆయన సాధించింది ఏమీ లేదన్నారు. సర్పంచX సమ్మెట శివప్రసాద్ జడ్పీటీసీ శివరామరాజు మాట్లాడుతూ నంద్యాల లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని జోష్యం పలికారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షనX సభ్యులు మున్వర్‌బాషా, మాజీ ఎం పీపీ పల్లె సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు కోటేశ్వర నాయుడు,శివకుమార్, బెస్తబాబు, గుణాయాదవ్, హెచX డీ ప్రసాద్, గౌస్‌పీర్, రమణయ్య, సర్పంచX లు సుబ్బారెడ్డి, శ్రీని వాసులు, ఎంపీటీసీ శ్రీరాములు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: నక్షత్రం
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

ఎముకలవైద్యుడిగా అనిల్‌కుమార్ నియామకం



రైల్వేకోడూరు: కోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రం ఎముకలవైద్యుడిగా అనిల్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఒంగోలు నుంచి కోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రానికి బదిలీపై వచ్చారని డిప్యూటీ సివిల్‌సర్జన్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సకాలంలో సక్రమంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

గోవిందుడికి ఘనంగా అభిషేక పూజలు



శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజంపేట : మండల పరిధిలోని కొత్తబోయనపల్లెలో వెలసి ఉన్న శ్రీ కృష్ణ మందిరంలో శ్రీకృష్ణపరమాత్మకు బుధవారం ఘనంగా అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బోయనపల్లె గ్రామస్తు లు పెద్దవీరయ్యయాదవ్, చిన్న వీరయ్యయాదవ్, పాపయ్యయాదవ్, బాలవీరయ్యయాదవ్, వీరనరసింహులుయాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు అనంతరం విచ్చేసి న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల మల్లికార్జునయాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేలం ద్వారా ఆలయ భూములకు రూ.20 వేలు ఆదాయం

సుండుపల్లె: మండలంలోని పొలిమేరపల్లె వైఎస్‌పాలెం గ్రామాల్లో బుధవారం దేవాదాయ శాఖ ఈవో మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ భూముల కౌలుకు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ భూములకు రూ.20,500 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు.

భూగద్దలపై అధికారులు సీరియస్

కడప, ఆంధ్రజ్యోతి

వందల ఎకరాల్లో భూములను తమ కబంధ హస్తాల్లోకి పెట్టుకున్నారు. ఏళ్ల తరబడి అనుభవిస్తున్నారు. ఈ భూదందాలపై ఆంధ్రజ్యోతిలో గత నెల 23న 'ప్రభుత్వ భూములపై భూగద్దలు' ఈ నెల 16న 'అక్రమార్కుల చెట్టాపట్టాల్' అనే కథనాలు ప్రచురితమయ్యాయి. సీపీఎం నేతృత్వంలో అఖిలపక్ష కమిటీ కూడా ఇక్కడ పర్యటించింది. పత్రికల్లో కథనాలు రావడం, సీపీఎం నేతృత్వంలో అఖిలపక్షం కమిటీ ఈ భూకబ్జాలపై పర్యటించడం లాంటి పరిస్థితుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ భూములపై విచారణకు ఆదేశించారు. నిక్కచ్చిగా విచారించి నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ఆర్డీవో నేతృత్వంలో 6 టీములు గురువారం నుంచి ప్రత్యక్ష విచారణకు దిగనున్నాయి. ఒక్కో టీమ్‌లో తహసీల్దార్, సర్వేయర్, వీఆర్వో ఇతర సిబ్బంది సుమారు ఐదారుమంది వరకు వుంటారు. వీలైనంత త్వరగా ఈ విచారణ పూర్తి చేసి కలెక్టర్‌కు నివేదిక అందించనున్నారు. అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె ప్రాంతాల్లో 2007 వరకు ప్రభుత్వ రికార్డుల్లో వున్న భూములు ఆ తరువాత పరులపాలయ్యాయి. ఎలాంటి అర్హతకు సంబంధించిన ఆధారాలు లేకుండానే భూములు కొందరు రెవెన్యూ అధికారులు అప్పగించడంతో ఈ తంతు భారీగా సాగింది. ఇదే భూములను 2000 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ తెలుగు గంగ ముంపువాసులకు కేటాయించారు. ఇవన్నీ పక్కనపెట్టిన కబ్జాదారులు వాటిని కాజేశారు. వందల ఎకరాల్లో అక్కెంగుండ్లలో ప్రభుత్వ భూమిని అసైన్డ్ కమిటీ ఆమోదం లేకుండానే పట్టాలు రాసివ్వడం వీరిలో హైదరాబాద్, గుంటూరు, బెంగుళూరు, రాజమండ్రి, ప్రకాశం జిల్లాతో పాటు కడపకు చెందిన వారు కూడా వుండడం విశేషం. అక్కెంగుండ్ల కొండల్లో 130 నుంచి 153 సర్వే నెంబర్లలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఇతరుల స్వాధీనంలో వున్నట్లు ఆరోపణలు వున్నాయి. ఒక్కొక్కరు వంద ఎకరాలకు పైగా తమ చేతుల్లో వుంచుకున్నారు. ఇలాంటి ఆక్రమణలపై గురువారం నుంచి రంగంలోకి దిగనున్న రెవెన్యూ టీములు నిగ్గు తేల్చనున్నాయి.

కడప, ఆంధ్రజ్యోతి

దొరికిన కాడికి ఆక్రమించుకోవడం, దర్జాగా సాగుచేసుకోవడం, అర్హత లేకున్నా ఆక్రమణల పర్వంతో భూములు గుప్పిట్లో పెట్టుకోవడం లాంటి భూగద్దలపై రెవెన్యూ అధికారులు సీరియస్ అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం నేతృత్వంలో 6 టీమ్‌లతో విచారణ చేపట్టనున్నారు. కాశినాయన మండలంలోని అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లెలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. స్థానికేతరులు, ఇతర జిల్లా వారితో పాటు తెలంగాణకు చెందిన వారు కూడా ఇక్కడ

జమ్మలమడుగు టీడీపీ వర్గాల్లో రాజకీయ వేడి

జమ్మలమడుగు

మంత్రి ఆదినారాయణరెడ్డి మంగళవారం తన కుమారుడు సుధీర్‌రెడ్డిని స్థానిక ఏపీ వైద్యవిధాన పరిషత్ పాలక మండలి అధ్యక్షుడుగా ప్రభుత్వం నియమించకపోతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించడంతో జమ్మలమడుగు టీడీపీ వర్గాల్లో రాజకీయ వేడి పుట్టింది. మంత్రి ఆదినారాయణ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి నామినేషన్ పదవులు తమ రక్తసంబంధీకులకు ఇప్పించడంలో, పోలీసు అధికారుల బదిలీల్లో, బార్ అండ్ రెస్టారెంట్ దక్కించుకోవడంలో పట్టుదలకు పోవడంతో వారి మధ్య ఏపాటి సఖ్యత ఉన్నదో ప్రజలకు తెలుస్తోంది. జమ్మలమడగు నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రయత్నాలు క్రమంగా విఫలం అవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల శ్రీసాయి శివాని కల్యాణ మండపంలో జరిగిన టీడీపీ నియోజకవర్గస్థాయి సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌నాయుడు మాట్లాడుతూ రామసుబ్బారెడ్డికి ఎమ్మెల్సీ పదవి శాశ్వతం కాదన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును అధిష్టానం రామసుబ్బారెడ్డికి కేటాయిస్తుందన్న ఆశాభావం కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆయన ప్రకటనలు మంత్రి ఆది వర్గాన్ని ఇరకాటంలో పడేసింది. పైగా దివంగత కార్మిక మంత్రి శివారెడ్డి కుమార్తె హైమావతి తన అన్న రామసుబ్బారెడ్డికి టీడీపీ టిక్కెట్ రాకపోతే ఆలోచించాల్సి వస్తుందని అధిష్ఠానానికి పరోక్షంగా హెచ్చరికలు పంపారు. నాయకులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం, స్వప్రయోజనాల కోసం పార్టీ అధిష్ఠానానికి ముందరి కాళ్లకు సంకెళ్లు వేసే విధంగా రాబోవు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రకటనలు, హెచ్చరికలు జారీ చేస్తుండడంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు గ్రూపుల మధ్య రాజకీయ వేడి మరింతగా పెరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



అదేం సాహసం కాదు...
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!

కడప గడపలో 'పవన'కాంతులు

కడప, సెవెన్‌రోడ్స్

జల, బొగ్గు, గ్యాస్, ఆధారిత విద్యుత్ ఉత్పత్తితో పాటు సోలార్, విండ్ ఉత్పత్తి కూడా కొనసాగుతోంది. సోలార్, విండ్ ఉత్పత్తికి రాష్ట్రంలో రాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు అనుకూలంగా వున్నా యి. దీంతో ప్రభుత్వం ఈ జిల్లాల్లో ఈ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే కడప జిల్లాలో గాలివీడు, మైలవరం మండలాల్లో రూ.9 వేల కోట్ల వ్యయంతో 9 వేల ఎకరాల్లో 1500 మెగావాట్ల ఉత్పత్తి కోసం పనులు జరుగుతున్నాయి. సంవత్సరంలోగా ఆ ఉత్పత్తి అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా రెండు చిన్న ప్లాంట్ల ద్వారా ఇప్పటికే 60 మెగావాట్లు సోలార్ విద్యుత్తు వినియోగంలో వుంది.

400 మెగావాట్లు.. రూ.2400 కోట్లు

జిల్లాలో గండికోట, బ్రహ్మంగారిమఠం, అనిమల, పోరుమామిళ్ల, తొండూరు, కొండాపురం, పాయకుంట, మల్లెల, ఉడవగుండ సహా మరికొన్ని ప్రాంతాల్లోను పవన విద్యుదుత్పత్తి కోసం దాదాపు 500 గాలిమరలు ఏర్పాటు చేశారు. ఒక్కో గాలిమర సామర్థ్యాన్ని బట్టి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. ఒక మెగావాట్ల ఉత్పత్తికి పరికరాలుసహా ఇతరత్రా కలిపి రూ.6 కోట్లు ఖర్చవుతోంది. ఈ లెక్కన 400 మెగావాట్లకు రూ.2400 కోట్లు ఖర్చు కానుంది.

పవన విద్యుత్ కు కడప జిల్లా అనుకూలం

ఎత్తైన కొండలు వుండే కడప జిల్లా పవన విద్యుత్ ఉత్పత్తికి అనుకూలమని నిపుణులు గుర్తించారు. దీంతో సోలార్ విద్యుత్ కు తోడు పవన విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఔత్సాహికులు పెద్దసంఖ్యలో ముందుకు వచ్చారు. 20 కంపెనీలు గాలిమరల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. కొండ ప్రాంతాలంటే అటవీశాఖ ఆధీనంలో వుం టాయి. అయితే కొన్ని చోట్ల రెవెన్యూశాఖ ఆధీనంలో కూడా వుంటాయని ఆ మేర అనుమతి ఇచ్చినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు.

అందుబాటులోకి 150 మెగావాట్లు


400 మెగావాట్ల పవన విద్యుత్ లక్ష్యంలో ఇప్పటికే 150 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. విద్యుత్ శాఖతో అనుసంధానం ద్వారా సరఫరా చేస్తున్నారు. మిగతా 250 మెగావాట్ల ఉత్పత్తి కూడా నాలుగైదు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం వుంది. ఏది ఏమైనా పవన విద్యుత్ కాంతులు జిల్లాలో విరాజిల్లనున్నాయి.

ఆక్టోపస్ అదరహో

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

• తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.

• గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

• పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.

• ఎటైనా ధూమ్‌ధామ్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.



సర్వశిక్ష అభియాన్ ..అస్తవ్యస్తం

● కీలకమైన పోస్టులన్నీ ఖాళీ ● విధుల్లో ఉన్నది ముగ్గురే

ఎలుక వెక్కిరించిందని ఇంటిని తగులబెట్టినట్లయింది సర్వశిక్ష అభియాన్ పరిస్థితి. సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా పర్యటన ప్రయోజనకరంగా ఉంటుందనుకుంటే అది తిరోగమన దిశగా వెళ్లిందని పలువురు చెప్పుకుంటున్నారు. ఈ ఏడాది జూన్ 2వ తేదీ సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు అధికారి జిల్లా ఎస్ఎస్ఏ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పీవోతో పాటు ఇద్దరు సెక్టోరియల్స్, ఈఈ, డీవైఈఈ, ఎఫ్ఏవోలను మాతృసంస్థకు రిలీవ్ చేశారు. అంతకు ముందే ఒక సెక్టోరియల్ పనికాలం పూర్తి కావడంతో మాతృసంస్థకు వెళ్లారు. దీంతో సర్వశిక్ష అభియాన్ పూర్తిగా ఖాళీ అయినట్లయింది. కేవలం ఇద్దరు సెక్టోరియల్స్‌తో ఎస్ఎస్ఏ కొనసాగుతోంది. దీంతో పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడుతోంది. విద్యార్థులకు ప్రభుత్వ ఫలాలు అందకపోవడం బాధాకరం.

కడప, ఎర్రముక్కపల్లె : ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం, పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధన కోసం ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులున్న చోట స్కూళ్ల ఏర్పాటు తదితర బృహత్తర కార్యక్రమాలను సర్వశిక్ష అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆయా కార్యక్రమాలు పాఠశాలల్లో సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా లేకుంటే ఏమి చర్యలు తీసుకోవాలన్న అంశంపై ఆరుగురు సెక్టోరియల్ అధికారులు పాఠశాలలను పర్యవేక్షించి అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటారు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు డైరెక్టర్‌తో పాటు ప్రధాన విభాగాలైన సీఎంవో, జీసీడీవో, ఐఈ కోఆర్డినేటర్ పోస్టులు ఖాళీలు ఉండడంతో పరిపాలన కుంటుపడిందని చెప్పవచ్చు. ప్రభుత్వ పథకాలు ఎక్కడా అమలు జరుగుతున్నట్లు కనబడడం లేదు. ఇది ఇలాగే కొనసాగితే జిల్లాలో విద్యావ్యవస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉంది.

నిబంధనలు ఇలా : ఏఎంవో (అకడమిక్ మానిటరింగ్ అధికారి) : ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఎస్ఎంసీలు సందర్శించడం. బోధన అభ్యసన విష యాలను, ఉపాధ్యాయ సందేహాలను నివృత్తి చేయడం, సిలబస్ ప్రకారం విద్యాబోధన వివరాలు తెలుసుకోవడం, సీసీఈ విధానంపై ఉపాధ్యాయులకు సూచించడం, మూల్యాంకనానికి సంబంధించి జవాబు పత్రాలను పరిశీలించడం చేయాలి. ప్రతిరోజూ పాఠశాల ప్రార్థనా సమయానికి ఏదో ఒక పాఠశాలలో హాజరు కావాలి. ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణకు సం బంధించి వాటి ఫలాలు విద్యార్థులకు చేరుతున్నాయా లేదా అన్నది పరిశీలించాలి. బోధన, అభ్యసన సామాగ్రి తయారీ పరిశీలించడం, పరిశోధన మూల్యాంకనం సం బంధించి కార్యక్రమాలు జిల్లా స్థాయిలో ఎలా అమలు జరుగుతున్నది పరిశీలించాలి. ఎస్ఎంసీ నిధులు సద్వి నియోగం చూడాలి. 29 కేజీబీవీలో నాణ్యమైన విద్య అందుతుందా లేదా అన్న విషయాన్ని కూడా ఏఎంవో పరిశీలించాలి. అయితే జిల్లాలో ఇవేమీ సక్రమంగా జరుగుతున్న దాఖలాలు లేవని ఉపాధ్యాయ వర్గాలు చెప్పుకుంటున్నారు. రీసెర్చ్ ఎవల్యూషన్ మానిటరింగ్ సిస్టమ్ నిధులు వుండి కూడా లాభం శూన్యమని తెలుస్తుంది. అసలు ఇది వుందన్న విషయం కూడా తెలియని పరిస్థితి. ఒక్కరోజు కూడా పాఠశాల ప్రార్థనా సమయానికి వెళ్లినట్లు లేదని పలువురు ఉపాధ్యాయు ల నుంచి సమాచారం. బోధన అభ్యసన పరిశీలన, సూచనలు ఇచ్చిన దాఖలాలు లేవని చెప్పవచ్చు.



సీఎంవో (కమ్యునిటీ మొబిలైజేషన్ అధికారి) : జిల్లాలో ఆవాస ప్రాంతాల్లో పర్యటించి బడిఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం, తల్లిదండ్రులకు, స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వ విద్యపై చైతన్యపరచడం, తల్లిదండ్రుల సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావడం, స్వచ్ఛంద సంస్థలకు, విద్య, ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలి. సకాలంలో యూనిఫామ్స్ విద్యార్థులకు చేర్పించాలి. ఎస్ఎంసీ సభ్యులకు 2009 విద్యాహక్కు చట్టంపై అవగాహన సెక్టోరియల్ అధికారుల సమన్వయంతో బాలిక విద్యను ప్రత్యేక అవసరాలు గల పిల్లలను మొబిలైజ్ చేయాల్సిన బాధ్యత సీఎంవోదే. అయితే పాఠశాల పునఃప్రారంభం నుంచి ఈ పోస్టు ఖాళీగానే వుంది. దీంతో ఈ విభాగానికి చెందిన పనులన్నీ నిలిచిపోయాయనే చెప్పవచ్చు.

ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ (ఆల్టర్నేటిక్ స్కూల్స్ కోఆర్డినేటర్) : సాధారణ పాఠశాలల్లో చేరని పిల్లలను మరో మార్గం చూపడం, బడిలో పూర్తిగా చేరని వారు, బడి మధ్యలో మానుకునేవారిని, సీఎంవో చైతన్యం చేసిన వారిని సాధారణ పాఠశాలల్లో, బాలికలను ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో, కేజీబీవీలో, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను భవిత, నాన్ భవిత కేంద్రాల్లో చేర్పించాలి. వలస కార్మిక పిల్లలు, భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం ఆవాస ప్రాంతాల్లో సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేసి వారికి విద్యను అందించేట్లు చేయాలి. ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ కొత్తగా చేరినప్పటికీ ఈ పనులు ఇంకా ప్రారంభం కాలేదని చెప్పవచ్చు.

జీసీడీవో (బాలిక సంరక్షణ అధికారి) : బాలికల విద్య పరిశీలించాలి. బడి బయట ఉన్న అమ్మాయిలను పాఠశాలల్లో చేర్పించాలి. బాలిక వసతి గృహాల్లో చేర్పించాలి. కేజీబీవీల్లో వారికి నాణ్యమైన విద్య అందుతుందా, సరైన పౌష్టికాహారం, వసతులు కల్పనపై చర్యలు తీసుకోవాలి. తాగునీటి సౌకర్యం కల్పించాలి. స్పెషల్ అధికారుల ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే వీరు కేవలం కేజీబీవీలకే పరిమితమయ్యారు. అయితే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలందరి పరిరక్షణ వీరి బాధ్యతే అని చెప్పవచ్చు. ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం కౌమార బాలిక విద్య ఆరోగ్య పరిశీలన బాధ్యత జీసీడీవోలదే. ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో కేజీబీవీలో పౌష్టికాహారం లభించడం లేదు. కొన్ని కేజీబీవీలలో 20 లీటర్ల పాలను 10 లీటర్లే తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయి.

ఐఈ కోఆర్డినేటర్ : ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పాఠశాలలో చేర్పించడం నాణ్యమైన విద్యనందించడంతో పాటు సాధారణ పాఠశాలకు వెళ్లలేని వారికి భవిత, నాన్ భవిత కేంద్రాల్లో చేర్పించి విద్యను అందించడం, ఉపకరణాలు, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, ఫిజియోథెరపీ సేవలు అందించాలి. ఐఈ టీచర్ల పనివేళలు పరిశీలించాలి. అయితే ఈ పోస్టు ఖాళీగా వుండడంతో జూన్ నుంచి పర్యవేక్షణ లేదు. నమోదు నామమాత్రంగా వుంది.

ప్లానింగ్ కోఆర్డినేటర్ : జిల్లాలో అన్ని విభాగాల్లో నెలవారీ సంవత్సర వారీ మండలాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఎప్పటికప్పుడు రూపకల్పన చేసి దానిని అమలు జరిగేటట్లు చూడాలి. జిల్లాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని యూడైస్ అప్‌డేట్ సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. దాని ద్వారా బడ్జెట్ కేటాయిస్తారు. దానిని ఖర్చు చేయించే బాధ్యత ప్లానింగ్ కోఆర్డినేటర్‌దే.

ప్రాజెక్టు అధికారి : ఆరుగురు సెక్టోరియల్స్‌ను సమన్వయం సక్రమంగా పనిచేయించాలి. సెక్టోరియల్ అధికారి టూర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన బాధ్యత పీవోదే. ఏదైనా సమస్య వస్తే దానిని పరిష్కరించి జిల్లాలో పాఠశాల పాలన సక్రమంగా జరిగేట్లు చూడాలి. అయితే ఈ పోస్టులు ఖాళీగా ఉండడంతో పాలన అస్తవ్యస్తంగా వుంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

పరిపాలన అస్తవ్యస్తం : సర్వశిక్ష అభియాన్ లో ముగ్గురు సెక్టోరియల్స్ తప్ప పీవో, మరో ముగ్గురు సెక్టోరియల్ అధికారులు ఈఈ, డీవైఈఈ, ఎఫ్ఏవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని పలువురి ఆరోపణ. అలాగే పాఠశాలపై పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంటుపడిందని చెప్పవచ్చు. దీనిపై కలెక్టర్, రాష్ట్ర ఎస్ఎస్ఏ అధికారులు ప్రత్యేక చొరవ చూపి పరిపాలన గాడిలో పెట్టాలని పలువురు ఆశిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

కోడూరులో కడప, తిరుపతి ఎస్పీలు, పలు శాఖల అధికారులతో సమావేశం

రైల్వేకోడూరు: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు కడప జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ, తిరుపతి ఎస్పీ అభిషేక్‌మహంతి తెలిపారు. బుధవారం రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణిగుంట నుంచి కడప వరకు 140 కిలోమీటర్లు డెమో కారిడార్‌గా ఏర్పాటు చేశారని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ప్రపంచబ్యాంకు నిధులు రూ.30 కోట్లతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కోడూరు ప్రాంతంలో రెండున్నర నెలలుగా మరణాలు జరగలేదన్నారు. రాజంపేట ప్రాంతంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, క్రేన్స్, బీతింగ్ ఎనలైజర్, రైన్‌కోట్స్, వాహనాలు, జీపీఎస్‌కనెక్షన్, లైట్లు, రేడియం స్టిక్కర్స్ తదితరవి కావాలని అధికారులు జిల్లా స్థాయి అధికారులకు విన్నవించారని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకునేందుకు ముందస్తుగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. అంబులెన్స్ ఏర్పాటు,



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీలు బాబూజీ, అభిషేక్‌మహంతి


ప్రస్తుతం 8 వాహనాలు 24 గంటల పాటు హైవేపై తిరుగుతుంటాయని, సాంకేతికపరికరాలు కావాలని ఇందుకు నివేదికలు పంపిస్తామన్నారు. రోడ్డుప్రమాదం జరిగిన అరగంటలో ప్రాణాలు కాపాడటానికి వేగవంతంగా కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు గోల్డెన్ అనే పేరు కూడా పెట్టామని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, రాత్రివేళల్లో నెమ్మదిగా వెళ్లాలని, నిద్రలేమి ఉన్న వారికి సలహాలు, సూచనలు ఇస్తున్నామని, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. ప్రభుత్వం కూడా రోడ్డు ప్రమాదాలపై ముమ్మరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. సిబ్బందికి ఏమి వసతులు, పరికరాలు కావాలో అన్నీ సమావేశంలో తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో డీటీసీ బసిరెడ్డి, జిల్లా డెమోకారిడార్ నోడల్‌అధికారి సుధాకర్, చిత్తూరు డీటీసీప్రతాప్, డీఎస్పీలు వెంకటరమణ, ఎంవీఐ విజయభాస్కర్, నేషనల్‌హైవే అధికారులు శ్రీనివాసరెడ్డి, ఏఈలు, కోడూరు సీఐ కె.సాయినాథ్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలం, రాజంపేట వైద్యఆరోగ్యశాఖ అధికారులు సుబ్బరాయుడు, రాజంపేట ఎంవీఐ రాజాబాబు పాల్గొన్నారు.

శ్రీవాసవాంబ నమోస్తుతే..

మైదుకూరు వాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య సభచే వెండి రథం సమర్పణ

మైదుకూరు

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత అయిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీదేవి భక్తులకు మైదుకూరులో మహాద్భుతసేవ లభించనున్నది. దాదాపు 75 కేజీల వెండితో తయారుచేసిన రథాన్ని ఆర్యవైశ్య సభ అమ్మవారికి సమర్పించనుంది. రజత రథముపై అమ్మవారు ఊరేగించేందుకు ఆర్యవైశ్యసభ అధ్యక్షులు తల్లం వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో గురువారం నుంచి రెండు రోజుల పాటు ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీవాసవీమాతకు ఇప్పటికే శుక్రవారం వెండి సింహాసనం, ఆదివారం సింహవాహ నం, మంగళవారం వంశవృక్ష పల్లకి, వారాంతపు సేవలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా మైదుకూరు పట్టణదాతల సహాయంతో దాదాపు 75 కిలోల వెండిని సేకరించి టేకును కొనుగోలుచేసి వీరయ్య, వీరభద్రాచారిలచే చెక్క రథాన్ని అమ్మవారి శాలలోనే తయారు చేయించారు. అనంతరం తిరుచానూరుకు చెందిన శిల్పులు ఎంఎస్ పళనీ ఆచారిచే దాదాపు ఆరుమంది బృందంగా ఆర్యవైశ్యసభ పర్యవేక్షణలో అమ్మవారి శాలలోనే వెండి తాపడం చేపట్టారు. ఈ వెండి రథానికి సూర్యభగవానుడు రథసారధిగా, రథం గోపురం చుట్టూ వాసవీమాత, విజయలక్ష్మిదేవి, సరస్వతి, దుర్గాదేవిలను చూట్టూ నిలబడి ఆశీస్సులు ఇస్తున్నట్టుగా ప్రతిమలు చేయించారు. దాదాపు 60లక్షల మేరకు ఖర్చుపెట్టి తయారుచేసిన ఈ రజత రథంపై గురువారం పూజలు చేపట్టేందుకు ఆర్యవైశ్యసభ ఏర్పాట్లు చేస్తోంది.



వాసవీమాతకు సమర్పించనున్న వెండి రథం

గురువారం వాసవీమాత మూల విరాట్‌కు ప్రధాన అర్చకులచే అభిషేకం, కలశ స్థాపన, సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు చేపట్టనున్నారు.శుక్రవారం వెండి రథానికి సంప్రోక్షణ, సాయంత్రం మహిళల దీపారాధనతో వెండిరథంపై వాసవీమాత గ్రామోత్సవం నిర్వహించేందుకు ఆర్యవైశ్యసభ ఏర్పాట్లు చేపట్టింది.



అశ్వాలతో రథాన్ని నడిపిస్తున్న సూర్యభగవానుడు

సోలార్ వెలుగులతో విరాజిల్లుతున్న గద్దలరేవుపల్లె

రాష్ట్రంలో తొలి సోలార్ విద్యుత్ గ్రామం

పూర్తి సోలార్, విండ్‌పవర్ వినియోగంలోకి తేవడమే లక్ష్యం

సూరపురాజు నరేన్‌రాజు, సన్ ఎనర్జీ సోలార్‌సిస్టమ్స్ ప్రతినిధి

విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొని బిల్లు మోతను తగ్గించుకుని ఉచితంగా సూర్యరశ్మి, గాలి ద్వారా లభించే విద్యుత్ వాడకానికి అందరు సిద్ధం కావాలి. ఇతర దేశాల్లో ఎక్కువగా సోలార్, విండ్‌పవర్లను వినియోస్తున్నారు. ఒక్కసారి పెట్టుబడి పెట్టి నిరంతరాయంగా సోలార్ ద్వారా విద్యుత్‌ను వినియోగించుకోవచ్చు. పూర్తి సోలార్, విండ్‌పవర్ వినియోగం తెవాలనే లక్ష్యంతోనే మారు మూల గ్రామమైన మాస్వగ్రామం అంతటా సోలార్, విండ్ పవర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. గద్దల రేవుపల్లెను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ పట్టణ, గ్రామీణ ప్రజలు, ఆసుపత్రి, విద్యాలయాలు, గృహాల్లో, వ్యాపార పరిశ్రమల్లో పూర్తిగా సోలార్‌ను వినియోగానికి తేవాలనే లక్ష్యంతో సనర్జీ సోలార్ సిస్టాన్ని నెలకొల్పి ఉత్పత్తులను మార్కెట్లోకి తెస్తున్నాం.



రైల్వేకోడూరు

రాష్ట్రంలోనే తొలి సోలార్ పవనవిద్యుత్ ఏర్పాటు గ్రామం రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని గద్దలరేవుపల్లె. గద్దలరేవుపల్లె గ్రామస్థుడు సూరపు రాజు నరేన్ రాజు గ్రామానికి సోలార్ వెలుగునిచ్చాడని గ్రామస్తులు కొనియాడుతున్నారు. విద్యుత్‌కోతలతో శ్రమ లేకుండా గ్రామమంతా సోలార్ వెలుగులతో విరాజిల్లుతోంది. విద్యుత్‌కోతలను ఎదుర్కొంటున్న ప్రజలు పవన విద్యుత్ వైపు మొగ్గు చూపుతున్నారు. బ్యాటరీ, ఇన్వెర్టర్లు డైరెక్ట్ విద్యుత్‌ను 1.5 యూనిట్లు తీసుకుని 1 యూనిట్‌ను ఇస్తుంది. ఇందుకుగానూ 1.5 యూనిట్లకు విద్యుత్ వాడకానికి బిల్లులను చెల్లించకతప్పదు. అయితే సోలార్, విండ్ మిల్లర్ల ద్వారా ఉచితంగా విద్యుత్‌ను పొందవచ్చు. విద్యుత్ బిల్లులు ఆదా చేయవచ్చు. దీంతో నిత్యం అవసరమయ్యే లైట్స్, ఫ్యాన్స్, కంప్యూటర్, టీవీ కావాల్సిన ఇతర అవసరాలకు సోలార్ పవర్ ఎంతగానో ఉపయోగ పడుతోంది. గృహావసరాలకు వినియోగించుకునేందుకు నూతన సోలార్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. సోలార్ ప్యానల్ ద్వారా ఎనర్జీని ఆదాచేసి ఇచ్చే రెగ్యులేటర్ బ్యాటరీలు ఎంతో ఉపయోగకరంగా రానున్నాయి. మొబైల్ చార్జర్, లెడ్‌లైట్స్, సోలార్‌ల్యాంప్, సోలార్ హోంసిస్టమ్స్, సోలార్ వాటర్ హీటర్ తదితర వస్తువులు రైల్వేకోడూరులో విరివిగా లభ్యం కానున్నాయి. 25 వాట్స్ నుంచి 100 వాట్స్ వరకు వెలిగే వీధిలైట్లు సైతం సోలార్ ద్వారా పనిచేస్తాయి. అంతేకాకుండా సోలార్ ఆటోమెటిక్ కాలేజ్ బెల్ విద్యాలయాలకు ఎంతో ఉపయోగకారిగా వచ్చింది. సోలార్ ప్యానెల్‌ను సూర్యరశ్మిపడే విధంగా భవనంపై ఏర్పాటుచేసి చిత్తూరుకు చెందిన పవన్ అనే యువశాస్త్రవేత్త తయారుచేసిన సిస్టమ్‌లో పీరియడ్ల వారిగా సెట్‌చేస్తే గంటగంటకు ఆటోమెటిక్‌గా సోలార్ పవర్‌ను వినియోగించుకుని బెల్ కొడుతుంది. ఈ పరికరానికి ఇప్పుడిప్పుడే ఆదరణ లభిస్తోంది. రైల్వే కోడూరులో గౌరీశంకర్ అనే వ్యక్తి సాయి డిగ్రీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సోలార్ ఆటోమెటిక్ బెల్‌ను ఏర్పాటు చేశారు. విద్య, గృహ, దుకాణ, ఆసుపత్రి అవసరాలకు నెట్‌క్యాప్ సబ్సిడీ కూడా అందిస్తోంది. సోలార్ ల్యాంప్‌ను రెండు గంటలు ఎండలో ఉంచితే 8 గంటలు నిరంతరాయంగా వెలుగునిచ్చే సోలార్ ల్యాంపులు, 5 గంటల నుంచి 8 గంటల వరకు వీచే సోలార్ ఫ్యాన్లు, 24 గంటలు సోలార్‌పవర్‌తో పనిచేసే బల్బులు వస్తున్నాయి. పట్టణంలో పవన్ ఎంపవర్ సొల్యూషన్స్ సోలార్ ప్రతినిధిగా కె.బుడుగుంటపల్లెకు చెందిన మధుబాబు, సనర్జీ సోలార్ సిస్టమ్స్ ప్రతినిధిగా గద్దలరేవుపల్లెకు చెందిన బయో ఎనర్జీ ప్లాంటేషన్ చైర్మన్ సూరపురాజు నరేన్‌రాజులు సోలార్ ఉత్పత్తులను తెచ్చి ఇక్కడి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తన స్వగ్రామమైన ఓబులవారిపల్లె మండలం గద్దలరేవుపల్లెలో గత నాలుగేళ్ల నుంచి సోలార్, విండ్ మిల్లులను ఏర్పాటు చేసి స్వయం సమృద్ధి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.



గద్దలరేవుపల్లె గ్రామ ముఖద్వారం

సోలార్ పరికరాలు ప్రతి ఒక్కరికి అవసరం

మధుబాబు, పవన్ ఎంపవర్ సొల్యూషన్ ప్రతినిధి

సూర్యరశ్మి, గాలి ద్వారా వచ్చే శక్తిని వినియోగించుకుని సోలార్ హోం సిస్టమ్, బల్బులు, వీధి దీపాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం. విలాస వస్తువులు కొనే ముందే ప్రతి ఒక్కరు సోలార్, విండ్‌పవర్‌లను ఏర్పాటు చేసుకోవాలి. పవన్ ఎంపవర్ సొల్యూషన్స్ సంస్థ తది తర అనేక సంస్థల ద్వారా సోలార్ ఉత్పత్తులను ప్రోత్సహించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. త్వరలో పట్టణంలో సోలార్ స్టాల్‌ను ఏర్పాటు చేయ నున్నాం.





ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ అమర్చుకున్న గద్దలరేవుపల్లె

పవన విద్యుత్ ద్వారా ఇంట్లో ఫ్యాన్లు, బల్బులు

రోజుకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 8 గంటలు వెలుగు...



సన్ ఎనర్జీ సోలార్ ల్యాంప్ ఉపయోగాన్ని వివరిస్తున్న వంశీక్రిష్ణ

సనర్జీ సోలార్ సిస్టమ్స్ సంస్థ ద్వారా మార్కెట్లోకి వచ్చిన సోలార్ ల్యాంప్ ఒక్కసారి రూ.800లు పెట్టి కొనుగోలు చేస్తే రోజుకు ఒక్కరూపాయి ఖర్చు చేయకుండా 8 గంటల పాటు నిరంతరాయంగా రాత్రిపూట వెలుగునిస్తోంది. రెండు గంటల పాటు సూర్యరశ్మిలో ల్యాంప్‌ను ఉంచితే 8 గంటల వెలుగునిచ్చే సోలార్ పవర్ లభిస్తోంది. ఈ ల్యాంప్ విద్యార్థులకు, గృహ, ఆసుపత్రి తదితర అందరికి సోలార్ ల్యాంప్స్ ఎంతో ఉపయోగపడతాయి.



ఒక ఇంటిపై ఏర్పాటు చేసిన పవన విద్యుత్ మర

సోలార్, పవన విద్యుత్ ద్వారా ఆదా చేస్తున్న బ్యాటరి

మ్యాథ్స్‌లో డిజిటల్ పాఠ్యాంశాల రూపకర్త

వెంకటేష్‌కు జాతీయ అవార్డు

● సెప్టెంబరు 5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు



డిజిటల్ బోధనలో వెంకటేష్



విద్యార్థుల స్పందనతోనే ఉత్సాహం

కంభం వెంకటేష్, అవార్డు గ్రహీత

తాను రూపొందించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ల పట్ల విద్యార్థుల స్పందన బాగుండడంతో తనలో మరింత ఉత్సాహం కలిగిందని అవార్డు గ్రహీత కంభం వెంకటేష్ చెబుతున్నారు. అన్ని క్లాసులకు పాఠ్యాంశాలను తయారు చేసేందుకు ఎంతో శ్రమపడ్డానన్నారు.

ప్రొద్దుటూరు

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించే పద్ధతి ఆ ఉపాధ్యాయుడిలో కొత్తఆలోచనను రేకెత్తించింది. దీంతో ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ రూపొందించారు. తద్వారా విద్యార్థుల్లో పాఠ్యాంశాల పట్ల శ్రద్ధ కనిపించడంతో ఆయన తన పరిజ్ఞానానికి పదును పెట్టారు లెక్కల మాస్టర్ కమ్మం వెంకటేష్. ఏడాది పాటు కష్టపడి పదవ తరగతి తెలుగుమీడియం విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో సుమారు వంద పవర్‌పాయింట్ ప్రజంటేషన్లు తయారు చేశారు. ఆయన కృషి ఫలించింది. విద్యార్థుల్లో స్పందన కనిపించడంతో ఆయనలో ఆసక్తి పెరిగింది. దీంతో డిజిటల్ మ్యాథ్స్ సీడీని తయారుచేసి గత ఏడాది రాష్ట్ర వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస్‌చే ఆవిష్కరించారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో డిజిటల్ మ్యాథ్స్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రావీణ్య ఆర్గనైజేషన్ ముందుకు వచ్చింది. అంతేకాకుండా తెలుగు మ్యాథ్స్ డాట్ వీబ్లీ డాట్ కామ్ వెబ్‌సైట్‌ను రూపొందించి విద్యార్థులకు పాఠాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో పాటు యూట్యూబ్‌లో వెంకీస్ మ్యాథ్స్ పేరుతో చానెల్ కూడా నిర్వహిస్తున్నారు.

● కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం

ఇలాంటి పాఠ్యాంశాల బోధనను డిజిటల్ తరగతుల ద్వారా బోధించేందుకు కేంద్ర మానవ వనరుల శాఖ ప్రోత్సహిస్తోంది. 2010 నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వివిధ తరగతులకు డిజిటల్ బోధన పట్ల శ్రద్ధ చూపిస్తున్న ఉపాధ్యాయులకు నేషనల్ ఐసీటీ అవార్డు ఫర్ స్కూల్ టీచర్స్ అవార్డులను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉపాధ్యాయులకు అందజేస్తుంది. 2010 నుంచి మన రాష్ట్రానికి సంబంధించి ఒక్కరికే ఈ అవార్డు వచ్చింది. 2011లో పోకూరి శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయునికి ఈ అవార్డు లభించింది. తాజాగా మ్యాథ్స్‌లో డిజిటల్ తరగతులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిన కంభం వెంకటేష్‌కు ఈ ఏడాది జాతీయ అవార్డు లభించింది. వచ్చే నెల 5వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా వెంకటేష్ అవార్డును అందుకోనున్నారు. ఇటీవల తాను రూపొందించిన అంశాలపై భోపాల్‌లో నిర్వహించిన తరగతుల్లో ఆయన బోధనలను పరిశీలించిన అవార్డు కమిటీ వెంకటేష్‌ను అభినందించింది.

సొమ్ము భద్రం.. భవిత బంగారం

తపాలా పథకాలు.. లబ్ధిదారులకు లాభాలు...

ప్రతి గ్రామంలో పోస్టాఫీసులు (తపాలా కార్యాలయాలు) ఉంటాయి. ఉత్తరాలు ఇవ్వడమే కాదు. పోస్టాఫీసులలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే తపాలా సేవల గురించి తపాలా పథకాల గురించి మనకు తెలియదు. మనవద్ద ఉన్న డబ్బును పొదుపు చేసుకోవాలన్నా, డిపాజిట్ చేయాలన్నా, ఇతర పొదుపు పథకాలలో భాగస్వామ్యం కావాలన్నా పట్టణాలలో ఉండే బ్యాంకులకు పరుగులు తీస్తుంటారు. అన్ని పనులు వదిలి ఇంటి ముందున్న పోస్టాఫీసులను వదిలి గంటల తరబడి బ్యాంకులలో నిరీక్షిస్తూ ఆపసోపాలు పడుతుంటారు. బ్యాంకుల కన్నా సౌకర్యవంతంగా లాభదాయకంగా ఉండే తపాలా శాఖ పథకాలను ప్రజలకు తెలియజేయడానికి ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

చిన్నమండెం

సుకన్య సమృద్ధి పథకం

10 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకోసం నిర్దేశించిందీ పథకం. ఈ పథకం కింద 14 సంవత్సరాలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. బాలిక వయస్సు 21 సంవత్సరాలు నిండిన తర్వాత తిరిగి ఇస్తారు. 18 ఏళ్లు నిండాక చదువుల నిమిత్తం 50 శాతం తీసుకునే వెసులుబాటు ఉంది. ఈ పథకం కింద నెలకు రూ.1000 డిపాజిట్ చేస్తే 14 ఏళ్లకు రూ.1,68,000 అవుతుంది. బాలికకు 21 ఏళ్లు నిండిన నాటికి ఈమొత్తం రూ.5,62,355 లభిస్తుంది.





సేవింగ్ బ్యాంక్

సాధారణంగా ప్రతి బ్యాంకులో తెరిచేవిధంగానే పోస్టాఫీసులలోను సేవింగ్‌బ్యాంక్ ఖాతాలు తెరవవచ్చు. బ్యాంకులలో అయితే ఖాతా తెరవడానికి రూ.500 నుంచి 1000 డిపాజిట్ చేయాలి. అదే పోస్టాఫీసులో అయితే కేవలం రూ.50తో ఖాతా తెరుస్తారు.

రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ)

ఈ పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు. ఈ పథకం ద్వారా నెలనెలా కొంత మొత్తాన్ని డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంది. మన ఆదాయానికి తగ్గట్టుగా రూ. 10 నుంచి ఎంత వరకైనా పొదుపు చేసుకోవచ్చు. నెలకు రూ.1000 వంతున చెల్లిస్తే గడువు ముగిసేనాటికి రూ.72,125 వస్తుంది. మనకు అవసరం అనుకుంటే మూడు సంవత్సరాల తర్వాత క్లోజ్ చేసుకునే వెసులుబాటు ఉంది.



మంత్లీ ఇన్‌కమ్ స్కీం (ఎంఐఎస్)

ఈ స్కీం కాలపరిమితి 5 సంవత్సరాలు. ఈ పథకం కింద రూ.1500 నుంచి ఒక వ్యక్తి వరకైతే రూ.4.5లక్షలు, జాయింట్‌గా అయితే రూ.9 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. మన డిపాజిట్ రూ.1,00,500 ఉన్నట్లయితే నెలకు రూ.628 వడ్డీ లభిస్తుంది. అవసరమైతే ఒకటి లేదా రెండుశాతం వడ్డీ తగ్గించి రెండు మూడు సంవత్సరాలలో వెనక్కు తీసుకోవచ్చు.



సంవత్సర డిపాజిట్ స్కీం

ఈ పథకం పీరియడ్ ఒక్క సంవత్సరమే. ఈ పథకం కింద రూ.200 నుంచి ఎంతైనా డిపాజిట్ చేయవచ్చు. రూ.10 వేలు డిపాజిట్ చేసినట్లయితే ఏడాది తరువాత రూ.10698 లభిస్తుంది. ఇందులో రెండు, మూడు, 5 సంవత్సరాల డిపాజిట్ స్కీంలు ఉన్నాయి.

పీపీఎఫ్

ఈ పథకం కాలపరిమితి 15 సంవత్సరాలు. రూ.500 నుంచి డిపాటిట్ చేసుకోవచ్చు. నెలకు రూ.1000 వంతున చెల్లిస్తే 15 సంత్సరాలకు రూ.1,80,000 అవుతుంది. 15 సంత్సరాల తరువాత డిపాజిటర్‌కు రూ.3,34,352 లభిస్తుంది.

కిసాన్ వికాస్ పత్రం (కెవీపీ)

ఈ పథకం కింద రూ.1000 నుంచి ఎంతైనా డిపాజిట్ చేసుకొనవచ్చు. రూ. లక్ష డిపాజిట్ చేశామంటే 115 నెలలకు మన మనమొత్తం డబుల్ అవుతుంది. రూ.2లక్షలు చేతికి వస్తుంది.



నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ (ఎన్‌ఎస్‌సీ)

ఈ పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు. ఈ పథకం కింద రూ.100 నుంచి ఎంతైనా డిపాజిట్ చేయవచ్చు. ఒక వ్యక్తి రూ. 10000 డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తరువాత రూ.14558 వస్తుంది.

కొస మెరుపు


తపాలా పథకాలలో భాగస్వాములు అయ్యేవారికి మరో వెసులు బాలు ఉందండోయ్. ఈ పథకాలలో డిపాజిట్ చేసిన వారికి ఆదాయపన్ను నుంచి మినహాయింపు ఉంది. గమనించాలి

సీనియర్ సిటిజన్ స్కీం

ఈ పథకం కాలపరిమితి 5 సంవ్సరాలు. ఈ పథకం కింద రూ.1000 నుంచి 15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. రూ. లక్షకు ప్రతి మూడు నెలలకు రూ.2075 వడ్డీ లభిస్తుంది. ఈ పథకం విశ్రాంతి ఉద్యోగులకు, 60 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్‌లకు మాత్రమే వర్తిస్తుంది.

● మరో లాభం ఉందండోయ్..

బ్యాంకుల ఏటీఎం ద్వారా లావాదేవీలు నిర్వహిస్తే లిమిటేషన్ దాటాక చార్జీలు వడ్డిస్తారు. పోస్టాఫీస్ ఏటీఎంలకు ఆ భారం లేదు. త్వరలో ఏటీఎంలు అందుబాటులోకి రానున్నాయి.



త్వరలోనే ఏటీఎంలు ప్రారంభిస్తాం..

- శ్రీరాములు, సబ్ పోస్టుమాస్టర్, చిన్నమండెం

పోస్టాఫీసులు ఆన్‌లైన్ చేశారు. ఖాతాదారులు తమ ఖాతాలలో ఏ పోస్టాఫీసులోనైనా జమచేయవచ్చు. సేవింగ్ ఖాతాదారులకు త్వరలో ఏటీఎంలు ఇస్తున్నాం. ఏ బ్యాంకు ఏటీఎంలో అయినా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఎలాంటి చార్జీలు ఉండవు. ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించాలి. పోస్టాఫీసులలో ఖాతాలు తెరచి సేవలు పొందాలి.



‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన
10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ ఎస్ మిత్ర బి) ఐఎన్ ఎస్ మౌర్య
సి) ఐఎన్ ఎస్ శౌర్య డి) ఐఎన్ ఎస్ సుచిత్ర
26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌పౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్ షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్ సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్ సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు					
		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్ హెచ్ ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్ / ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applica tions) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్ (రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్ / ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్ / డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్‌ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత



రైల్వేకోడూరు: పట్టణంలో బుధవారం ఓబాలుడు తప్పిపోయి కానిస్టేబుళ్ల కంటప డ్డాడు. దీంతో బాలుడిని వారు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి తల్లిదండ్రులకోసం వెతికిం చారు. క్రిష్ణానగర్‌లో నివాసం ఉంటున్న రూప, శేఖర్‌లకు చెందిన రెడ్డిరాంఅనే బాలుడు పట్టణంలో ఆడుకుంటూ ఇంటి నుంచి తప్పించుకునివచ్చాడు. దీంతో బాలు డిని ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలు అతని తల్లిదండ్రులకుఅప్పగించారు.

పునరావాసుల సంక్షేమానికి కృషి చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మండల ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు

ఓబులవారిపల్లె : మంగంపేట పునరావాసుల సంక్షేమమే లక్ష్యంగా కలిసికట్టుగా కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు స్పష్టం చేశారు. మంగంపేట పునరావాసుల సమస్యలపై గ్రామ పెద్దలు, పునరావాసులు బుధవారం పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పునరావాసాల్లో పలు సమస్యలపై సుదీర్ఘ చర్చించారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో గ్రామ పంచాయతీ నిధులతో అభివృద్ధి జరుగుతుందే కానీ ఏపీఎండీసీ నిధులు ఏ మాత్రం కేటాయింపు జరగలేదని గ్రామ పరిరక్షణ కమిటీసభ్యులు అనుమల గుండం చంద్రమోహన్‌ అభిప్రాయ పడ్డారు. అంతేకాకుండా పునరావాస కేంద్రాల్లో అంటు రోగాలు అధికమయ్యాయని, 3వ పునరావాస కేంద్రంలో వర్షాలు వస్తే చెరువును తలపిస్తుందన్నారు. సమస్యలపై ఏపీఎండీసీ దృష్టికి తీసుకెళితే పరిష్కరించాల్సింది పోయి చిన్నచూపు చూస్తోందన్నారు. అనంతరం రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త కస్తూరి చలపతి మాట్లాడుతూ ఏపీఎండీసీ మంగంపేటలో అభివృద్ధి చేసిందంటే బైరైటీస్ గనుల్లోనూ వారి ఖనిజ తరలింపునకు రోడ్ల వెంబడి వీధి దీపాలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ కలిసి కట్టుగా ఉండే ఎవరైనా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. వైస్ ఎంపీపీ గునిపాటి చెన్నరాయుడు మాట్లాడుతూ మంగంపేట ప్రజలు గనుల అభివృద్ధికి కన్న తల్లిలాంటి గ్రామాన్ని అన్నం పెట్టే భూములను త్యాగం చేసిన త్యాగధనులను ఉద్ఘాటించారు. మంగంపేట అభివృద్ధికి తన తండ్రి గునిపాటి కేశవులు, చిన్నాన్న మాజీ పార్లమెంట్ సభ్యులు గునిపాటి రామయ్యలు చేసిన కృషి, పోరాటాలేనన్నారు. మంగంపేట నిర్వాసిత కుటుంబాల వారు 500మంది ఏపీఎండీసీ నందు ఉద్యోగాల్లో ఉన్నారంటే తమ తండ్రులు గ్రామ పెద్దల కృషి ఫలితమేనని గుర్తు చేశారు. ఈ రోజు నిర్వాసిత కుటుంబాల వారికి బాసటగా ఉంటానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి అవసరమైతే జైలు కెళ్లడానికైనా వెనుకాడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గల్లా నారాయణ, లక్ష్మీకర్‌రెడ్డి, గల్లా వెంకటరమణ, కొటారు వెంకటరమణ, కొటారు మణి, మాజీ ఉపసర్పంచ్‌ గునిపాటి కేశవులు, లావలూరి మల్లికార్జున, గునిపాటి వేణుగోపాల్, సర్పంచ్‌ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెడిపోయిన ఎక్స్‌రేమిషన్ వస్తే ఏంచేయాలి

ఇదీ రైల్వేకోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రం దుస్థితి



సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటుచేసిన చెడిపోయిన ఎక్స్‌రేమిషన్ బేస్‌మెట్

రైల్వేకోడూరు: అదీ! రైల్వేకోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రం. ఇక్కడికి రోజూ సుమారు 300 మంది రోగులు వచ్చి చికిత్సలు చేయించుకుంటుంటా రు. ఇంతటి ప్రాధాన్యత గల ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే మిషన్‌ లేకపోగా కొత్తగా వచ్చింది పనిచేయని మిషన్‌ అని తెలువడంతో అక్కడి వైద్యులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రైల్వేకోడూరులోని 30పడకల ఆస్పత్రి సామాజిక ఆరోగ్యకేంద్రంగా అప్‌గ్రేడ్ అయింది. ఇక్కడ ఉన్న ఎక్స్‌రేమిషన్ తుప్పు పట్టడంతో చేతులు, కాళ్ళ తదితరవి విరిగిన వారు ప్రైవేటుఆస్పత్రులకు వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసలకు గురై తంటాలుపడుతున్నారు. సమారు మూడునెలలక్రితం సామాజిక ఆరోగ్యకేంద్రానికి కొత్త గా ఎక్స్‌రేమిషన్ పులివెందులనుంచి వచ్చిం ది. ఇటు వైద్యులు అటు సిబ్బంది, రోగులు సంతోషం వ్యక్తంచేశారు. నెలక్రితం ఎక్స్‌రేమిషన్ బేస్‌మేట్‌ను బిగించారు. ఇటీవల ఎము కలవైద్యులు సామాజిక ఆరోగ్యకేంద్రంలో బాధ్యతలు చేట్టారు. దీంతో ఎక్స్‌రేమిషన్‌ను పరిశీలించగా అది చెడిపోయిఉందని గుర్తించారు. ఈ సమాచారాన్ని డిప్యూటీసివిల్‌సర్జన్ వెంకటసుబ్బయ్య అందించారు. చెడిపోయిన మిషన్‌ను ఎందుకు పంపారని అంద రు నోర్లు తెరుచుకున్నారు. పైఅధికారులకు ఈ సమాచారం అందించినా ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదని ఆస్పత్రి వర్గా లు అంటున్నారు. రైల్వేకోడూరు ప్రాంతంలో నిత్యం రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్స్‌రే మిషన్‌లేకపోవడంతో క్షతగాత్రులు పేదలు ప్రైవేటుగా ఎక్స్‌రే చూపించాలని అనుకుంటే తిరుపతిలోని రుయాలో చూపించుకుంటున్నారు. తిరుపతికి వెళ్లినవారికి ఎక్కువగా రక్తస్రావం అవుతుందని, ఇందు చాలా మంది మార్గమధ్యంలోనే చనిపోతున్నారని వైద్యులు అంటున్నారు. ఎక్స్‌రేమిషన్ ఉంటే ఎక్స్‌రేతీసి ఎంతవరకు ఎముకలు విరిగాయని పరిశీలించి తీవ్రతనుబట్టి చికిత్సలు చేయించి తిరుపతికి రెఫర్‌చేయవచ్చని ప్రజలు అంటున్నారు. అదేకాకుండా డిజిటల్ ఎక్స్‌మిషన్ను అందుబాటులో ఉన్నా ఇవి ఏర్పాటు చేస్తే నిమిషాల్లో పరిష్కారం చేసుకోవచ్చని వైద్యులు అంటున్నారు. కావున రైల్వేకోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రంకు డిజిటల్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటుచేయాలని ప్రజలతోపాటు వైద్యులు కోరుతున్నారు.

బొప్పాయిని వదలని తెగుళ్లు



బొప్పాయి కాయలు లేని తోట దృశ్యం



వైరస్ తెగులుతో ముడుచుకుపోయిన ఆకులు

చిట్వేలి : కాయలు ఉన్నప్పుడు ధరలు ఉండవు.. ధరలు బాగున్నప్పుడు కాయలు ఉండవు... ఇది రైతుల పాలిట శాపంగా మారింది. రైతుల పరిస్థితి అటు ప్రకృతి వైపరీత్యాలు ఇటు దళారుల దగాలతో ముందు నుయ్యి-వెనుక గొయ్యిలా తయారైంది. రైతులకు ప్రభు త్వాలు కల్పిస్తున్న రాయితీలు ప్రకటనలకే పరిమితమవుతూ ఉండ డం, రైతుల శ్రేయస్సు కన్నా ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రభు త్వాలు ప్రాధాన్యం ఇస్తుండడం గమనార్హం. బొప్పాయి సాగుతో అధికంగా ఆదాయం వస్తుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కు తామని ఆశించిన రైతులు చిట్వేలి మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో బొప్పాయిని సాగు చేశారు. అయితే బొప్పాయి మొల కలను పొలంలో నాటినప్పటి నుంచే అకాల వర్షాలు, మంచు కురవడంతో పాటు వైరస్ తెగుళ్ళు సోకాయి. దీంతో అవాక్కైన రైతులు అష్టకష్టాలు పడి ఒకటికి పది సార్లు మందులు పిచ్‌ కారీ చేసి తోటలను రక్షించుకున్నారు. ఇంతలో వేసవి కాలం రావడంతో వేడికి తెగుళ్ల వదలి దిగుబడి వస్తుందని ఆశపడిన రైతులకు పిడుగు పాటుగా ఎండల వేడికి పూత పిందె రాలిపోయి ఉత్త చెట్లు మిగిలాయి. అరకొరగా కాయలు కాచాయి. అప్పట్లో కాయలు ఉన్నా ధరలు 4వేలకు పడిపోయాయి. ప్రస్తుతం ధరలు బాగున్నా కాయలు లేవన్నా... అంటూ రైతులు వాపోతున్నారు.



వంకరటింకర కాయలు కాచిన దృశ్యం

వీడని తెగుళ్ళు - వంకరటింకరకాయలు

తోటలు నాటి సుమారు ఏడాది కావస్తున్నా నేటికి బొప్పాయి పంట కు వైరస్ తెగుళ్ళు వదలక ఆకులు పైకి ముడుచుకుపోయి వంకర టింకర కాయలు ఏర్పడ్డాయి. తెగులు సోకడంతో కాయలు పెద్దవి కాకుండా చిన్న పరిమాణంలో ఎత్తుపల్లాలుగా ఉండడంతో అవి తినడానికి పనికి రావని వ్యాపారులు వాటిని కోయడం లేదని రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాలకొరకు వంకరటింకర కాయలను గుత్తగా నామమాత్రపు ధరలకు అమ్మాల్సి వస్తుందని తెలిపారు. దళారులు చేసే దగాలకు దిగాలు పడ్డ రైతులు ఏమి చే యలేని పరిస్థితిలో వ్యవసాయం పట్ల వ్యతిరేకత పెంచుకుంటున్నారు. బొప్పాయి సాగుతో మంచి లాభాలు వస్తాయని ఆశించిన రైతులకు బొప్పేమిగిల్చింది. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని లేదంటే వ్యవసాయం మానేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరంలో మందులు ఇస్తున్న వైద్యులు, సిబ్బంది

రైల్వేకోడూరు: మండలంలోని ఓబనపల్లె అరుంధతివాడలో బుధవారం నిర్వహించిన ఉచితవైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ప్రభుత్వసామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యులు మనోజ్‌కుమార్, సీహెచ్‌వో హృదయమేరిలు మాట్లాడుతూ ఆస్పత్రి డిప్యూటీ సివిల్‌సర్జన్ వెంకటసుబ్బయ్యకు ఓబనపల్లె అరుంధతివాడ గ్రామంలో జ్వరాలు ఉన్నాయని సమాచారం రావడంతో అక్కడికి హుటాహుటిన వెళ్లి 7మందికి రక్త పూతలు సేకరించి పరీక్షలు చేయస్తే జ్వరాలు లేవని నిర్ధారణఅయిందని తెలిపారు. చాలా మందికి బాడీపెయిన్స్ ఉన్నాయని చెప్పితే మాత్రలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగకుమారీ, ఆరోగ్యకార్యర్తలు రమణ, గీత, మాధవి, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నేడు చలపాలెంలో ఎన్టీఆర్ వైద్యశిబిరం

మండలంలోని చలపాలెంలో గురువారం ఎన్టీఆర్‌వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు రైల్వేకోడూరు ఎన్టీఆర్‌వైద్యసేవ రవి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన ఎంఎంఆస్పత్రి, హిమాలయాస్పత్రులకు చెందిన వైద్యులచే సీజనల్‌వ్యాధులు, కీళ్లనొప్పులు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం- ఎస్పీ





ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలను సన్మానించిన ఎస్పీ, ప్రముఖపారిశ్రామికవేత్త మాచినేనివిశ్వేశ్వరనాయుడును సన్మానిస్తున్నదృశ్యం

రైల్వేకోడూరు
పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ అట్టాడా బాబూజీ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు ఏపీయండీసీ సీపీవో కేదార్‌నాథ్‌రెడ్డి, ప్రముఖపారిశ్రామికవేత్త మాచినేనివిశ్వేశ్వరనాయకుడుతో పాటు లారీఓనర్స్‌అసోషియేషన్ అధ్యక్షుడు తాతంశెట్టినరసింహాప్రసాద్, సభ్యులు జగత్పతినాయుడు, రెడ్డి, స్కూల్సుఅసోషియేషన్ అధ్యక్షుడు ఎంవీకుమార్, విక్టరీస్కూలు అధినేత నరసింహరెడ్డి, ఫైనాషియర్స్‌సుగవాసిబాబు, కోడూరు కుదవవ్యాపారాలసంఘం అధ్యక్షుడు మల్లెంకొండునవీన్‌కుమార్, కోడూరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మందలరామక్రిష్ణ, ఆర్యవైశ్యసంఘంమాజీఅధ్యక్షుడు మేడావెంకటసుబ్బయ్య తదితరులను జిల్లాఎస్పీ అట్టాడబాబూజీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చొరవతీసుకుంటుండడం సంతోషించదగ్గ విషయమన్నారు.





స్కూళ్ల సంఘంఅధ్యక్షుడు ఎంవీకుమార్‌ను సన్మానిస్తున్న ఎస్పీ, జిల్లాఎస్పీ బాబూజీని సన్మానిస్తున్న సుగవాసిబాబు

దళితులపై మంత్రి వ్యాఖ్యలు బాధాకరం

రైల్వేకోడూరు: దళితులపై రాష్ట్ర మంత్రి ఆది వ్యాఖ్యలు బాధాకరమని రైల్వేకోడూరు జడ్పీటీసీసభ్యురాలు రాజేశ్వరి, దళిత ఎంపీటీసీసభ్యులు రవికుమార్, సుబ్రమణ్యం, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి డీ.రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశానికి రాష్ట్రపతిగా ఉన్న కోవింద్, భారతరాజ్యాంగాన్ని రచించిన బీఆర్‌అంబేద్కర్, మాజీఉపరాష్ట్రపతిగా ఉన్న మీరాకుమార్, పార్లమెంట్ స్పీకర్‌గా ఉన్న బాలయోగీ, ఐఏఎలు, ఐపీఎస్‌లు, ఉన్నతమైన పదవుల్లో ఉన్న వారు దళితులేనని గుర్తుచేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి అవన్ని తెలియక మాట్లాడడం సబబుకాదని, దళితులు సక్రమంగ స్నానాలుచేయరని, తక్కువగా చదువుకుని ఎక్కువ ఉద్యోగాలు చేస్తున్నారని తక్కువగా చేసిమాట్లాడడం సబబుకాదన్నారు. దళితులకు మంత్రి బహిరంగంగా క్షమాపణచెప్పాలని లేకుంటే ఉద్యమాలు ఉంటాయని హెచ్చరించారు.

స్థలం ఆక్రమించారంటూ ఎస్పీకి పిర్యాదు

రైల్వేకోడూరు: ఓబులవారిపల్లె మండలపరిధిలోఉన్న కొర్లకుంట చెరువు సమీపంలో ఉన్న స్థలాన్ని ఆక్రమించి పల్వరైజింగ్‌మిల్లు నిర్మించారని కౌసల్య అనే మహిళ బుధవారం రైల్వేకోడూరుకు వచ్చిన ఎస్పీ అట్టాడబాబూజీకి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మా ట్లాడుతూ 5రకాల కంపెనీలు కలసి తమపట్టాభూమినికి ఆక్రమించి పల్వరైజింగ్‌మిల్లును నిర్మించారని, మిల్లువద్దకువెళితే ఎస్పీఎస్టీకేసులు పెటుడుతున్నారని, చాలాఇబ్బందులుపెడుతున్నారని, పట్టాభూమి 1914నుంచి మల్లువెంకటరెడ్డికి చెందినదని, పట్టాభూమిలో పల్వరైజింగ్‌మిల్లు ఎలానిర్మిస్తారని తెలిపారు. న్యాయస్థానంను ఆశ్రయించామని, జిల్లా ఎస్పీ తమకు న్యాయంచేస్తారని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. పరిశీలిస్తామని ఎస్పీ తెలిపారు.

కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలుచేయాలి

రైల్వేకోడూరు: కమలేష్‌చంద్ర కమిటీ ఏఐజీడీఎస్‌వీ సవరణలతో కూడిన సిఫార్సులను వెంటనే అమలుచేయాలని తపాలా ఉద్యోగులు డిమాండుచేశారు. బుధవారం నుంచి రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె తదితర తపాలాఆఫీసుల్లో పనిచేస్తున్న గ్రామీణ జీడీఎస్ ఉద్యోగులు నిరవధిక సమ్మె నిర్వహించారు. జీడీఎస్ ఉద్యోగుల సంఘంనాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జీడీఎస్ తపాలా ఉద్యోగులుగా 16సంవత్సరాలుగా పనిచేస్తున్నా తక్కువవేతనాలు ఇచ్చి పనులుచేయించుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐజీడీఎస్‌వీ సూచించిన సవరణలతో సహా కమిటీరిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8గంటలపని కల్పించాలని డిమాండు చేశారు.



తపాలా ఆఫీసు ఎదుట సమ్మె చేస్తున్న జీడీఎస్‌ఉద్యోగులు

కోనయ్యగారిపల్లెలో నీటిఎద్దడి

● బోరుబావి పూడిపోవడంతో జఠిలమైన సమస్య ● పట్టించుకోని అధికారులు



పొలం గట్లపై నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

పుల్లంపేట

మండల పరిధిలోని కోనయ్యగారిపల్లెను తాగునీటి ఎద్దడి వేధిస్తోంది. ఒక వైపు కొద్దిపాటి వర్షాలు పడుతున్నా ఇక్కడ మాత్రం ప్రజలకు నీటి కష్టాలు తప్పడంలేదు. నాలుగు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా పట్టించుకునేవారు కరువయ్యారు. గ్రామంలో రెండు తాగునీటి పథకాలు ఉండగా ప్రస్తుతం ఒక బోరు పూడిపోవడంతో నీటి సమస్య జఠిలమైంది. ఉన్న ఒక బోరులో వచ్చే నీరు కొద్దిశాతం ప్రజలకు మాత్రమే అందుతుండడంతో తక్కినవారు పంట పొలాల వైపు పరుగులు తీస్తున్నారు. దళితవాడ సమీపంలో శంకర్‌రెడ్డి అనే రైతు పొలంలో ఉన్న బోరులో తాగునీరు తెచ్చుకొంటున్నారు. రెండు గ్రామాల్లో 250మందికి పైగా ప్రజలుండగా ప్రతి రోజూ తాగునీటికే సమయం వెచ్చించి మిగతా పనులు చేసుకోవాలంటే వాయిదా వేసుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. నీటి సమస్యపై అటు అధికారులు కానీ, ఇటు పంచాయతీ సర్పంచX కానీ పట్టించుకోవడం లేదన్నారు. పగటిపూట పొలాల వద్దకు వెళ్ళి ఏదో విధంగా నీరు తెచ్చుకునే పరిస్థితి ఉంటుందని.. అదే రాత్రి సమయాల్లో వచ్చే కరెంటుతో పొలాల వద్దకు రావాలంటే పురుగుబుట్రతో భయపడుతున్నామన్నారు. గ్రామంలో కొత్తగా బోరు వేస్తే తప్ప నీటి కష్టాలు తీరవని ప్రజలంటున్నారు.

-నాలుగు నెలలుగా నీటిసమస్య తీరడంలేదు



మా అమ్మ ఒక్కటి ఇంటిలో ఉంటుంది. నేను మా అత్తారింటికి వెళితే మా అమ్మకు నీరు తెచ్చే వారుండరు. నాలుగు నెలలుగా కుళాయిలకు నీరు రాకపోవడంతో ఇక్కడే ఉంటున్నా.. కుళాయిలకు నీరు వస్తే ఇబ్బంది ఉండదు. కానీ రావడం లేదు..

-చంద్రమ్మ, కోనయ్యగారిపల్లె, పుల్లంపేట మండలం.

గుక్కెడు నీటి కోసం ఎన్నికష్టాలో..



ఇంటిలో పనంతా చేసే సరికి సరిపోతోంది. ఇక నీళ్ళ కోసం పరిగెత్తాలంటే ఇబ్బందులు తప్ప డం లేదు. పొలాల వద్దకు వెళ్ళి పొలం గట్లపై నడిచి రెండు ఫర్లాంగుల దూరం నీటికి వెళ్ళా లంటే ఎక్కడ కిందపడి దెబ్బలు తగులుతాయోనని భయంగా ఉంది. ఇంటి పనికన్నా నీటి కష్టాలు తప్పడం లేదు. కొత్త బోరు వేసి కష్టాలు తీర్చాలి.

-భాగ్యమ్మ, కోనయ్యగారిపల్లె, పుల్లంపేట మండలం.



పొలంలోని బోరు వద్ద నీటి కోసం మహిళల అగచాట్లు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కార్పొరేషన్ బాడుగ రూముల్లో ఇష్టారాజ్యం

రిజర్వేషన్లను పాటించని వైనం ● పట్టించుకోని అధికారులు

ఆంధ్రజ్యోతి, కడప సిటీ : రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాల్సిన అధికారులే లైట్ తీసుకుంటున్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు వున్నా అనుభవించని పరిస్థితి నెలకొంది. కడప కార్పొరేషన్ కు దాదాపు వంద వరకు రూములు (కాంప్లెక్స్) వున్నాయి. వాటిలో రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించాల్సి వుంది. అయితే ఇక్కడ అమలు కావడం లేదు. వైఎస్ ఆడిటోరియం, కార్పొరేషన్ వద్ద కాంప్లెక్స్‌లు, పాతబస్టాండు, వైవీస్ట్రీట్, మార్కెట్, మద్రాసురోడ్డు ప్రాంతాల్లో కార్పొరేషన్ కు చెందిన వాణిజ్య భవనాలు వున్నాయి. ఇవి కార్పొరేషన్ ఆదాయానికి బంగారు బాతుగుడ్లు లాంటివి. ప్రధాన సెంటర్లలో వుండడంతో వీటిని లీజుకు తీసుకునేందుకు పలువురు ఔత్సాహికులు పోటీపడుతుంటారు. వాస్తవంగా అక్కడున్న లీజులకు కార్పొరేషన్ చెల్లించేలీజుకు 90శాతం వ్యత్యాసం వుంటుంది. అయినప్పటికీ లీజుదారులు పెద్దలను మచ్చికచేసుకొని కావాల్సింది సమర్పిస్తుండడంతో లీజు పెంపు గురించి పెద్దగా పట్టించుకోరు. దీంతో వాస్తవంగా అయితే కోట్ల రూపాయలు లీజు రూపంలో రావాల్సి వుంది. అయితే ఆ స్థాయిలో లీజు రూపంలో డబ్బులు రావడం లేదు.

నిబంధనలకు నీళ్లు... 1965 కార్పొరేషన్ చట్టం ప్రకారం మేరకు కార్పొరేషన్ కు చెందిన వాణిజ్య భవనాలలో వేలం వేస్తే వికలాంగ, నాయీబ్రాహ్మణులు, కుమ్మరి, రజకులకు రిజర్వేషన్ ప్రకారం వాణిజ్య భవనాలను కేటాయించాల్సి వుంది. అంటే పది భవనాలను వేలం వేస్తే అందులో రిజర్వేషన్ ప్రకారం ఆ వర్గాలకు కేటాయించాలి. అక్కడ ఆ వర్గాలకు చెందిన వారు రజక, నాయీబ్రాహ్మణ, కుమ్మరి వృత్తులకు చెందిన వ్యాపారాన్ని నిర్వహించుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా కేటాయిస్తే ఆ వేలాన్ని రద్దు చేసి ఆ డిపాజిట్‌ను కార్పొరేషన్ ఖాతాలో జమ చేసుకోవాలనే స్పష్టంగా ఆ యాక్టులో పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కార్పొరేషన్ కు చెందిన వాణిజ్య భవనాల్లో చాలాచోట్ల నిబంధనలు అమలు కావడం లేదు. కార్పొరేషన్ పక్కనే వున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఎక్కడా కానీ నాయీ, కుమ్మరి, రజక వృత్తులకు చెందిన వ్యాపారాలు జరగడంలేదు. అలాగే వికలాంగులకు కూడా కేటాయించలేదు. ఇదే పరిస్థితి పాతబస్టాండు, బాలాజీకాంప్లెక్స్, వైఎస్ఆర్ కాంప్లెక్స్‌లో చోటుచేసుకున్నట్లు చెబుతున్నారు. వాణిజ్య భవనాన్ని మరమ్మతు చేయాలన్నా, పెద్ద భవనాన్ని రెండుగా మార్చుకోవాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరి. అయితే లీజుదారులు అవన్నీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా పెద్దగా వున్న రూములను రెండు, మూడుగా మార్చుకోవడం, రెండు మూడుగా వున్న రూములను ఒకటిగా మార్చుకుంటున్నారు. పెద్ద రూమును రెండు, మూడు రూములుగా మార్చిన వారు వాటిని వేరొకరికి లీజుకు ఇస్తున్నారు. అసలు 70శాతం రూములు లీజు, సబ్‌లీజుపేరుతో ఐదారుగురు చేతులు మారినట్లు చెబుతున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ వాటి బాధ్యత తీసుకున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వస్తోంది. లీజుదారులు కావాల్సిన వారికి కావాల్సినంత ముట్టజెబుతున్నారనే ఆరోపణలు వున్నాయి.



బాలాజీ కాంప్లెక్స్

దాడులు... బారులు

ఒకవైపు రోడ్డు భద్రత పేరుతో.. మరోవైపు లైసెన్స్‌కు...
● జిల్లావ్యాప్తంగా రోజురోజుకూ పెరిగిపోతున్న లైసెన్స్ దరఖాస్తులు

కడప, వినాయకనగర్ : రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యంతో రోడ్డుభద్రత పేరిట రవాణాశాఖ, పోలీసుశాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న దాడులు కారణంగా కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు వాహనాలు నడుపుతున్న యువకులు లైసెన్స్ కోసం రవాణాశాఖలో బారులు తీరారు. ఏర్పేడు వద్ద జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో వుంచుకొని ఏప్రిల్ 24 నుంచి ప్రభుత్వం రోడ్డు భద్రత కింద దాడులు నిర్వహించడం మొదలుపెట్టింది. లైసెన్స్ లేకుండా కార్లు, జీపులు, ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్రవాహనాలు నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోయింది. ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యంతో రవాణా శాఖకు చెందిన మోటారు వెహికల్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసుశాఖకు చెందిన సిబ్బంది ఎక్కడబడితే అక్కడ వాహనం తనిఖీ నిర్వహించి లైసెన్స్, ఆర్‌సీలు పరిశీలించడం జరుగుతోంది. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడిపిన వారిపైకేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరస్తున్నారు. కోర్టులో వారికి రెండు నుంచి వారం రోజుల వరకు జైలుశిక్ష విధించడం జరుగుతుంది. దీంతో నేడు లైసెన్స్‌కు రవాణాశాఖ కార్యాలయం వద్ద బారులు తీరుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు నడిపే యువకులు లైసెన్స్‌కు పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. మే 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు లర్నింగ్ లైసెన్స్ కోసం 23,438 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో 11,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 10,739 మంది లర్నింగ్ లైసెన్స్ పరీక్షలో ఫెయిల్ అయ్యారు. 920మంది పరీక్షలకు హాజరుకాలేదు.

ఆటో మేళాకు అనూహ్య స్పందన

కడప, వినాయకనగర్ : జిల్లా వ్యాప్తంగా బుధవారం జరిగిన నాన్ ట్రాన్స్‌పోర్టు ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు ఎల్‌ఎల్‌ఆర్‌లు మంజూరు చేసేందుకు ఏర్పాటు చేసిన ఆటో ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు ఆటో డ్రైవర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. కడప డీటీసీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు డీటీసీ ఎం.బసిరెడ్డి ఆటో ఎల్‌ఎల్ ఆర్ మేళాను ప్రారంభించారు. కడపలో 155 మందికి, రాజంపేట 107, రాయచోటి 160, బద్వేల్ 116మందికి, పులివెందులలో 120, ప్రొద్దుటూరులో 89 మందికి ట్రాన్స్‌పోర్టు ఎల్‌ఎల్‌ఆర్ లైసెన్స్‌లు మంజూరుచేసినట్లు డీటీసీ బసిరెడ్డి తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్టు

కడప, క్రైం : పెండ్లిమర్రి మండలం చావలి గ్రామానికి చెందిన మొయిళ్లకాలువ చిన్నరమణయ్యను కులం పేరుతో దూషించడమే కాక మచ్చుకత్తితో హత్య చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరిని వైవీయూ బైపాస్ రోడ్డులోని ఎగువపల్లె క్రాస్ వద్ద ఎస్ఐ రోషన్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. డీఎస్పీ కార్యాలయంలో బుధవారం డీఎస్పీ షేక్ మాసుమ్ బాష విలేఖరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. పెండ్లిమర్రి మండలం ఆరవేటిపల్లె గ్రామానికి చెందిన ఆరవేటి శ్రీనివాసులరెడ్డి, ఆరవేటి ఓబుల్‌రెడ్డిలు, మొయిళ్లకాల్వ చిన్నరమణయ్య భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. భూమి విషయమై రమణయ్య, ఓబుల్‌రెడ్డి మనస్పర్థలు మధ్య వున్నట్లు తెలిపారు. గత ఆగస్టు 13న రమణయ్యను మచ్చుకత్తితో దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించినట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి మచ్చుకత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న కడప డీఎస్పీ మాసుమ్‌బాష

గణేష్ ప్రతిమలు మట్టితో చేసుకోవాలి

కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, అర్బన్ : వినాయకచవితి సందర్భంగా గణేష్ ప్రతిమలను బంకమట్టితో తయారుచేసుకొని కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సింది కలెక్టర్ బాబూరావునాయుడు పిలుపునిచ్చారు. గణేష్ ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కాకుండా కెమికల్స్ లేని బంకమట్టితో తయారుచేసుకోవాలని దీని వల్ల ప్రతిమలను నిమజ్జనం చేసేటప్పుడు నీరు కలుషితం కాకుండా వుంటుందన్నారు. ప్రతిమలకు సమర్పించే పూలమాలలు, అలంకరణ వస్తువులతో పర్యావరణ కాలుష్య రహిత పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ ఉత్పాదనలు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పువ్వులు, పసుపుపొడి, బియ్యం, పిండి, గంధం, కేసర్ కుంకుమ రంగులకు వాడిప్రతిమలను ముగ్గులను అలంకరించుకోవాలన్నారు. ప్రసాదాలు తీసుకెళ్లేందుకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా అరటి ఆకులను వినియోగిస్తే పర్యావరణ కాలుష్యాన్ని నివారించగలమన్నారు. మైకుసెట్లు, లౌడుస్పీకర్లు వాడుకను అరికట్టాలన్నారు. మైకుసెట్లు, స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటలవరకుమాత్రమే వినియోగించాలన్నారు. ఎక్కువ శబ్దాలు, పొగ వచ్చే బాణసంచా కాల్చకూడదన్నారు. జిల్లాలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు వారి పరిధిలో తయారయ్యే గణేష్ ప్రతిమలను పర్యవేక్షించాలన్నారు.

రైల్వేక్యాంటీన్ లో నాణ్యత పాటించాలి

కడప, ప్రకాష్‌నగర్ : రైల్వే క్యాంటీన్ స్టాల్స్‌లో నాణ్యత పాటించాలని తినుబండారాలపై ధరల పట్టిక నిర్ణయించాలని జడ్‌ఆర్‌ఎస్‌ఎస్ మెంబర్ సురేష్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రైల్వేస్టేషన్ రైల్వే వారోత్సవాల్లో భాగంగా స్టాల్స్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. 31వ తేదీ వరకు రైల్వే వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. స్టేషన్ మేనేజర్ నసీరుద్దీన్, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఇన్‌చార్జి బాషా పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శనX ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. బుధవారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

● **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 22న 130, 23న 200, 28న 770, 29న 151, 30న 1515 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

● **రూ.50 రూములు**

ఆగస్టు 24న 32 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 77, 20న 29, అక్టోబర్ 9న 62, 10న 84, 11న 78 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.500 రూములు**

సెప్టెంబర్ 18న 11, 19న 37, 20న 2, అక్టోబర్ 9న 34, 10న 30 రూములు ఖాళీగా వున్నాయి.

● **రూ.200 రూములు**

(శ్రీనివాసం) తిరుపతిలో

ఆగస్టు 24న 11, సెప్టెంబర్ 6న 11, 7న 2, 12న 2, 13న 29 గదులు ఖాళీగా ఉన్నాయి.

● టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

● ప్రతి మంగళవారం సెలవు

● సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషX కార్డు, ఓటర్‌కార్డు, పాX కార్డు, డ్రైవింగ్ లైసెXస తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

అర్థ, అంగబలం ఉన్న వారికే అగ్రతాంబూలం

- ఓ రాజకీయ నాయకుడి అనుచరుడికి భూములు అప్పగింత
- ఇష్టారాజ్యంగా ఇనామీ భూముల బదలాయింపు
- అక్రమ మార్గంలో తుంపర సేద్య పరికరాల మంజూరు

బద్వేలు : కొంత మంది రెవెన్యూ సిబ్బంది కాసుల కక్కుర్తితో పవిత్రమైన శ్రీఅవధూత కాశినాయన పేరున వెలసిన కాశినాయన మండలానికే అవినీతి మచ్చ అంటకట్టారు. అలాంటి అధికారుల అండదండలతో అర్థ బలం, అంగబలం కలిగిన బయటి ప్రాంతం వ్యక్తులు ఇష్టారాజ్యంగా మాజీ సైనికుల పేర్లతో భూములు దక్కించుకున్న వైనం పలుగురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె ప్రాంతాల్లో కనుచూపు మేర భూములు కంచెలు వేసుకొని కార్పొరేట్ వ్యవసాయంతో కళకళలాడుతున్నాయి. ఈ భూముల్లో బయటి బడాబాబులదే అగ్రస్థానం. అధికారులను మచ్చిక చేసుకొని ఇష్టారాజ్యంగా భూములను ఆక్రమించుకుంటున్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడికి చెందిన అనుచరుడు దాదాపు 20 మంది మాజీ సైనికుల పేర్లతో భూములు ఆక్రమణలు చేసినట్లు భారీ ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఆక్రమణలకు కాదేది అనర్హం అన్నట్లు వంకలు, కుంటలు, చెరువులు, బినామీ భూములను సైతం వదలకుండా ఆక్రమణలకు గురయ్యాయి. అక్కెంగుండ్ల భూముల్లో మొత్తం 192 సర్వేనెంబర్లలో కలపి 7,198 ఎకరాల భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో తెలుస్తున్నాయి. ఇందులో దాదాపు 5 వేల ఎకరాల పైచిలుకు భూములు ఫారెస్ట్ భూములుగా ఉన్నట్లు అధికారుల సమాచారం. మిగిలిన భూముల్లో సగానికిపైగా స్థానికేతరుల చేతుల్లో ఉన్నట్లు వినికిడి. అక్కెంగుండ్ల భూముల్లో మాజీ సైనికులకు ఇచ్చిన భూముల వివరాలు సైతం తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో లేవంటే అధికారుల అలసత్వం ఏపాటిదో ఇట్టే అర్థమైపోతుంది.


ఆక్రమణలో అక్కెంగుండ్ల ప్రభుత్వ భూమి

కొందరు పచ్చనోట్లకు కక్కుర్తిపడి ఇనామీ భూములను సైతం అగ్రవర్ణాలకు, ఇతర వర్గాలకు బదలాయించిన విషయం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సర్వేనెంబర్ 24లో 9.55 ఎకరాలు ఒడ్ల ఇనామి, సర్వేనెంబర్ 30లో 2.84 ఎకరాలు కుమ్మర ఇనామీ, సర్వేనెంబర్ 31లో 3.2 ఎకరాలు చాకలి ఇనామీ, సర్వేనెంబర్ 184లో 18.83 ఎకరాలు మండల ఇనామి, ఈ భూములన్నింటినీ అగ్రవర్ణాలతో పాటు ఇతర సామాజిక వర్గాల వారికి అక్రమంగా బదలాయించిన వైనం అధికారుల కక్కుర్తికి నిదర్శనమంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

ఇలా చెప్పుకుంటూపోతే అక్రమాల చిట్టా చాంతాడంతగా కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఒకవైపు భూములను అక్రమమార్గంలో కొల్లగొట్టిన బడాబాబులు అదేస్థాయిలో ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు డ్రిప్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు అప్పనంగా బినామీ పేర్లతోనే పొంది లబ్ధి పొందుతున్నారు. ఇవన్నీ తెలిసినప్పటికీ ఇటు అధికారులు కానీ, డ్రిప్ పరికరాలను సరఫరా చేస్తున్న డీలర్లు కానీ తమకేమీ తెలియనట్లు నటిస్తున్నారు. నేటి విచారణలోనైనా అక్కెంగుండ్లలో జరిగిన భూమాయ వెలుగులోకి వచ్చేనేమో వేచిచూద్దాం

పారదర్శకంగా బీసీ కార్పొరేషను రుణాలు

- దళారులను నమ్మిమోసపోవద్దు
- బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : ఆర్థికంగా వెనుకబడిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజికవర్గాలకు పారదర్శకంగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు బీసీ కార్పొరేషX ఈడీ రామచంద్రారెడ్డి తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలు తప్పక అందుతాయన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని తన ఛాంబరులో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2017-18 సంవత్సరానికి 3688 యూనిట్లు మంజూరయ్యాయని, వీటిలో 3500 కాపులకు, 110 యూనిట్లు బీసీ ఫెడరేషX కు మంజూరయ్యాయన్నారు. ఫెడరేషX కు సంబంధించి ఒక్కో ఫెడరేషX కు 15 మంది సభ్యులు వుంటారని వీరికి రూ.30 లక్షలు రుణం మంజూరు చేస్తామన్నారు. ఇందులో 15 లక్షలు సబ్సిడీ, 15 లక్షలు లబ్ధిదారులు చెల్లించాలన్నారు. రజక ఫెడరేషX కు 13 యూనిట్లు, నాయీ బ్రాహ్మణులకు 14, వడ్డెర సంఘానికి 14, సగర ఉప్పరకు 12, వాల్మీకి, బోయకు 5, క్రిష్ణబలిజపూసలకు 12, భట్రాజులకు 7, మేదర 8, కుమ్మర 12, విశ్వబ్రాహ్మణ 6, కల్లుగీత 7 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్‌ఎంఈ గ్రూపులకు 100 యూ నిట్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటి వరకు 60 యూనిట్లకు శిక్షణ నిర్వహించామని మరో 33 యూనిట్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎంఎస్‌ఎంఈ గ్రూపులో యూనిట్‌కు రూ.25 లక్షలు మంజూరు చేస్తామన్నారు. 10 లక్షల రుణం, 10 లక్షలు సబ్సిడీ వుంటుందన్నారు. 5 లక్షలు లబ్ధిదారులు చెల్లించాలన్నారు. ఈ స్కీములో 3 నుంచి 5 మంది వుంటారన్నారు. బీసీలకు విదేశీ విద్య రుణం మంజూరు చేస్తామన్నారు. ఈ ఏడాది 13 మందికి ఒక్కొక్కరికి 10 లక్షల రుణం మంజూరుచేశామన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్, విద్యోన్నతి కల్పిస్తున్నామన్నారు. ఇందులో అవకతవకలకు తావులేదని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వాల్మీకి, బోయ నాయకులు శ్రీనివాసులు, నాయీ బ్రాహ్మణసంఘం నాయకులు రాజు, వడ్డెర సంఘం నాయకులు జానకిరామ్, తొగటవీర క్షత్రియ నాయకులు గోవిందునాగరాజు, రజక సంఘం నాయకులు చేలో రవి పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఈడీ రామచంద్రారెడ్డి

మద్యం మత్తులో ఓ వ్యక్తి హల్‌చల్

- ఉరుకులు పరుగులు తీసిన పోలీసులు

ఖాజీపేట : ఓ తాగుబోతు తనపై మారణాయుధాలతో దాడిచేయడానికి వచ్చారని తనను చంపుతారంటూ ఖాజీపేట పోలీసులను ఓ తాగుబోతు తిప్పలు పెట్టాడు. ఖాజీపేటలోని మైదుకూరు రోడ్డులో నివాసం వుంటున్న రమణ అనే వ్యక్తి


విచారిస్తున్న పోలీసులు

బుధవారం మధ్యం మత్తులో ఒక్కసారిగా తమ ఇంట్లో దొంగతనానికి వచ్చారని తనను చంపడానికి వెంబడించారని ఇంటి వద్ద నుంచి ఉరుకులు పరుగులతో కేకలు వేస్తూ అతని ఇంటిపైకి ఎక్కి గందరగోళం సృష్టించారు. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా అక్కడికి చేరుకుని ఆరాతీశారు. అయితే అంతా రమణ సృష్టేనని తెలుసుకుని అతనిని మందలించి వెళ్ళిపోయారు.

ఘనంగా మజ్దూర్ యూనియన్ వార్షికోత్సవం



యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, ర్యాలీని నిర్వహిస్తున్న కార్మికులు

మైదుకూరు రూరల్ : నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా స్థానిక ఆర్.టీ.సీ బస్‌స్టాండ్ ఆవరణలో బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ సభ్యులు వార్సికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిపో ఆవరణలో నేషనల్ మజ్దూర్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ కార్మికులందరు జెండాలను చేత బట్టి బస్‌స్టాండ్ నుంచి రాయల్ కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకొన్నందున స్వర్గీయ పి.రామ్మోహన్‌రావు చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు.

అనంతరం కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యూనియన్ చేసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవఅధ్యక్షుడు మాచనూరు. చంద్ర, అధ్యక్షుడు బండివారిపల్లె. శ్రీను, రీజనల్ కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్, నాయకులు రాయుడు, నరసింహులు, శీనయ్య, కొండయ్య, రమాణారెడ్డి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ పేద విద్యార్ధుల విద్యాభివృద్ధే లక్ష్యం

బ్రహ్మంగారిమఠం : విశ్వబ్రాహ్మణ పేదవిద్యార్ధులకు విద్యను బోధించి పేదవిద్యార్ధుల విద్యాభివృద్ధే లక్ష్యమని శ్రీవీరబ్రహ్మేంద్రవేద సాంస్కృత పాఠశాల గురువు అప్పసముద్రం చంద్రాస్వామి తెలిపారు. బుధవారం వేదసాంస్కృత పాఠశాలలో విద్యార్థులకు సామూహిక ఉపనయన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రతి విద్యార్థికి విద్యను గురించి కొన్ని విషయాలను తెలిపారు. అలాగే శ్రీవీరబ్రహ్మేంద్రవేద సాంస్కృత పాఠశాలలో పేదవిద్యార్ధులు ఎవరైనా చేరవచ్చని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి విశ్వబ్రాహ్మణ పేదవిద్యార్ధులను విద్యావంతులుగా, ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చంద్రాస్వామి పేర్కొన్నారు.


విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఉపనయన కార్యక్రమాన్ని చేపట్టిన చంద్రాస్వామి

బ్రూణ హత్యలను నివారించాలి


మాట్లాడుతున్న మనబిడ్డ ప్రతినిధులు

ఖాజీపేట : సమాజంలో మగ, ఆడ అనే తేడా లేదని కొందరు ఆడ బిడ్డ పై వివక్ష పెంచుకొని బ్రూణహత్యలకు పాల్పడుతున్నారని.. అలా చేస్తే నేరమనే విషయాన్ని గ్రహించాలని మన బిడ్డ ప్రతినిధులు భాస్కర్, ఎమ్.విజయలు తెలిపారు. ఖాజీపేటలోని బీసీ కాలనీలో బుధవారం మన బిడ్డ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భవతులకు శీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రూణ హత్యలు చేయడం అనాగరికతకు నిదర్శనమన్నారు. ఆడ పిల్లలు మగవారితో సమాన శక్తులు వున్నాయన్న సత్యాన్ని గ్రహించాలన్నారు. బాల్య వివాహాలు జరపడం కూడా నేరమన్నారు.

అనంతరం ప్రజానేత మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అవగాహన కలిగి ఉన్నతంగా ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యూడబ్ల్యూ సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

చీరలు, పంచలు పంపిణీ

ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన మీసాల వెంకట సుబ్బయ్య జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వెంకటసుబ్బమ్మ, సంగటి దేవన్న బుధవారం పేదవారికి చీరలు, పంచలు పంపిణీ చేశారు. ప్రతి వారికి దానం చేయడం వల్ల పాపాలు తొలగి పోతాయన్నారు. .ప్రతి ఒక్కరూ పేదలకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

సినిమా గైడ్

మైదుకూరు	
విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ఖాజీపేట	
రాజ్	: జయ జానకి నాయక
దువ్వూరు	
రాయల్	: శతమానం భవతి

జాబ్‌చార్ట్ ఇప్పించాలని ఎస్ఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్ల వినతి

ప్రొద్దుటూరు టౌన్: సర్వశిక్షా అభియాన్‌లో 13 ఏళ్లుగా రూ.10 వేల వేతనానికి పనిచేస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలు గుర్తించి జాబ్‌చార్ట్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్లు కోరారు. బుధవారం ఉపాధ్యాయ సేవా కేంద్రంలో జిల్లా ఎంఆర్‌సీ దౌలా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

'మామూళ్ల కోసమే మద్యం వ్యతిరేక ఉద్యమం'


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దుటూరులో కొద్ది రోజులుగా జరుగుతున్న మద్యం దుకాణాల వ్యతిరేక ఉద్యమం మామూళ్లకోసమే జరుగుతోందని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రొద్దుటూరు మహిళా విభాగం అధ్యక్షురాలు, కౌన్సిలర్ కోనేటి సునంద, పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి వీరశేఖర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చౌడం వెంకటకొండయ్య తదితరులు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి స్థానికంగా తన అనుయాయులతో మామూళ్ల కోసం మద్యం షాపులకు వ్యతిరేకంగా ఉద్యమం చేయిస్తున్నాడన్నారు. మొదటి నుంచి మద్యం వ్యాపారాలతో సంబంధాలున్న రాచమల్లు ఆయన బామ్మర్ది బంగారురెడ్డిలు ఇప్పుడు మద్యం దుకాణాల యజమానుల నుంచి మామూళ్లను పెంచుకోవడానికి ఆందోళనలు చేయిస్తున్నారన్నారు. క్వార్టర్ మద్యం, బిర్యాని పొట్లాలిచ్చి తన అనుయాయులను పిలిపించుకుని ఉద్యమాలు చేయిస్తున్నారన్నారు. గతంలోనూ ఎమ్మార్పీ ధరల కోసమంటూ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన జరిపిన రాచమల్లు మద్యం దుకాణా యజమానుల నుంచి మామూళ్లు పెంచగానే ఆందోళనను అటకెక్కించాడన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్త మద్యం దుకాణాలు రావడంతో వాటి యజమానుల నుంచి రూ.40-50 లక్షల డిమాండ్‌తోనే రామేశ్వరంలోని మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నాడన్నారు. చేయిస్తున్నాడన్నారు. ప్రొద్దుటూరులోని మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా కొన్ని ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు చేస్తున్న ఆందోళనలు దారి తప్పాయన్నారు. స్థానిక ప్రజల సమస్యలపై కాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికార టీడీపీని విమర్శించడానికే పనిగా పెట్టుకున్నారన్నారు. వాస్తవంగా ప్రజలకు ఇబ్బందులుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. గతంలోనూ గాంధీరోడ్డులోని మద్యం దుకాణం, వినాయకనగర్‌లోని ఇళ్ల మధ్యలోకి మారినపుడు టీడీపీ తరుపునే ఆందోళన చేశామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

గ్రామీణ డాక్ సేవక్‌లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి


సమ్మె నిర్వహిస్తున్న గ్రామీణ ఉద్యోగులు

ప్రొద్దుటూరు అర్బన్ : గ్రామీణ డాక్ సేవక్‌లకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కేంద్ర ప్రభుత్వం దిగి రాకుంటే నిరవధిక సమ్మె కొనసాగుతుందని గ్రామీణ డాక్ సేవక్స్ డివిజన్ సెక్రటరి వెంకటరాముడు హెచ్చరించారు. బుధవారం గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాపిత సమ్మె పిలుపులో భాగంగా ప్రొద్దుటూరు డివిజన్ పోస్టల్ కార్యాలయం ముందు డాక్ సేవక్‌లు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ డిపార్టుమెంట్ ఉద్యోగులకు 7వ వేతనం సంఘం ప్రకారం పెంచిన జీతాలు అమలు చేస్తున్నారన్నారు. డాక్ సేవక్స్ జీతాల పెంపుకోసం కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు జారీ చేసి ఏడాది కావస్తున్నా ప్రభుత్వం అమలు చేయకుండా తపాలా ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, చాలీచాలని వేతనం ఇస్తున్నారన్నారు. డిపార్టుమెంట్ ఉద్యోగుల కంటే ఎక్కువగా ఎస్‌డీ సేవింగ్ ఖాతాలు, డిపాజిట్ల బీమా పాలసీలు చేయాలని ఒత్తిడి పెంచుతుందన్నారు. ప్రభుత్వం డిమాండ్లు అంగీకరించేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు.కమలాపుర, వల్లూరు, మైదుకూరు, కొండాపురం, పెండ్లిమర్రి, తాళ్లప్రొద్దుటూరు, కొర్రపాడు, జమ్మలమడుగు తదితర ప్రాంతాల నుంచి 300 మంది సేవక్‌లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ మేళాకు విశేష స్పందన


ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఎల్ఎల్ఆర్‌లు మంజూరు చేస్తున్న ఆర్టీవో

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు ప్రాంతీయ రవాణాశాఖాదికారి పరిధిలో బుధవారం జరిగిన ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ మేళాకు విశేష స్పందన లభించింది. అటో డ్రైవర్లకు తప్పనిసరిగా ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఉండాలన్న నిబంధన మేరకు బుధవారం ప్రొద్దుటూరు ఆర్టీవో పరిధి ప్రొద్దుటూరు, బద్వేల్, పులివెందుల కార్యాలయాల్లో ఆటోడ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు ఈ మేళాకు హాజరైనారు. ప్రొద్దుటూరులో 130, బద్వేల్‌లో 150,. పులివెందులలో 135 ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఎల్ఎల్ఆర్‌లు మంజూరు చేసినట్లు ఆర్టీవో రవూఫ్ తెలిపారు. ఈ మేళా ఎంవీఐలు మురళీ, వాసుదేవరెడ్డి, శివకుమార్, మధుసూదన్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌టీవో రవూఫ్ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు.

ప్రశాంతంగా కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

రాయచోటిటౌన్: రాయచోటి మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూ లు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని కార్పొరేషన్ల ద్వారా 168 యూనిట్లు మంజూరు కాగా 197 మంది దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అందులో ఎస్సీ కార్పొరేషన్ కింద 48 యూనిట్లకు గానూ 81 మంది హాజరు కాగా ఎస్టీ కార్పొరేషన్ కింద 2 యూనిట్లకు ఒకే ఒకరు హా జరయ్యారు. బీసీ కార్పొరేషన్ కింద 43 యూనిట్లకు 67 మంది హాజరు కాగా కాపు కార్పొరేషన్ కింద 50 యూనిట్లకు 31 మంది హాజరయ్యారు. మైనార్టీ కార్పొరేషన్ కింద 25 యూనిట్లకు 17 మంది మాత్రమే హాజరయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సిబ్బంది సురే ష్, శివారెడ్డి, శిబ్యాల, రాయచోటి సిండికేట్ బ్యాంకులు, స్టేట్‌బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు.

పిల్లల ఆధార్‌ను చూపించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆర్టీసీలో ప్రయాణికులు తమ పిల్లలతో పాటు ప్రయాణించే సమయంలో ఆధార్‌కార్డును తప్పనిసరిగా చూపించాలని ప్రొద్దుటూరు డిఎం హరి బుధవారం తెలిపారు. పిల్లల వయస్సు విషయమై కండెక్టర్‌తో వాదనకు దిగకుండా తప్పనిసరిగా వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డును చూపించాలన్నారు. ఐదేళ్ల లోపు ఉచితంగా ప్రయాణించవచ్చని, 12 ఏళ్ళ లోపు 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చన్నారు. ఆధార్ లేని పక్షంలో టిక్కెట్టును వసూలు చేస్తామని, చిన్నారుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని డీఎం కోరారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ : లై
వెంకటేశ్వర : జయ జానకి నాయకి
బీవీఎస్: గౌతమ్ నంద
ఆరవేటి: నేనే రాజు నేనే మంత్రి
అర్చన : లక్ష్మీకటాక్షం
చాంద్ : అంధగాడు
సినీ హబ్: స్ర్కీన్-1: నేనే రాజు నేనే మంత్రి
స్ర్కీన్ -2 : జయ జానకి నాయకి
స్ర్కీన్ -3 : ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

ప్రైవేటు పాఠశాలకు తాళాలు-అడ్డుకున్న సిబ్బంది

ప్రొద్దుటూరు టౌన్: గీతాశ్రమంలోని ఎంఎస్.శారదా జూనియర్ కళాశాలకు చెందిన బాడుగలు చెల్లించకపోవడంతో తాళాలు వేయడానికి ప్రయత్నించగా కళాశాల సిబ్బంది అడ్డుకున్నారు. చాలా కాలంగా బాడుగ చెల్లించలేదని ఆశ్రమ పీఠాధిపతి గంగాధరానందగిరిస్వామి బుధవారం ఉదయం విద్యార్థులను బయటకు పంపి తాళాలు వేయడానికి ప్రయత్నించడంతో సిబ్బంది అడ్డుకున్నారు. దీనిపై క ళాశాల కరస్పాండెంట్‌ను వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా 2013లో గీతాశ్రమంలో గౌరీశంకర్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో బాడుగ కట్టడంలేదన్నారు. ఆ కళాశా వల్ల నష్టం వస్తోందని హైకోర్టులో కేసు వేశానని, ఆ కేసు కొనసాగుతోందన్నారు. నెలకు రూ.2 వేలతో 2021 వరకు తనకు రిజిష్టర్ అగ్రిమెంట్ చేశారని, ఆశ్రమంలో నాకు రూ.5 లక్షల అడ్వాన్స్ ఉందని, బాడుగ ఇవ్వలేదని తాళాలు వేయడం దారుణమన్నారు. బాడుగ చెల్లించలేదన్న సాకుతో మూడు రోజులుగా కరెంటు తొలగించడం దారుణమన్నారు. 2008లో విద్యనందగిరిస్వామి మరణంతో గంగాధరానందగిరిస్వామి జీపీఏ రద్దు అయిందని, గంగాధరానందడిరిస్వామికి ఆశ్రమంపై ఎటువంటి అధికారం లేదని ఆయన తనపై బాడుగ చెల్లించడంలేదని కేసు పెట్టడం తగదన్నారు.

విలువల పెంపుదలకు విద్య తోడ్పడాలి

● శాస్త్రీయ విద్యతోనే మానవ వికాసం - జేవీవీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్‌మియా


జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ మియా మాట్లాడుతున్న దృశ్యం

ప్రొద్దుటూరు అర్బన్: విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదలకు విద్య తోడ్పాటునందించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్‌మియా పేర్కొన్నారు. బుధవారం స్థానిక మాస్టర్స్ జూనియర్ కాలేజీలో జేవీవీ ఆధ్వర్యంలో విద్యాసదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మహ్మద్‌మియా మాట్లాడుతూ విద్య రెండు రకాలుగా వర్గీకరించవచ్చన్నారు. వ్యక్తిగత విద్య ద్వారా మానవ వికాసం పెంపొందుతుందన్నారు. బంగారు, స్థిరాస్థులు, డబ్బు బాహ్య సంపదలని, నైపుణ్యాలు, సంగీతం కళలు, పాటలు అంతర్గత బలాలన్నారు.
వీటిని పెంపొందించుకుంటే సంపదతోపాటు గుర్తింపు లభిస్తుందన్నారు. జేవీవీ జిల్లా అధ్యక్షులు ఆరవేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్యతోనే మానవ వికాసం అభివృద్ధి చెందుతుందన్నారు. మతం, కులం కంటే మానవత్వం గొప్పదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మునిభాస్కరరెడ్డి, జయరాముడు, ప్రసాద్, వై.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గుట్కా





కడప, రవీంద్రనగర్ : నిషేధిత వస్తువులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. ఇలాంటి వస్తువులు విక్రయించడంతో లాభాలు కూడా ఎక్కువ. దీంతో వ్యాపారస్థులు పోటీపడి వీటిని విక్రయిస్తుంటారు. ఈ తరహా వస్తువులు గుట్టు చప్పుడు కాకుండా చేతులు మారుతూ ఉంటాయి. జిల్లాలో గుట్కా నిషేధం ఉన్నట్లు కనిపించడం లేదు. జిల్లాలో ఎక్కువగా ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట,కడప జమ్మలమడుగు, మైదుకూరులలో వీటి విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నాయి. ఇక పాన్ దుకాణాలు, సిగరెట్ స్టాళ్ల గుట్కా ప్యాకెట్లను వేలాడదీసి విక్రయిస్తున్నారు. గుట్కా, ఖైనీ, రాజా తదితర గుట్కా ఆధారిత పదార్థాలు వాడటం వలన నోటి క్యాన్సర్ ఇతర గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రభుత్వం వీటిని పూర్తిగా నిషేధించింది. జిల్లాలో పెద్దఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి. ప్రొద్దుటూరు కేంద్రంగా వ్యాపారం సాగిస్తున్నట్లు వార్తలు జోరుగా ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్ నుంచి నిత్యం ప్రొద్దుటూరుకు గుట్కా ప్యాకెట్ల బండిళ్ల సరఫరా అవుతున్నాయి.బండిళ్ళపై ఊరు, పేరు లేకుండా ప్రొద్దుటూరుకు పంపిస్తే ప్రొద్దుటూరు నుంచి జిల్లాలో ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. పోలీస్ అధికారులు దాడులు చేస్తే వ్యాపారులు పేరు బయటకు రాకుండా పేరు, ఊరు లేకుండా ట్రాన్స్‌పోర్ట్ ద్వారా చేరవేస్తున్నారు. అయితే దుకాణ యజమానులకు ట్రాన్స్‌పోర్టు సిబ్బంది గుర్తుపట్టేందుకు వీలుగా బండిళ్ళపై, పీడీటీ, జేటీ అని పంపిస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌ద్వారా కూడా ప్యాకెట్లు నిత్యం వస్తున్నట్లు తెలుస్తోంది. గుట్కా ప్యాకెట్లు లక్షల్లో హోల్‌సేల్ వ్యాపారం జరుగుతుందని సమాచారం. రాయలసీమ జిల్లాకు ఎగుమతి ట్రాన్స్‌పోర్టుల ద్వారా రవాణా రెట్టింపు ధర , రెట్టింపు లాభం రెట్టింపు లాభం వస్తుంది. మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా ఈ నిషేధ గుట్కా ప్యాకెట్స్ అనేక ట్రాన్స్‌పోర్టుల ద్వారా బస్సుల ద్వారా సరఫరా అవుతున్నాయి. వెంటనే అధికారులు హోల్‌సేల్ అంగళ్ళ పైన దాడులు చేస్తే కొంచెం వరకు అయినా నివారించవచ్చు.

ధరల నియంత్రణలో టీడీపీ, బీజేపీ విఫలం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కడప, అర్బన్ : దేశంలో, రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించడంలో బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ విజయభాస్కర్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాభవన్ లో బుధవారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రెండు పార్టీల నాయకులు మోదీ, చంద్రబాబు అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్ళు అవుతున్నా ధరలు తగ్గించిన దాఖలాలు లేవన్నారు. ప్రజలు నిత్యావసర వస్తువులధరలు తగ్గించాలని లేనిపక్షంలో ప్రజల అండతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ చైర్మన్ చీకటి చార్లెస్ పాల్గొన్నారు.

అంగీకార పత్రాలు, డీడీలు అందజేత



కమిషనర్‌కు అంగీకార పత్రాలు అందజేస్తున్న 42వ డివిజన్ ప్రజలు

కడప, సెవెన్‌రోడ్స్ : అందరికీ ఇల్లు పథకంలో భాగంగా కడప నగరంలో నిర్మిస్తున్న గృహాలకు సంబంధించి 42వ డివిజన్ లోని 52 మంది లబ్దిదారులు బుధవారం అంగీకార పత్రాలు, రూ.500లు విలువ చేసే డీడీలను కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డికి అందజేశారు. టీడీపీ జిల్లాప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్,42వ డివిజన్ పార్టీ ఇన్ చార్జి సి.నాగరాజు, 21వ డివిజన్ ఇన్ చార్జి జి.నాగరాజులతో కలిసి వారు కమిషనర్‌కు పత్రాలు అందించారు. అర్హులైన అందరికీ గృహాలు నిర్మించి ఇస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకరయ్య, మల్లికార్జున, హసీనా, విజయభారతి సహా 50మందికి పైగా మహిళలు హాజరయ్యారు.

హైకోర్టు ఆదేశాలతో తెరుచుకున్న వైన్ షాపు



తెరుచుకున్న బ్రాందీషాపు

ఆంధ్రజ్యోతి, కడప సిటీ : హైకోర్టు ఆదేశాలతో ఆలంఖాన్ పల్లె సమీపంలో రఘు వైన్ షాపును నిర్వాహకులు బుధవారం పునఃప్రారంభించారు. వైన్ షాపు సమీపంలో బెల్టుషాపు ద్వారా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి ఈ నెల 2న ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి బ్రాందీషాపును సీజ్ చేశారు. అలాగే లైసెన్స్ రద్దు కోసం సిఫారసు చేశారు. నిర్వాహకులు కోర్టును ఆశ్రయించడంతో ఎక్సైజ్ అధికారుల ఉత్తర్వులను రద్దు చేసి మద్యంషాపు పునఃప్రారంభించేందుకు వారం క్రితం ఆదేశాలు ఇచ్చింది. అయితే ఎక్సైజ్ అధికారులు కాలయాపన చేస్తూ ప్రారంభానికి అనుమతి ఇచ్చారు.

నిరుద్యోగులకు ఉపాధి ఉక్కు పరిశ్రమతోనే సాధ్యం

కడప, రవీంద్రనగర్ : నిరుద్యోగులకు ఉపాధి ఉక్కు పరిశ్రమ స్థాపనతోనే సాధ్యమని సెయింట్ జోసెఫ్ కళాశాల కరస్పాండెంట్ పాదర్ బాలస్వామిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు పోరాట దీక్షలు 41వ రోజు బుధవారం పాల్గొన్న వారికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ దీక్షలో సాదు, జానకిరామ్, కుమార్,వెంకటసుబ్బయ్య, సునీల్, భరత్ , రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న బాలస్వామిరెడ్డి

ఆర్టీసీ బస్సుల్లో పిల్లల ఆధార్‌ను చూపించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆర్టీసీలో ప్రయాణికులు తమ పిల్లలతో పాటు ప్రయాణించే సమయంలో ఆధార్‌కార్డును తప్పనిసరిగా చూపించాలని ప్రొద్దుటూరు డిఎం హరి బుధవారం తెలిపారు. పిల్లల వయస్సు విషయమై కండెక్టర్‌తో వాదనకు దిగకుండా తప్పనిసరిగా వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డును చూపించాలన్నారు. ఐదేళ్ళ లోపు ఉచితంగా ప్రయాణించవచ్చని, 12 ఏళ్ళ లోపు 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చన్నారు. ఆధార్ లేని పక్షంలో టిక్కెట్టును వసూలు చేస్తామని, చిన్నారుల తల్లి దండ్రులు ఈ విషయాన్ని గమనించాలని డీఎం కోరారు.

ఎస్పీని సన్మానించిన ముస్లిం ప్రముఖులు



ఎస్పీని సన్మానిస్తున్న ముస్లిం నేతలు

కడప, అర్బన్ : ఎస్పీ బాబూజీ అట్టాడ సేవల గుర్తింపుకు ప్రతిష్టాత్మక పోలీసు గ్యాలెంట్రీ అవార్డు లభించినందుకు నగరంలోని ముస్లిం ప్రముఖులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. బుధవారం సంఘసేవకుడు సలావుద్దీన్ ఆధ్వర్యంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకుడు, ధర్మపరిచయ కమిటీ బోధకుడు సయ్యద్ అహ్మద్ ఎస్పీ బంగళాలో ఎస్పీ బాబూజీ అట్టాడను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అష్రఫ్ అలీఖాన్ పాల్గొన్నారు.

బెటాలియన్ కమాండెంట్‌కు మిత్రబృందం అభినందనలు



రాజా కిశోర్ బాబుకు అభినందనలు తెలుపుతున్న మిత్రులు

కడప, సెవెన్‌రోడ్స్ : 11వ బెటాలియన్ కమాండెంట్ రాజాకిశోర్‌బాబు రాష్ట్రపతి సేవాపతకానికి ఎంపికై స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో బుధవారం ఆయన మిత్రబృందం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఆయనను బెటాలియన్ కార్యాలయంలో టీడీపీ జిల్లాప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, బలిజసంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు జి.నాగరాజు, కడప మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డిప్రసాద్, టీడీపీ నేత కుప్పాల వెంకటసుబ్బయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	:నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: జయజానకి నాయక
అమీర్	: టాయిలెట్ ఏక్ ప్రేమ్‌కథ
రమేష్	: నేనే రాజు నేనే మంత్రి
తాహెర్	: లిప్‌స్టిక్ అండర్‌మై బుర్ఖా
అప్సర	: లై
రాజా	: లై
ఎస్ఆర్	: లై

వరి, వేరుశనగలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



పొలంబడిలో మాట్లాడుతున్న ఏవో వెంకటమోహన్

రాయచోటిటౌన్: వరి, వేరుశనగ రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి వెంకటమోహన్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని దిగువ అబ్బవరం, ఇందు కూరుపల్లెల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరి, వేరుశనగ పంటలను పరిశీలించారు. అలాగే వరినాట్లు వేసే రైతులు తూర్పు, పడమరలుగా కాలిబాటలు ఏర్పాటు చేయాలని సూచించారు. దుక్కులు దున్నే రైతులు ఎకరాకు 20 కేజీలు జింక్‌సల్ఫేట్ వాడాలన్నారు. వేరుశనగలో రెండవ తవ్వకం చేపట్టే రైతులకు ఎకరాకు 200 కేజీలు జిప్సం వేయడం వలన కాయలు ఔటన్ పెరిగి మంచి దిగుబడి వస్తుందన్నారు. అలాగే ఈ వర్షానికి ప్రత్యామ్నాయ పంటలైన ఆముదం, కంది, అలసంద, పెసర పంటలను సాగుచేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారిణి రెడ్డెమ్మ, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

శిల్పామోహన్‌రెడ్డికి మద్ధతుగా మండిపల్లి ప్రచారం

రాయచోటిటౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డికి మద్ధతుగా బుధవారం నంద్యాలలో రాయచోటి నియోజకవర్గ వైసీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయచోటి నాయకులు సుధాకర్ రెడ్డి, కొండారెడ్డి, శివారెడ్డి, శేఖర్, సురేంద్రారెడ్డి, రాజుతో కలిసి ఆయన నంద్యాలలో ఇంటింటికి తిరుగుతూ వైసీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.


నంద్యాలలో ప్రచారం చేస్తున్న రాంప్రసాద్‌రెడ్డి

పశుగ్రాసం కోసం...

● అదునెల్లిపోయినా వేరుశనగ సాగు


గొర్రుతో విత్తనాలు విత్తుతున్న రైతన్నలు

చిన్నమండెం: గ్రాసం కొరత రైతులను పట్టిపీడిస్తోంది. ఏడాదేడాదికి వర్షాభావం అధికమౌతోంది. కనీసం సాధారణ వర్షపాతం కూడా నమోదు కావడం లేదు. దీంతో సాగునీటి వనరులు వట్టిపోతున్నాయి, బావులు.. చెరువుల్లోకి నీరు చేరడం లేదు. వేసవి వస్తే పాడి పశువులు ఉన్న రైతులకు నరకప్రాయమే. తాగు నీరు, మేత లేక పశువులు అల్లాడుతుంటే చూడలేక విలవిలలాడి పోతుంటారు. అప్పటి పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది అదును దాటినా వేరుశనగ సాగుకు సిద్ధమవుతున్నారు. అదునుకు ముందే వర్షం పలకరించడంతో గత ఏడాది అనుభవంతో పంటసాగుకు కాస్త ఆలస్యం చేశారు. ఆ తరువాత వర్షం మొహం చాటేసింది. విత్తనాలు సిద్ధం చేసుకొని పంట చేలు దుక్కి చేసుకొని వర్షం కోసం నిరీక్షించారు. ఆగస్టు వచ్చినా వర్షం రాలేదు. ఆగస్టు 1 నాటికి పంట సాగు గడువు ముగిసిందని, ఇకపై పంట సాగు చేసినా దిగుబడి లభించదని వ్యవసాయశాఖ అధికారులు తేల్చేశారు. అయితే గత గురువారం తెల్లవారు జామున ఒక మోస్తరుగా వర్షం కురిసింది. ఈ ఏడాదిలో ఇదే పెద్ద వర్షంగా చెప్పుకోవచ్చు. రైతన్నల మదిలో ఒక చిన్న ఆలోచన... ఎలాగూ విత్తనాలు సిద్ధం చేశాం. ఎరువులు వేశాం. పంటచేలు దుక్కిలు చేసి ఉంచాం. విత్తనాలు అమ్మినా పెద్దగా ఒరిగేదేమీ లేదు. విత్తేస్తే పంట దిగుబడి ఎలా ఉన్నా గ్రాసమైనా వస్తుంది. వచ్చే వేసవిలో ఉపశమనంగా ఉంటుందనుకున్నారు. ఇక ఆలస్యం చేయలేదు. ఉన్నకాడికి విత్తనాలు విత్తేస్తున్నారు. గత నాలుగు రోజులుగా మండలంలో రైతులు విస్తారంగా వేరుశనగ సాగుచేస్తున్నారు. గ్రాసంతో పాటు దిగుబడి రావాలని ఆశిద్దాం.


ట్రాక్టర్‌తో వేరుశనగ విత్తుతున్న దృశ్యం

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టండి

లక్కిరెడ్డిపల్లె: గ్రామాల్లో పారిశుధ్య చర్యలను చేపట్టాలని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరి శుభ్రత వల్ల దోమలు ఎక్కువై మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, చెత్తాచెదారాన్ని ఒకచోట చేర్చి ఆయా గ్రామ సమీపాల్లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మురికికుంటల్లో ఆరోగ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్, కిరోసిన్ చల్లించి దోమలను నివారించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రతాప్‌రెడ్డి, సూపరింటెండెంట్ హైదర్‌వలి, పంచాయతీ సెక్రటరీలు పద్మనాభరెడ్డి, శ్రీనివాసులు, అస్రఫ్‌అలీ, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి

ప్రాజెక్టు నీటితో చెక్‌డ్యాములకు జలకళ

● వరినాట్లకు సిద్ధమైన రైతన్నలు

గాలివీడు: మండలంలోని తూముకుంట గ్రామంలో నీరు-చెట్టు నిధులతో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంలలో వెలిగల్లు ప్రాజెక్టు ఎడమకాలువ నీటితో జలకళ సంతరించుకున్నాయి. తూముకుంట రైతుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి చొరవతో ఎడమకాలువకు కొంతమేర నీటిని విడుదల చేయడం జరిగింది. తూముకుంట గ్రామ పరిధిలోని బలిజపల్లె, నాయునివారిపల్లెకు మధ్యలో నేరేడు చెరువు వంకపై నిర్మించిన చెక్‌డ్యాంలో ప్రస్తుతం ఎడమకాలువ నీళ్లు పొంగి ప్రవహిస్తున్నాయి. నేరేడు చెరువు వంకలోని చెక్‌డ్యాంలోని నీళ్లు చేరడంతో రైతులు వరినాట్లు వేయడానికి ట్రాక్టర్లతో దుక్కులు చేస్తున్నారు. నేరేడు చెరువు వంక ప్రాజెక్టు నీటితో పారుతుండడంతో బలిజపల్లె, నాయునివారిపల్లె, మదార్‌సాబ్‌గారిపల్లె, మరికుంటపల్లె, కొత్తపల్లె, ఆవులవాండ్లపల్లె ప్రాంతాల్లోని వ్యవసాయ బోర్లు, బావుల్లో భూగర్భజలాలు పెంపొంది నీళ్లు పుష్కలంగా వస్తున్నాయి.


నేరేడు చెరువు వంకలోని చెక్‌డ్యాంలో ప్రవహిస్తున్న నీళ్లు

ప్రశాంతంగా కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

● 168 యూనిట్లకు 197 మంది హాజరు

రాయచోటిటౌన్: రాయచోటి మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని కార్పొరేషన్ల ద్వారా 168 యూనిట్లు మంజూరు కాగా 197 మంది దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అందులో ఎస్సీ కార్పొరేషన్ కింద 48 యూనిట్లకు గానూ 81 మంది హాజరుకాగా ఎస్టీ కార్పొరేషన్ కింద 2 యూనిట్లకు ఒకే ఒకరు హాజరయ్యారు. బీసీ కార్పొరేషన్ కింద 43 యూనిట్లకు 67 మంది హాజరుకాగా కాపు కార్పొరేషన్ కింద 50 యూనిట్లకు 31 మంది హాజరయ్యారు. మైనార్టీ కార్పొరేషన్ కింద 25 యూనిట్లకు 17 మంది మాత్రమే హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సిబ్బంది సురేష్, శివారెడ్డి, శిబ్యాల, రాయచోటి సిండికేట్ బ్యాంకులు, స్టేట్‌బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

లార్వాదశలోనే దోమలను నివారించాలి

రామాపురం: వర్షాకాల సీజన్‌లో పలు రకాల వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా ఉండటానికి లార్వాదశలోనే దోమలను నివారించాలని సీహెచ్‌వో రామాంజులు, పంచాయతీ కార్యదర్శి రత్నరాజు పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ పక్కీరుపల్లె, కుమ్మరపల్లె పంచాయతీ సూరకవాండ్లపల్లెలో బుధవారం పలు రకాల వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయడం కన్నా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. సాయంత్రం, రాత్రివేళల్లో వేపాకు పొగ వేయడం చాలా మంచిదన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సూపర్‌వైజర్లు రాఘవ, హెల్త్ అసిస్టెంట్లు రామచంద్ర, వెంకటలక్షుమ్మ, అంజనమ్మ, శంకరమ్మ, సుహాసిని, పద్మావతి, ఉత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీ కాలువల్లో అబేట్ స్ప్రే చేస్తున్న వైద్య సిబ్బంది

దళిత, గిరిజనులను కించపరిచే విధంగా మాట్లాడిన

మంత్రిని బర్తరఫ్ చేయాలి

రాయచోటిటౌన్: దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రామాంజులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో విలేకరులతో మాట్లాడుతూ జాతీయోద్యమ నాయకులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన మంత్రి దళితులకు చదువు రాదని, మురికిగా ఉంటారని, రిజర్వేషన్లు 70 సంవత్సరాలు అనవసరం అని మాట్లాడటాన్ని కేవీపీఎస్ ఖండిస్తోందన్నారు. అగ్రకుల అహంకారంతో మాట్లాడడం సరికాదన్నారు. రిజర్వేషన్ పూర్తిస్థాయి అమలు చేయలేనందువల్లే దళితుల్లో పూర్తిగా అభివృద్ధి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుల్లో లోపాలు ఉన్నాయని, పూర్తిస్థాయి చట్టబద్ధత తీసుకురావాలన్నారు. దళితులతో ఓట్లు వేయించుకుని ఇలా కించపర్చడం సమంజసం కాదన్నారు. రాబోవు ఎన్నికల్లో దళితులు, గిరిజనులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నియోజకవర్గ నాయకులు రమణ, అబ్బవరం రామయ్య, చాంద్‌బాషా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

మల్లెంకొండలో అన్నదాన సత్రానికి నేడు శంఖుస్థాపన

గోపవరం : మల్లెంకొండలో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అన్నదాన సత్రానికి గురువారం శంఖుస్థాపన చేస్తున్నట్లు రామాపురం సర్పంచX ఆర్ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రినాడు కాకుండా తరుచూ మల్లెకొండకు భక్తులరాక ఎక్కువ అవుతుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకుగాను అందరి సహాయ సహకారాలతో సుమారు రూ.15లక్షల వ్యయంతో సత్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం బుధవారం మధ్యాహ్నం నుంచి మల్లెంకొండకు భక్తులతో కలసి వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

గుడ్డుపై రంగు పడింది

అట్లూరు : మార్కెట్లో గుడ్డు ధర రోజు రోజుకు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి. మధ్యాహ్నభోజన నిర్వాహకులు గుడ్డు వేయాలంటే అనేక ఇబ్బందులు పడుతుండేవారు. గుడ్డువేసేవారు ప్రభుత్వం ఇచ్చేవరకు మార్కెట్లో ఉన్న ధరకు చాలా వ్యత్యాసం ఉండేది. తప్పని పరిస్థితుల్లో నష్టాలను భరిస్తూ విద్యార్థులకు గుడ్డు అందించేవారు. వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందజేయాలన్నారు. ఏ సమయంలో ధరపెరుగుతుందో తెలియని పరిస్థితి. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో సరిగ్గా గుడ్డును అందించలేకపోయేవారు. భోజన నిర్వాహకుల అగచాట్లను గుర్తించిన ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల మాదిరిగానే మధ్యాహ్న భోజన పథకానికి గుడ్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 1వ తేదీ నుంచి గుడ్లను సరఫరా చేస్తుంది. గుడ్డుపై ఏపీఎంబీఎం మధ్యాహ్న భోజన పథకం స్టాంపువేస్తూ, ఏజెన్సీల ద్వారా మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు అందజేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఆందోళన వ్యక్తం చేస్తున్న భోజన నిర్వాహకుల మోములో దరహాసం వెల్లివిరిసింది. అట్లూరు మండలంలో 33 ప్రాథమిక పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 3 జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటన్నింటిలో 2వేల మంది విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం అందిస్తున్నారు. దీంతోపాటు పౌష్టిక ఆహారాన్ని సమకూర్చేందుకు గుడ్లు అందించే బాధ్యతను ప్రభుత్వం ఏజెన్సీలకు అప్పగించింది. వారానికి మూడు సార్లు అందజేసేలా చర్యలు చేపట్టింది. పర్యవేక్షకులుగా ప్రధానోపాధ్యాయులకు బాధ్యతను అప్పగించింది. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు గుడ్డు ఏజెన్సీల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిని అంగన్వాడీ కార్యకర్తలు దగ్గర ఉండి బాగుండేది, లేనిది చూస్తారు. ఇదే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలకు అమలు చేస్తున్నారు. ఒక్కొక్క గుడ్డుకు రూ.2.35 చొప్పున ప్రభుత్వం అందజేస్తుంది. 100 మంది విద్యార్థులకు 100 గుడ్లు వేస్తే, గుత్తేదారుడికి రూ. 235 మాత్రమే గుడ్డు పంపిణీ చేసే బాధ్యతను గుత్తేదారుడికి ఇవ్వడం వలన పంపిణీ సక్రమంగా జరుగుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం వలన అక్రమాలకు తావు ఉండదని వారు అంటున్నారు.



గుడ్డుపై స్టాంపు వేసిన దృశ్యం

నెలకుసరిపడి ఇస్తే ఎలా

గుత్తేదారుడు వారానికి సరిపడా గుడ్లు సరఫరా చేయాల్సి ఉండగా, నెలకు సరిపడా గుడ్లు అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. వీటన్నింటిని భద్రపరచాలంటే ఎంతో కష్టమ ని పేర్కొంటున్నారు. ఎలుకలు, పందికొక్కు లు, కోతులు చొరబడి గుడ్లు పాడు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యం గా నెల రోజులపాటు గుడ్లు నిల్వ ఉంచడం వలన పాడయ్యే అవకాశం ఉంటుందని, వీ టిని గుర్తించకుండా విద్యార్థులకు ఉడకబెట్టి ఇవ్వడం వలన అనారోగ్యంపాలయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒత్తిడి చేస్తే తీసుకోవద్దు



పాఠశాలలకు సరఫరా చేసే గుడ్లల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా వారికి ఒక్క రంగు చొప్పున గుడ్లపై ముద్ర వేసి ఇచ్చేలా చర్యలు తీసుకున్నాము, గుత్తేదారులు వారికి ఒక్కసారిమాత్రమే గుడ్లు సరఫరా చేయాలి, అలా కాకుండా సమయం కలసి వస్తుందనే ఉద్దేశంతో నెలకుసరిపడా గుడ్లు ఇస్తే తీసుకోవద్దు, గుత్తేదారుడు ఒత్తిడిచేస్తే నేరుగా నాకు ఫిర్యాదు చేయండి

- విలియంరాజు, మండల విద్యాశాఖాధికారి, అట్లూరు.

మంత్రి ఆదిపై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

బద్వేలు టౌన్ : దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలని డీహెచX పీఎస్ గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జేవీభవనX నుంచి నెల్లూరురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహం వ ద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచX పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..

పోరుమామిళ్ల : దళితులపై అనుచిత వాఖ్యలు చేసేందుకు నిరసనగా పోరుమామిళ్లలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

గోపవరం..

గోపవరం : ఎస్సీ, ఎస్టీలను కించపరుస్తూ వారి మనోభావాలను దెబ్బతీసిన మంత్రి ఆదినారాయణరెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రవి డిమాండ్ చేశారు.

సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం

పోరుమామిళ్ల : మండలంలోని కవలకుంట్ల జిల్లాపరిషత్తు హై స్కూలు సమీపంలో జడ్పీ నిధుల తో లక్ష రూపాయల వ్యయంతో జడ్పీటీసీ దేశాయిశారదమ్మ సి మెంట్‌రోడ్డు పనులను ప్రారంభించారు. బుధవారం కవలకుంట్ల జి ల్లాపరిషత్తు హైస్కూలుకు వెళ్లే దారిలో విద్యార్థుల కోసం ఈ రో డ్డు వేయిస్తున్నట్లు ఆమె తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగార్జునరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అక్కెంగుండ్ల భూములపై
ప్రత్యేక విచారణ

కాశినాయన : మండలంలోని అక్కెంగుండ్ల భూములపై బుధవారం 6 ప్రత్యేక బృందాలతో సమగ్రవిచారణ జరుపుతున్నట్లు తహసీల్దార్ రాజేష్ ఉదయ్ సంతోష్ తెలిపారు. ఈ బృందాల్లో అట్లూరు, బద్వేలు, బి.కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, గోపవరం మండలాల నుంచి ఆయా రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తాయన్నారు. పై ప్రాంతంలో భూములు కలిగిన రైతులు రేషనX కార్డులు, ఆధార్‌కార్డులు ఆ భూములకు సంబంధించినటువంటి డాక్యుమెంట్లతో సంబంధిత సర్వేనెంబర్ల వద్ద హాజరుకావాలని ఆయన తెలిపారు.

రేపు ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం

కాశినాయన మండల కేంద్రమైన నర్సాపురం ఎమ్మార్సీ కేంద్రంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బాలఓబయ్య తెలిపారు. కావునా మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

నేడు రెవెన్యూ సదస్సు

కలసపాడు : మండలంలోని ఎగువరామాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంబంధమైన సమస్యల పరిష్కారాల కోసం అర్జీలు ఇవ్వవచ్చని తహసీల్దార్ దుగ్గిరెడ్డి తెలిపారు. భూములు ఆనX లైనX లో ఎక్కించడంకానీ, అర్జీలు ఇవ్వవచ్చన్నారు.

డిప్యూటీ డీఈవో ఆకస్మిక తనిఖీ



పదార్థాలను రుచిచూస్తున్న డిప్యూటీ డీఈవో జిలానిబాష

బి.కోడూరు : మండల పరిధిలోని ఐత్రంపేట జిల్లాపరిషత్తు హైస్కూలును బుధవారం జిల్లావిద్యాశాఖ డిప్యూటీ డీఈవో జిలానిబాష ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నభోజన పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. భోజనం సరిగాలేదని, ఇంకా బాగా చేయాలని వంట ఏజెన్సీని మందలించారు. అలాగే పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత పరిశీలించి బాగుందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ ఏడాది జరిగే టెనX్త ఫలితాల్లో ఏగ్రేడ్ సాధించేందుకు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పలురికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జయరాములు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు



తీవ్రగాయాలైన చిరంజీవి

గోపవరం : జాతీయరహదారిపై పీపీకుంటవద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రగాయాలపాలయ్యారు. మండలంలోని సంగసముద్రం గ్రామానికి చెందిన చిరంజీవి(52) మోపెడుపై బట్టల వ్యాపారం చేస్తూ వివిధ గ్రామాలకు వెళుతుండేవాడు. అదే క్రమంలో బుధవారం ఉదయం తనమోపెడ్‌లో బట్టలు తీసుకొని ఇంటి నుంచి బయలుదేరి వెళుతుండగా పీపీకుంట వద్ద ఒక్కసారిగా కుడివైపుకు తనమోపెడ్‌ను తీయడంతో వెనకనే వేగంగా వస్తున్న కెఎ03జెజె6822 నెంబరుగల ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ చిరంజీవిని 108వాహనం ద్వారా బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా తలకు తీవ్రంగా గాయం కావడంతో వైద్యుల సలహామేరకు కడప రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ హేమాద్రి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు మీడియం కోసం పోస్టుకార్డుల ఉద్యమం

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపల్ పాఠశాలల్లో తెలుగుమీడియంను కొనసాగించేందుకు విద్యార్థులచేత పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపడుతున్నట్లు జిల్లా తెలుగుభాష పరిరక్షణ వేదిక అధ్యక్షులు జింకా సుబ్రమణ్యం తెలిపారు. మున్సిపల్ పాఠశాలలో ఇంగ్లీషుమీడియం పుస్తకాలిచ్చి బలవంతంగా ఇంగ్లీషుచదువులను రద్దుతున్నారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టేందుకు ఆవిర్భవించిన టీడీపీ తెలుగుభాషకు సమాధి కట్టే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. దేశభాషలందు తెలుగులెస్స అని కృష్ణదేవరాయులచేత కీర్తించబడిన తెలుగు భాషను కించపరుస్తూ టీడీపీ పాలకులు తెలుగు రాష్ట్రంలో 'తెలుగు లెస్' చేయాలని యత్నించడం సిగ్గుచేటన్నారు. ఆగస్టు 29 లోపు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించకుంటే ఉద్యమిస్తారని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనానికి ప్లేట్ల పంపిణీ

ప్రొద్దుటూరు టౌన్: మోడంపల్లె ఉర్దూ మున్సిపల్ హైస్కూలులో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి ప్లేట్లను పంపిణీ చేశారు. కోనేటి ఓబుళరెడ్డి, తులశమ్మలు తమ మనువరాలు కె.హాస్సికారెడ్డి జన్మదినం సందర్భంగా రూ.9 వేలు విలువచేసే 100 ప్లేట్లను పాఠశాల సోషల్ టీచర్ ఎస్.షరిన్ తమ మనువడు జన్మదినం సందర్భంగా 50 ప్లేట్లను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల హెడ్మాస్టర్ ఎన్.వి.రామసుబ్బారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. మెస్కో జిల్లా సమన్వయకర్త ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదిని పదవి నుంచి తొలగించాలి'



మాట్లాడుతున్న దళిత నేత చంద్రబాబు

ప్రొద్దుటూరు అర్బన్: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని ఎస్సీరైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి వై.చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చౌడేశ్వరీనగర్‌లోని తమ కార్యాలయంలో చంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల వెనుకుబాటుకు వారే కారణమని మాట్లాడటం అగ్రవర్ణ అహంకారమన్నారు. దళితులకు క్షమాపణ చెప్పకుంటే ఆయన పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. షెడ్యూలు కులాల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిఇ జి.ఎస్.ప్రసాద్‌బాబు, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు గంగన్న పాల్గొన్నారు.

దళిత జాతికి క్షమాపణ చెప్పాలి

మంత్రి ఆదినారాయణరెడ్డి దళితజాతికి క్షమాపణ చెప్పాలని దళిత ప్రజా సంఘాల నేతలు కాంతయ్య, అంబేద్కర్, యల్లయ్య, మేకల వెంకటన్న, మోహన్, గురప్ప, శివశంకర్ డిమాండ్ చేశారు.

చంద్రశేఖర్‌రెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ

● సీఐ ఓబులేసు



పట్టుబడిన నిందితులతో సీఐ ఓబులేసు, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : గత ఏడాది జనవరి 15న జరిగిన వెంకట్రామిరెడ్డి ఆయిల్ మిల్లులో జరిగిన చంద్రశేఖర్‌రెడ్డి హత్య కేసులో మిస్టరీ వీడింది. నిందితులు అదే మిల్లులో పని చేసే హమాలీ నొస్సం ఆదినారాయణరెడ్డి. మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డి అనుకుని చంద్రశేఖర్‌రెడ్డిని హత్య చేసినట్లు ఆదినారాయణరెడ్డి నేరం అంగీకరించాడు. ఈ మేరకు నిందితుడిని ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రొద్దుటూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీ.ఓబులేసు పై వివరాలను వెల్లడించారు. అనంతపురం జిల్లా నార్పలకు చెందిన నొస్సం ఆదినారాయణరెడ్డి భార్య పిల్లలతో కలిసి స్థానిక అమృతానగర్‌లో నివాసముంటున్నారు. ఆదినారాయణరెడ్డి, అతని భార్య ఇద్దరు మడూరురోడ్డులోని వెంకట్రామిరెడ్డి ఆయిల్ మిల్లులో పనిచేస్తున్నారు. అయితే మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డికి తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని తెలిసి ఆదినారాయణరెడ్డి తరచూ భార్యతో గొడవ పడేవాడు. ఈక్రమంలో కొంతకాలం భార్యభర్తలిద్దరు వేరు వేరుగా ఉండేవారు. అయితే పెద్దల జోక్యంతో తిరిగి ఒకట్లైనారు. అయితే దీని కంతటికి మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డినే కారణమని, అతనిని ఎలాగైనా చంపాలని ఆదినారాయణరెడ్డి నిర్ణయించుకున్నాడు. ఇది ఇలా ఉంటే.. ప్రతి పండుగకు ముందు రోజు మిల్లులో పని చేసే గుమాస్తాలకు పండుగ సామాగ్రికి పురమాయించి, ఆ రాత్రి మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డి మిల్లులో పండుకునే వాడు. ఈ విషయం తెలుసుకున్న ఆదినారాయణరెడ్డి సంక్రాంతి పండుగ ముందు రోజున మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డిని చంపేందుకు పథకం వేసుకున్నాడు. అ రోజున మిల్లు సమీపంలోని విద్యుత్తు ట్రాన్స్‌ఫారంకు సరఫరా నిలిపివేసి, మిల్లులో మంచంపై నిద్రిస్తున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి అనుకుని కత్తితో పొడిచి చంపేశాడు. అయితే తర్వాతి రోజు తాను చంపింది, మిల్లు యజమానిని కాదని, మిల్లులో పనిచేసే అకౌంటెంట్ చంద్రశేఖర్‌రెడ్డి అని తెలుసుకున్నాడు. అయినా అ విషయం చెప్పకుండా ఉండిపోయాడు. అయితే చంద్రశేఖర్‌రెడ్డి హత్య కేసు విషయంగా చాలా మంది అనుమానితులను విచారించామని, అందులో ఆదినారాయణరెడ్డి కూడా ఉన్నాడని సీఐ ఓబులేసు చెప్పారు. ఆదినారాయణరెడ్డిపై అనుమానంతోనే మళ్లీ విచారణ చేశామని, తమ విచారణలో ఆదినారాయణరెడ్డి నేరం అంగీకించినట్లు సీఐ తెలిపారు. తన భార్యతో వెంకట్రామిరెడ్డి వివాహేతర సంబంధం ఉన్న కారణంగానే అతనిని చంపేందుకు నిర్ణయించుకుని, పండగకు ముందురోజు వెంకట్రామిరెడ్డి మిల్లులోనే పండుకుంటాడని వెళ్లి, మంచంపై నిద్రిస్తున్నది యజమాని అని తలచి చంపినట్లు విచారణలో వెంకట్రామిరెడ్డి ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. అయితే హత్యకు ఉపయోగించిన కత్తిని ఆరోజునే సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుడు నొస్సం ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండుకు అదేశించినట్లు సీఐ ఓబులేసు తెలిపారు. రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక నడింపల్లెవీధిలో ఉన్న ఎస్‌బి మెమోరియల్ హైస్కూల్ చదివిన విద్యార్థులకు షేక్‌బీజాన్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగదును బుధవారం అందచేశారు. 2016-17 విద్యా ఏడాదిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆఫ్రిన్‌కు రూ.4వేలు, అర్షికా, పుల్లయ్య అనే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున నగదును అందచేశారు. ఈనగదును అందచేసిన వారిలో ఆసొసైటీ అధ్యక్షుడు ఎస్ఎం హనీఫ్, స్వర్ణకారుల సంఘం గౌరవాధ్యక్షుడు ఉప్పలూరు ఖలందర్, కరస్పాండెంట్ అహమ్మద్‌హుస్సేన్‌లు ఉన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకై ప్రతి ఏడాది నగదును అందచేస్తామని కరస్పాండెంట్ చెప్పారు.

19, 20 తేదీల్లో రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు టౌన్: కడ పజిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 19, 20 తేదీల్లో ఆర్‌సీపీఈ కళాశాలలో రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంఘం అధ్యక్షుడు ఆర్‌సీపీఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.గోపాల్‌రెడ్డి, కార్యదర్శి ఎస్.అహమ్మద్‌బాషా తెలిపారు. దూలం నాగయ్య, లీలావతి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 13 జిల్లాల నుండి 1000 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు. 14 సంవత్సరాలలోపు, 16, 18, 20 సంవత్సరాలలోపు బాలబాలికలకు 130 అంశాలలో పోటీలు జరుగుతాయని, విజేతలకు 450 పతకాలు, 450 ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఈ పోటీల నిర్వహణకు రాష్ట్రం నలుమూలల నుండి 300 మంది అధికారులు రానున్నారని , 50 మంది వాలంటీర్స్, 150 మంది ఆర్‌సీపీఈ విద్యార్థులు సహాయం చేయనున్నారన్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్‌తోపాటు 10 మంది కోచ్‌లు, 50 మంది మేనేజర్లు హాజరుకానున్నారని తెలిపారు. క్రీడాకారులకు రెండు రోజులపాటు రెడ్డిసేవా సంఘం ఉచిత వసతి కల్పిస్తుండగా నిర్వాహక సంఘం భోజనం కల్పిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆంధ్ర రాష్ట్రమా... ఇది ఆంగ్ల రాష్ట్రమా?



అసిస్టెంట్ కమిషనర్‌తో మాట్లాడుతున్న జయశ్రీ, జింకా సుబ్రమణ్యం

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపల్ స్కూళ్లలో తెలుగుమీడియం విద్యను రద్దు చేసే కుట్రలను విరమించుకోవాలని ఇది ఆంధ్రరాష్ట్రమా, ఆంగ్ల రాష్ట్రమా తెలుగుదేశం పాలకులు స్పష్టం చేయాలని మానవహక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ, విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మిలు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్‌ఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ విద్యార్థులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి హాజరైన జయశ్రీ, వరలక్ష్మిలు మాట్లాడుతూ హైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పోరేట్ మంత్రి నారాయణ ఏ మీడియం చదువులు చదివి ఆ పదవుల్లో ఉన్నారన్నారు. మంత్రి నారాయణకు వేల కోట్ల విలువైన మున్సిపల్ ఆస్తులపై కన్ను పడిందన్నారు. మున్సిపల్ బడులకు వచ్చే పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమే లక్ష్యంగా ఇంగ్లీషుమీడియంను వారిపై రుద్దాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులు బడులైనా మానుకుంటాంగానీ మాతృభాషలోనే చదువు కొనసాగిస్తామని ఖరాఖండిగా చెబుతున్నారన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థి ఏ మీడియంలో చదవాలనో ఎంపిక చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. 2006 నుండి మున్సిపల్ స్కూళ్లలో ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టడం హర్షించదగ్గదైనా తెలుగుమీడియంను నిర్వీర్యం చేయడం తగదన్నారు. రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో అంతరించనున్న భాషల్లో తెలుగు ఉందని యునెస్కో తెలిపిందని, కానీ మన పాలకులు 10 యేళ్లలోనే తెలుగును అంతరించేలా యత్నించడం విషాధకరమన్నారు. ఆర్‌ఎస్‌ఎఫ్ పట్టణ కన్వీనర్ ఓబులేసు, జగదీష్‌లు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచేలా యత్నించాల్సిన మంత్రి నారాయణ మున్సిపల్ బడులను మూయించే కుట్ర చేస్తున్నారన్నారు. వచ్చే త్రైమాసిక పరీక్షలు తెలుగుమీడియంలోనే రాసేలా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలివ్వాలని లేకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ రత్నరాజు, వైస్‌ఛైర్మన్ జబివుల్లాలు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని విద్యార్థులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. సీఐ శివారెడ్డి నేతృత్వంలో వన్‌టౌన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఎస్పీకి పోలీసు అధికారుల సంఘం నేతల అభినందనలు



కడప, క్రైం : పోలీసు శౌర్యం పతకం 2017కు ఎంపికైన ఎస్పీ అట్టాడ బాబూజీని జిల్లాపోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు అగ్రహారం శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బుధవారం కార్యవర్గ సభ్యులతో కలిసి ఎస్పీని అభినందించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ త్వరలో జిల్లాలో పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామస్వామిరాజు, కార్యదర్శి రాజరాజేశ్వరరెడ్డి, సభ్యుడు బాలాజీ పాల్గొన్నారు.

'మంత్రి దళితులకు క్షమాపణ చెప్పాలి'

కడప, వైవీయూ : మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందున వెంటనే క్షమాపణలు చెప్పాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం వైవీయూలో ఆర్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, వైఎస్ ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీ చేసి మంత్రి ఆది దిష్టిబొమ్మను అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ నాగార్జున, ఆర్ఎస్ఎఫ్ వైవీయూ కన్వీనర్ భరత్ , వైఎస్ఆర్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం శ్రీను, బాలాజీనాయక్, రవి, నాయక్ విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

వైసీపీ దళిత నేతల ఆధ్వర్యంలో...

కడప, ఎర్రముక్కపల్లె : దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ సురేష్ డిమాండ్ చేశారు. మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. కడప వైసీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వాతంత్ర్య దినోత్సవం



వన్‌టౌన్ రైటర్‌కుఫిర్యాదు చేస్తున్న దళిత న్యాయవాదులు





వైవీయూలో ర్యాలీగా వస్తున్న విద్యార్థులు, డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న దళిత నేతలు

రోజున మంత్రి దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డీఎస్పీ షేక్ మాసుమ్‌బాషకు వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌నాయక్, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, శ్యాంసన్ , త్యాగరాజ్ పాల్గొన్నారు.

దళిత న్యాయవాదుల ఆధ్వర్యంలో...

ఆదిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు

కడప, క్రైం : జమ్మలమడుగు పట్టణంలో ఒక సభలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలను కించపరచి మాట్లాడిన ఏపీ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని దళిత న్యాయవాదులు సంపత్ కుమార్, చంద్రమోహన్ , ప్రకాశం, ఏసన్న, ఓబయ్య, సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా న్యాయవాదులు బుధవారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో దళిత న్యాయవాదులు పీవీ సుబ్బయ్య, కరుణాకర్, నాగభూషణం, శేషయ్య, వినయకుమార్, ముద్దల అయ్యావారప్ప, మహేష్‌బాబు, ప్రేమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి ఆదిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

కడప, ఎర్రముక్కపల్లె : దళితులను అవమానంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. స్థానిక మురళి సర్కిల్‌లో బుధవారం వైసీపీ దళితుల ఆధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎంపీ సురేష్, త్యాగరాజు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

దళిత గిరిజనుల హక్కుల పోరాట సంఘం...

కడప, రవీంద్రనగర్ : దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదిని బర్తరఫ్ చేయాలని దళిత గిరిజనుల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ డిమాండ్ చేశారు. సమావేశంలో రాజు, నాగరాజు పాల్గొన్నారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగవు

కడప, ప్రకాష్‌నగర్ : మంత్రిగా వుంటున్న ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశివ తెలిపారు.

మంత్రి ఆదిని బర్తరఫ్ చేయాలి

మంత్రి ఆదినారాయణరెడ్డి మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారాయణ, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.





ప్రైవేటు డిగ్రీ కళాశాలల

నకిలీ డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ జరపాలి

కడప, అర్బన్ : వైవీయూ పరిధిలోని కొన్ని డిగ్రీ కళాశాలలు నకిలీ డాక్యుమెంట్లను సమర్పించారని అలాగే యూనివర్శిటీ సీడీసీ డీన్ ఏజీ దాముకు లక్షలాది రూపాయలు ముట్టజెప్పడంపై వున్నత స్థాయిలో సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వలరాజు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని డిగ్రీ కళాశాలలు సరైన వసతులు లేకపోయినా అర్హులైన అధ్యాపకులు లేకపోయినా వర్శిటీ సీడీసీ అధికారులు నియమించిన కమిటీలు వీటిపై సమగ్రమైన కచ్చితమైన నివేదికలు ఇచ్చినా సీడీసీ డీన్ దాము వాటిని బుట్టలు దాఖలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు అబ్దుల్, రమేష్, రాజేంద్ర, వంశీ, వీరేంద్ర పాల్గొన్నారు.

పేద డ్రైవర్ల కోసమే ఎల్ఎల్ఆర్

రాజంపేట రూరల్ : ఆటోలు నడుపుకుం టూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు వారి బ్యాడ్జీలకు అవసరమైన ఎల్ఎల్ఆర్‌లు మం జూరు చేయడం జరిగిందని ఎంవీఐ రాజా బాబు పేర్కొన్నారు. బుధవారం ఆటో యూని యన్ నాయకుల ఆధ్వర్యంలో మంజూరైన ఎల్ఎల్ ఆర్‌లను ఎంవీఐ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంవీఐ ఎన్ వీరాజాబాబు మాట్లాడుతూ ఆటో నడిపే వారు ప్రమాదా లు జరుగకుండా ఆటోలు నడపాలని సూచించారు. ఎల్ఎల్ఆర్ పొందిన వారు వారి బ్యాడ్జీల లైసెన్సు చేసుకొని లబ్ధిపొందాలన్నా రు. సుమారు 100మందికి పైగా రాజంపేట లో ఆటో డ్రైవర్లకు లైసెన్సుల కోసం ఎల్ఎల్ ఆర్‌లు ఇచ్చామన్నారు. అనంతరం ఆటో డ్రైవ ర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకు డు ఎంఎస్ రాయుడు, సీపీఐ మహేష్, సికిం దర్, ఎంవీఐ సిబ్బంది నాగేంద్ర, ఆదినారాయ ణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వరి సాగవుతోంది...


వరి నారు నాటుతున్న మహిళలు

చిన్నమండెం: మండలంలో వరిసాగవుతోంది. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవలేదు. అరకొర వర్షాలకు చెరువులు, కుంటలలోకి నీరు చేరలేదు. గురువారం తెల్లవారుజామున ఒక మోస్తారుగా వర్షం కురవడం, బోరుబావులలో నీటిమట్టం పెరగడంతో ఆరుతడి పంటలతో పాటు వరి పైరును సాగు చేస్తున్నారు రైతన్నలు. వరికి నీటి తడలు ఎక్కువగా కావాలి కదా.. ఎందుకు సాగు చేస్తున్నారని బెల్లంవాండ్లపల్లెకు చెందిన రైతు బయారెడ్డిని పలుకరిస్తే.. కేవలం తిండి గింజల కోసమేనని పేర్కొన్నారు. కష్టమైనా వరి సాగు చేస్తున్నామని తెలిపారు. కూటికి ఉంటే కోటికి ఉన్నట్లని పెద్దలు చెప్పిన సామెత గుర్తు చేశారు. తిండి గింజలు కొని పల్లెల్లో సంసారం చేయాలంటే బరువన్నారు. కష్టమైనా నష్టమైనా ఉన్న నీటితో వరిసాగు చేస్తున్నామని వివరించారు. చిన్నమండెంలోని సి.పాలిమేరపల్లె, బోనమల, కేశాపురం, దేవగుడిపల్లె, చాకిబండ, మల్లూరు, వండాడి, దిగువగొట్టివీడు, కొత్తపల్లె గ్రామాలలో బోర్ల కింద రైతుల వరిసాగు చేస్తున్నారు. గత గురువారం తెల్లవారుజామున ఒక మోస్తారుగా వర్షాలు కురవడంతో పంటసాగుపై ఆశలు చిగురించాయి. వర్షాలు మరికాస్త ఎక్కువగా కురిసి వాగులు వంకలు పారి చెరువులలోకి నీరు చేరితే మరింత విస్తీర్ణంలో వరిసాగు చేస్తామంటున్నారు రైతులు. బీడుగా ఉన్న ఆయకట్టు భూములు సాగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


ట్రాక్టర్‌తో సేద్యం చేస్తున్న రైతు

దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఎంఈవో చిన్నరెడ్డెన్న

రాయచోటిటౌన్: దాతలు ఇచ్చిన దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో రామక్రిష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామం కంచరపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రాణెమ్మ, ఉపాధ్యాయుడు మునిరెడ్డి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సమదుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులతో పాటు పిల్లల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఎంఈవో వీసీ రెడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి బదిలీపై వెళ్లిన శ్రీవాణిని స్కూల్ కమిటీ చైర్మన్ అంజనమ్మ, ఉపాధ్యాయుడు రెడ్డెప్ప, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు పలకలు, ప్యాడ్స్ పంపిణీ

రాయచోటిటౌన్: పట్టణంలోని పాతరాయచోటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పలకలు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీబజారులోని రాజాఅండ్‌కో (పశువుల మందుల షాపు) యజమాని రాజేంద్రప్రసాద్ ఆర్థిక సహకారంతో పలకలు, ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అస్రఫ్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా అధికారులు డాక్టర్ నాయుడు, ఖాదర్‌బాషా, అసిస్టెంట్ గవర్నర్ దేవకీ సురేష్‌కుమార్, కాలేషా, పాఠశాల హెడ్‌టీచర్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.


అట్టలు పంపిణీ చేస్తున్న రోటేరియన్లు

వేరుశనగలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు


వేరుశనగలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

లక్కిరెడ్డిపల్లె: వేరుశనగలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని ఏవో వెంకట్రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుర్నూతల పంచాయతీ అగ్రహారంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేరుశనగ పంట 20 నుంచి 35 రోజుల మధ్యలో పూత, ఊడలతో చెట్లు ఉన్నాయని, వీటికి జిప్సం ఉపయోగిస్తే నూనెశాతం పెరగడమే కాకుండా మంచి దిగుబడులు పొందవచ్చునన్నారు. జిప్సాన్ని వందశాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తోందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో కెరోలిన్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కొత్తపల్లె ఉర్దూ హైస్కూల్‌కు బీరువాలు వితరణ

రాయచోటిటౌన్: పట్టణంలోని కొత్తపల్లె ఉర్దూ ఉన్నత పాఠశాలకు టీడీపీ జిల్లా మైనార్టీ కార్యదర్శి వతన్‌నిస్సార్, పోలీసుల సహకారంతో బుధవారం రెండు బీరువాలను వితరణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్‌ఇలాల్, మహమ్మద్‌అలీ వినతి మేరకు పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం ఈ బీరువాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి, ఉర్దూ విద్యాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మైనుద్దీన్, కౌన్సిలర్ రషీద్, 7వ వార్డు అధ్యక్షుడు మతీన్, ప్రధాన కార్యదర్శి అతావుల్లా, షాహుల్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.


బీరువాలు వితరణ చేస్తున్న టీడీపీ నేతలు, తదితరులు

యండపల్లె పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్‌కు ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న రాజేంద్ర

రాయచోటిరూరల్: మండల పరిధిలోని యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న గుగ్గిళ్ల రాజేంద్ర ఉత్తమ ల్యాబ్‌టెక్నీషియన్‌గా అవార్డు తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గత కొన్నేళ్లుగా రోగులకు విశేష సేవలు అందించినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డు రావడం పట్ల వైద్యాధికారి సునీల్‌కుమార్‌నాయక్, హెల్త్‌సూపర్‌వైజర్లు, హెల్త్‌అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు హర్షం వ్యక్తం చేశారు.

వీరాంజనేయస్వామికి శ్రావణమాస పూజలు

రాయచోటిటౌన్: పట్టణంలోని ఎస్‌ఎన్‌కాలనీలో స్టేట్‌బ్యాంక్‌కు సమీపంలో వెలసిన వీరాంజనేయస్వామికి బుధవారం శ్రావణమాస పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్రరాజు దంపతులు స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో, ఆకులతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

విద్యతోనే సమాజ వికాసం

● విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించిన రొటేరియన్లు

రాయచోటిరూరల్: విద్యతోనే సమాజ వికాసం కలుగుతుందని రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ రియాజుద్దీన్, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హాజీ, ఇర్షాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మహబూబ్‌నగర్, కొత్తపల్లె, దఫేదార్‌పల్లె ప్రాథమిక పాఠశాలల్లో మైనార్టీల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, విద్యా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు అలీ, సెక్రటరీ సిబతుర్ రెహిమాన్, జాయింట్ సెక్రటరీ జాఫరుద్దీన్, కోశాధికారి మహిబుల్లా, ఉపాధ్యాయులు సాజిద్, అమీర్, ఖాదర్‌ఖాన్, షకీర్, సమీవుల్లా, సునీర్ తదితరులు పాల్గొన్నారు.


ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేస్తున్న వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

పాల ఉత్పత్తి పెంచడమే లక్ష్యం

ఇంటర్వ్యూ — పశుసంవర్ధకశాఖ ఏడీ లావణ్యలక్ష్మి



బద్వేలు టౌన్ : పాల ఉత్పత్తి పెంచడమే తమ లక్ష్యమని పశుసంవర్ధకశాఖ ఏడీ లావణ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో క్షీరసాగరం, సునందిని, దూడల పథకాలు పాడి రైతులకు ఉపయోగపడుతాయన్నారు.

ప్రశ్న: క్షీరసాగర పథకం పాడి రైతులకు ఎలా ఉపయోగపడుతుంది?

జ: పశువులు సూడిగా ఉన్నప్పుడు సమీకృత దాణా అందిస్తే, దూడ బలిష్టంగా పెరగడమే గాకుండా, పశువు ఈనిన తరువాత కూడా పాలఉత్పత్తి నిరంతరాయంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఇస్తుంది.

ప్రశ్న: సునందిని పథకం ఎలా ఉపయోగపడుతుంది ?

జ: సాధారణంగా ఆలస్యంగా ఆడపశువులు మూడు నుంచి 4 సంవత్సరాల సమయంలో సూడుకడుతాయి. అదీ కాకుండా ఈ పథకం ద్వారా 3 నుంచి 4 నెలలు దాటిన ఆడదూడలకు దూడల దాణాలు అందించడం వలన అవి సక్రమంగా పెరిగి సరైన కాలంలో ఎదకు రావడానికి పాలఉత్పత్తి తోడ్పడుతుంది.

ప్రశ్న : బద్వేలు, గోపవరం మండలంలో ఎన్ని పాడి గేదెలు ఉన్నాయి ?

జ : మొత్తం 15,700 పాడి గేదెలు ఉన్నాయి.

ప్రశ్న : రెండు మండలాల్లో మేకలు, గొర్రెలు ఎన్ని ఉన్నాయి ?

జ : రెండు మండలాల్లో 15 వేలకుపైగా గొర్రెలు, మేకలు ఉన్నాయి.

ప్రశ్న : గాలికుంటు వ్యాధికి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారు ?

జ : ప్రతి సంవత్సరంలో రెండుసార్లు గాలికుంటు వ్యాధికి నివారణ టీకాలువేసి వ్యాధిని అదుపు చేస్తున్నాము.

ప్రశ్న : దూడల్లో వచ్చే వ్యాధులకు ఎలాంటి టీకాలు వేస్తున్నారు ?

జ : ప్రతి నాలుగు నెలలు దాటిన దూడలకు గాలికుంటువ్యాధి, గొంతువాపు వ్యాధి వ్యాధు లు రాకుండా టీకాలు వేస్తున్నారు.

ప్రశ్న : గ్రామాల్లో పాడి రైతులకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు వివరిస్తూ వారికి పశువుల వ్యాధులపట్ల అవగాహణ కల్పిస్తూ, తరుచూ వచ్చే జబ్బులకు చికిత్సలు చేస్తున్నాము. కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా పశుసంపదను పెంపొందిస్తూ, సంకరజాతి పశుసంపదను వృద్ధి పరుస్తున్నాము.

ప్రశ్న : దూడలకు నట్టల నివారణ మందు ఎన్నిసార్లు వేస్తున్నారు ?

జ : ప్రభుత్వం నట్టల నివారణ మందును 6 నెలలకు ఒక్కసారి సరఫరా చేస్తుంది. దీనిని గ్రామాల్లో ఉచితంగా పాడి రైతులకు చెందిన దూడలకు టీకాలు వేస్తున్నాము.

ప్రశ్న : కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : పశువులకు పశుగ్రాసం సరఫరా చేయుటకు ఫాడర్ సెక్యూరిటీ పాలసి కింద చంద్రన్న పశుగ్రాస క్షేత్రాలు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పశుగ్రాస పెంపకాలు, సబ్సిడీ పథకాల సరఫరా వంటి చర్యలు తీసుకుంటున్నాము.

వైభవంగా శ్రీకృష్ణరుక్మిణీ కల్యాణం

బద్వేలు టౌన్ : పట్టణంలోని తెలుగుగంగ కాలనీ, అనంతగిరి క్షేత్రంలో శ్రీ కృష్ణగీతా మందిరంలో బుధవారం శ్రీకృష్ణా రుక్మిణీల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజామునుంచే అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణరుక్మిణీల కల్యాణాన్ని వేదమంత్రాల సాక్షిగా పచ్చటి తోరణాల మధ్య, మంగళవాయిద్యాల మధ్య వేలాది మంది తిలకిస్తుండగా వేదపండితులు శ్రీకృష్ణ రుక్మిణీల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శ్రీకృష్ణ, రుక్మిణీల కల్యాణాన్ని భక్తులకు వివరించారు. ఆలయ కమిటీవారు తీర్థప్రసాదు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణరుక్మిణీలను అనంతగిరి క్షేత్రం నుంచి పట్టణం నాలుగువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో ప్రజలు స్వామివారికి కాయాకర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.



గ్రామోత్సవంలోశ్రీకృష్ణ రుక్మిణీలు

నీరు-చెట్టుతో రైతులకు లాభాలు

బి.కోడూరు : నీరు - చెట్టు పథకం కింద చేపడుతున్న పనులతో భూగర్భజలాలు తిరిగి వ్యవసాయబోర్లలో నీరు వస్తాయని, దీంతో రైతులకు లాభసాటిగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆనుమోరిపల్లె గ్రామానికి వచ్చినఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోనే బి.కోడూరు మండలానికే అధిక ప్రాధాన్యంనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అలాగే మండలంలో పెన్షన్లు, ఎన్టీఆర్ గృహాలు మంజూరుకు కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు వీరరాఘవరెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవో 64ను వ్యతిరేకిస్తూ విద్యార్థుల ఆందోళనలు



ఆందోళన చేస్తున్న ఎస్‌బీవీఆర్ అగ్రికల్చర్ విద్యార్థులు

బద్వేలు : ఐసిఆర్ గుర్తింపు ఉన్నా, కాలేజీలను, ఐసీఆర్ గుర్తింపు లేని కాలేజీలను కలిపి అందరూ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులేనని ప్రభుత్వం జారీచేసిన జీవో 64ను వ్యతిరేకిస్తూ బుధవారం ఎస్‌బీవీఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం జీవో 64ను నిలిపివేస్తూ, ఏపీలో స్వయంగా కమిటీ ఏర్పాటు చేయడం సబబు కాదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐసీఆర్ గుర్తింపు ఉండటం వలన నాణ్యమైన చదువు లభ్యమవుతుందని, లక్షలరూపాయలు ఫీజులు చెల్లించి చదువుతున్నామని, ఇలా జీవోలు తేవడం సబబు కాదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వతీరుకు నిరసనగా విద్యార్థులు తరగతులను బహిష్కరించి మిడిసెమిస్టార్ ఎగ్జామ్‌ను బైకాట్ చేసినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. గురువారం గుంటూరులో జరిగే వ్యవసాయసీట్ల భర్తీని అడ్డుకుంటామని అగ్రికల్చరల్ విద్యార్థులు శివ, రఫి, శశాంక్ తదితరులు పేర్కొన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలి

కలసపాడు : సీతారామ ఎత్తి పోతల పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. మండల కేంద్రమైన కలసపాడుకు ఆనుకొని ఉన్న సగిలేరు నదిపై సీతారామ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ పథకం ద్వారా కలసపాడు, సిద్ధమూర్తిపల్లె గ్రామాల్లో ఉన్న 125 ఎకరాల భూమికి సాగునీరు అందేది. గత కొన్ని సంవత్సరాలుగా మోటారు చెడిపోవడంతో ఎత్తిపోతల పథకం మూతపడింది. అంతేగాకుండా సగిలేరులో నీరుకూడా గతంలోమాదిరి ప్రవహించడంలేదు. దాంతో ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు అటకెక్కింది. అంతేగాకుండా, ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మోటారు విద్యుత్తువైర్లు, స్టార్టర్లు లేవని ఆయుకట్టు దారులు తెలుపుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరిస్తే 125 ఎకరాల ఆయుకట్టుదారులు వ్యవసాయాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. సంబంధిత అధికారులు తక్షణం ఎత్తిపోతలపథకాన్ని పునరుద్ధరించాలని ఆయుకట్టు దారులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం

నేడు కుంభాభిషేక శాంతి కల్యాణమహోత్సవం

బి.కోడూరు : మండలంలోని పెద్దుళ్లపల్లె గ్రామంలో పురాతనంగా వెలసిఉన్న రామాలయ జీర్ణోద్దరణచేసి శిఖరమును నూతనముగా నిర్మించడం జరిగింది, గురువారం శిఖరకలశ ప్రతిష్ఠ కుంభాభిషేక శాంతి కల్యాణమహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం గణపతిపూజ, అభిషేకములు, 9గంటలకు శిఖరకలశప్రతిష్ఠ, 11గంటలకు శాంతి కల్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

నిరవధిక సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

ముద్దనూరు: మండల తపాలా శాఖ పరిధిలో పనిచేస్తున్న గ్రామీణ డాగ్ సేవక్‌లు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఏఐజీడీఎస్‌యు యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపట్టారు.డాగ్ సేవక్‌ల సమస్యలపై జీడీయస్ కమిటీ రిపోర్టు వెలువడినంత త్వరగా అమలు చేస్తామన్నారని, ఇప్పటి వరకు చలనం లేనందున సమ్మె చేపట్టడం జరుగుతున్నాదని డాగ్ సేవక్‌లు అన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడి తపాలా అక్కడే ఆగిపోయింది.

హలో.. ఆంధ్రజ్యోతి

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్ - 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం - 9440941345

సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	జయజనకి నాయక
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	నేనే రాజు నేనే మంత్రి

ఎకరాకు రూ. 20వేలు ఇవ్వాలి

● సీపీఐ కార్యవర్గ సభ్యుడు

కొండాపురం : రైతులకు ఎకరాకు రూ. 20 వేలు పంట నష్టం చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓబులేసు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కడప జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయని ఆయన తెలిపారు. రైతు సంఘం నాయకులతో కలిసి మండలంలోని ఎండిపోయిన పంటలను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపాతం జిల్లాలో అట్టడుగున ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ లో పూర్తిగా వర్షాలు పడనందున పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రత్యామ్నయంగా ప్రభుత్వం ఆదుకొని రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా వచ్చే రబీ సీజన్ కు విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. శ్రీశైలంలో నీటిమట్టం పూర్తిగా అడుగంటిపోయి నా ప్రభుత్వం ప్రత్యామ్నయాలను వెతకకుండా మీనమేషాలు లెక్కవేస్తోందన్నారు. దీంతో రిజర్వాయర్‌లలో పూర్తిగా నీరు అడుగంటిపోయి రైతులు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రయ్య మాట్లాడుతూ 60సంవత్సరాలు నిండిన రైతులకు రూ. 10వేలు పింఛన్ను చెల్లించాలన్నారు. ప్రస్తుతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని వారికి ప్రభుత్వంప్రత్యామ్నయ ఏర్పాట్లను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గండికోట ప్రాజెక్టుకు కమ్యూనిష్టు యోధుడు ఈశ్వర్‌రెడ్డి పేరుపెట్టారని, ఆయన విగ్రహాన్ని గండికోట ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస పరిహారంలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతపురం గ్రామంలో ఎండిపోయిన పంటలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తదితరులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



అనంతపురం గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు

రెండవ రోజు కొనసాగిన
వాల్ ఆఫ్ హ్యుమనిటి

ఎర్రగుంట్ల: పరోపకారం కోసం ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించాలని, ఇతరులకు సహకారం అందించాలని వాల్ ఆఫ్ హ్యూమనిటి సభ్యులు మల్లునాగార్జున రెడ్డి తదితరులు కోరారు. ఇంట్లో తమ వద్ద వృధాగా ఉన్న వస్తువులు, సామగ్రి తదితరాలను సేకరించి అవి అవసరం ఉన్న వారికి ఇచ్చేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రగుంట్లకు చెందిన మల్లునాగార్జునరెడ్డి, మిత్రులు బుధవారం కూడా బస్టాండులో వస్తుసేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిషనర్ విజయసింహారెడ్డి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు రెండువేల మందికి సరిపడే బటలు, పుస్తకాలు, మందులు, ఇతర వస్తువులను ఇక్కడి కార్యక్రమంలో దాతలు ఇచ్చినట్లు నిర్వాహకులు నారార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిష్,శివప్రసాద్‌రెడ్డి,రామాంజనేయరెడ్డి,దివాకర్‌రెడ్డి, మల్లుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇలాగైతే ఎలా.. ఎప్పుడొచ్చినా ఇంతేనా..?

● అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్యపై కమిషనర్ అసహనం


అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల కొట్టంబడిలో ఏర్పాటు చేసిన మోడల్ ప్రీ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో నగర పంచాయతీ కమిషనర్ విజయసింహారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఆ పాఠశాలను తనిఖీ చేశారు. నర్సరీలో 19, ఎల్‌కేజీ 15, యూకేజీ 15 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా నర్సరీలో ఇద్దరు, యూకేజీలో ఎనిమిది మంది ఉన్నారు. దీంతో కమిషనర్ కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేశారు. 'ఎప్పుడొచ్చినా ఇం తేనా... విద్యార్థులేరి... అంగన్వాడీ కార్యకర్తలు ఎక్కడ అని ప్రశ్నించారు.' ఇద్దరు సెలవులో ఉన్నట్లు అక్కడున్న ఆయాలు తెలిపారు. నర్సరీలో 19మంది చిన్నారులున్నట్లు రికార్డుల్లో తెలిపారు. ఇక్కడ ఇద్దరే ఉన్నారు మిగతావారు ఎక్కడని ప్రశ్నించారు. అన్నం తిని ఇంటికెళ్లారని కార్యకర్త రమాదేవి సమాధానం చెప్పగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇక నేనేమీ చేయలేను.. కలెక్టర్‌కు, పీడీకి నివేదిక పంపుతా' అన్నారు. పుస్తకాల పంపిణీకోసం విద్యార్థుల, తల్లిదండ్రుల ఆధార్‌కార్డుల వివరాలను ఇవ్వాలని కోరినా ఇప్పటికి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. విద్యార్థుల్లేకుండా పుస్తకాలు ఎలా పంపిణీచేయాలన్నా రు. పూర్తిగా విద్యార్థులు ఎప్పుడుంటారన్నా రు. సూపర్‌వైజర్లు, సీడీపీవో పర్యవేక్షణ లేద ని విమర్శించారు. గతంలో మాదిరిగా పరిస్థితులు లేవని, మారాలని సూచించారు. ఈవిషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.


నిద్రిస్తున్న చిన్నారులు

వారంలో ఒకరోజు డ్రైడే పాటించండి


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ కవిత

కొండాపురం : ఏఎన్ఎంలు వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని మండల వైద్యాధికారిణి కవిత అన్నారు. బెడుదూరు పీహెచ్‌సీలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 98 మందికి వైద్యపరీక్షలు, 16 మందికి రక్తపరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ నివారణకు, నీటి నిల్వలు శుభ్రం చేసుకోవడానికి వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలన్నారు. దోమల నివారణకు రాత్రిపూట వేపాకు పొగవేయాలని, దోమతెరలు వాడాలని ఆమె సూచించారు. గ్రామ సర్పంచు పెద్దక్క, ఎంపీహెచ్ఓ బాలనరసింహులు, భారతి, రామలక్షుమ్మ పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

ముద్దనూరు: నల్లబల్లె గ్రామ భక్తుల సమక్షంలో తిరుమలేసుని వద్దకు బుధవారం సైకిల్ యాత్ర భక్త బృందం బయలుదేరింది. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నుంచి ఈ సైకిల్ యాత్ర బయలు దేరింది. దాదాపు 50 మంది భక్త బృందం యాత్రలో పాల్గొంది. 2003 సంవత్సరం నుంచి, ప్రతి ఏటా శ్రావణమాసంలో సైకిల్ యాత్ర నిర్వహిస్తారు. ఇప్పటికి 15 సంవత్సరాలు అయ్యిందని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు సుఖసంతోషాలు కలుగజేయాలని తిరుమలేసుని వద్దకు వెళ్లి కోరుకుంటామని వారు తెలిపారు.


సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

నేషనల్ మజ్దూర్ యూనియన్ వర్ధిల్లాలి


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న ఎన్ఎంయూ కార్మికులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణంలో బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులు యూనియన్ వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఎన్ఎంయూ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయినందున గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ కడప రీజినల్ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎంయూ 1967 ఆగస్టులో రాజీవ్ రత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పి.రామమోహన్‌రావు, కార్మిక సంక్షేమం కోసం సంస్థ పరిరక్షణకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా స్థాపించారన్నారు. కార్మికుల శ్రేయస్సుకోసం యూనియన్ పోరాటం చేస్తోందన్నారు. ఎన్ఎంయూ కార్మికులు వల్లి, శేషన్న, బ్రహ్మం, దన్నవాడ రాజు, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

పునరావాసం రవాణా ఖర్చులు చెల్లించడంలో జాప్యం

కొండాపురం : తొమ్మిది నెలలుగా గండికోట పునరావాసం కాలనీలకు సామాన్లు తరలించడానికి ఏర్పాటుచేసిన రవాణా ఖర్చులను చెల్లించలేదని వాహన యజమానులు ఆందోళన చెందుతున్నారు. గత డిశంబర్‌లో గండికోట ప్రాజెక్టు నుంచి గ్రామాల్లోకి నీరు ఎక్కువగా వచ్చినప్పుడు గ్రామాల్లోని వారిని తక్షణమే పునరావాస కాలనీలకు తరలించేందుకు అధికారులు ట్రాక్టర్లు, వాహనాలను బాడుగకు పిలిపించారు. వాటికి బాడుగ చెల్లిస్తామని చెప్పి గ్రామంలో సామాన్లను పునరావాస కేంద్రాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఇప్పటికి 9 నెలలు కావస్తున్నా తమకు బిల్లులు చెల్లించలేదని వాహన యజమానులు వాపోతున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


సామగ్రి తరలిస్తున్న దృశ్యం (ఫైల్)

మాపై ఒత్తిడి తెస్తున్నారు

గ్రామ పెద్దగా అధికారులు ట్రాక్టర్లను పిలవమంటే పిలిపించాం. 9 నెలలు కావస్తున్నా ఇంత వరకు వారికి బాడుగలు చెల్లించలేదు. అధికారులు పట్టించుకోలేదు.

-రామలింగేశ్వర్‌రెడ్డి, సర్పంచు, చౌటిపల్లె

సారూ... గండికోట పరిహారం ఇప్పించండి

కలెక్టర్‌ను కలిసిన ఏకలవ్యనగర్ గిరిజనులు

కడప, వినాయకనగర్ : గండికోట ప్రాజెక్టు కింద ముంపునకు గురైన కొండాపురం మండలం ఓబన్నపేట ఏకలవ్యనగర్ ఎస్టీ కాలనీకి చెందిన దాదాపు 22 కుటుంబాలు తమకు ముంపు పరిహారం ఇప్పించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ బాబూరావునాయుడును కలిసి విజ్ఞప్తి చేశారు. ముంపునకు గురైన గ్రామాలన్నింటికీ అధికారులు పరిహారం మంజూరు చేశారని, తమకు మాత్రమే ముంపు పరిహారం మంజూరు చేయకుండా కొండాపురం తహసీల్దార్ కార్యాలయం, జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు ముంపు పరిహారం 18ఏళ్లు దాటిన పిల్లలకు పునరావాస సహాయం అందించాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి జమ్మలమడుగు ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి తక్షణం ఏకలవ్య నగర్ ఎరుకల కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

గవర్నమెంట్ కాలేజీ వద్ద వున్న

బ్రాందీషాపులను తొలగించండి

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు



డీసీకి వినతిపత్రం ఇస్తున్న దొడ్డపనేని రాజానాయుడు

కడప, క్రైం : విద్యార్థులకు అసౌకర్యంగా వున్న రాజంపేట గవర్నమెంట్ కాలేజీ దగ్గర వున్న బ్రాందీషాపులను మార్చాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్యమురళికి టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తొలగిస్తే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా వుంటారన్నారు. దాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో టీఎన్ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, పోల్ శివకుమార్, మనీష్‌రెడ్డి, సూర్య, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

దాతల సాయంతో రిమ్స్ రోగులకు ఇక చల్లని నీరు

పీజీ వైద్యులు ఇన్వర్టర్ల వితరణ ● దాతల దాతృత్వంతో రిమ్స్ అభివృద్ధికి కృషి - సూపరింటెండెంట్





ఇన్వర్టర్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ గిరిధర్, నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, జడ్జి

కడప, రిమ్స్ : దాతల దాతృత్వంతో రిమ్స్‌ను మరింత అభివృద్ధి చెసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని రిమ్స్ సూపరింటెండెంట్ గిరిధర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతోనే కాకుండా సమాజ సేవలో భాగంగా దాతలు చేసే సాయంతోను రిమ్స్ రోగులకు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల సహకారంతోనే ఈ సేవలు చేయగలుగుతున్నట్లు తెలిపారు.

నీటి శుద్ధియంత్రం ప్రారంభం

రోగులకు మంచినీటి సదుపాయం కోసం కలెక్టర్ కోరగా రాజువేగేశ్న ఫౌండేషన్ 'ఇండియా' వారు 6లక్షల70వేలు విలువ చేసే నీటిశుద్ధి యంత్రం, ఫ్రిజర్లను రిమ్స్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ ఆనందరాజులు పేర్కొన్నారు. ఆర్వో ప్లాంటు ద్వారా వచ్చే నీటిని రిమ్స్ ఐపీ విభాగంలోని జలమందిర్‌కు అనుసంధానం చేశారు. ఈ యంత్రం గంటకు వెయ్యి లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం వున్నట్లు పేర్కొన్నారు.

పీజీ వైద్యులు ఇన్వర్టర్ల వితరణ

శస్త్రచికిత్స విభాగంలో మైనర్ ఓటీలో సీనియర్ రెసిడెంట్ వైద్యులు యువరాజ్, దినేష్, చంద్రశేఖర్‌రెడ్డి, సామశేఖర్, దినకర్, గోపీక్రిష్ణ సుమారు రూ.80వేలు విలువ చేసే 5.కేవీ ఇన్వర్టర్లను వితరణ చేశారు. అలాగే మైనర్ ఓటీలో పీజీ వైద్యులు సుబ్రహ్మణ్యం, రెడ్డిప్రసాద్, సురేష్‌బాబు ఇచ్చిన 2కేవీ ఇన్వర్టర్లను రిమ్స్‌కు అందించారు. ఈ ఇన్వర్టర్‌ను సూపరింటెండెంట్ గిరిధర్ ప్రారంభించారు. శాస్త్ర చికిత్సల నిర్వహణ సమయాల్లో విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు జరగకుండా ఈ ఇన్వర్టర్లు ఉపయోగపడతాయన్నారు.

మురుగుకాలువలో పూడికలు తీసివేత

.కడప, రవీంద్రనగర్ : నగరంలో మురళి థియేటర్ ఎదురుగా మురుగుకాలువ పూడిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. కాలువ పూడిపోవడంతో మురుగుకుంటలా తయారైంది. ఈ సమస్యపై ఈ నెల 14న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. సమస్యను తెలుసుకున్న కార్పొరేటర్ విజయలక్ష్మి స్పందించి కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డితో చర్చించారు. స్థానికులు, పాదాచారులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆంధ్రజ్యోతి కథనాన్ని చూపించారు. కమిషనర్ స్పందించి కాలువలో పూడికలు తీయాలని ఆదేశించడంతో అధికారులు బుధవారం పూడికలు తీసే కార్యక్రమం చేపట్టారు. ప్రధాన కాలువలోకి మురుగునీరు పోయేలా పనులు నిర్వహిస్తున్నారు. స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మురళి థియేటర్ వద్ద పూడిక తీసిన దృశ్యం

అన్ని మతాల గ్రంథాల సారాంశం ఒక్కటే

కడప డీఎస్పీ మాసుమ్‌బాష

కడప, క్రైం : అన్ని మతాల గ్రంథాల సారాంశం ఒక్కటేనని ఒకరికొకరు ప్రేమ, అనురాగంతో వుండాలని కడప డీఎస్పీ మాసుమ్‌బాష అన్నారు. బక్రీదు, వినాయక చవితి పండుగ సందర్భంగా వివిధ మతపెద్దలతో బుధవారం నగరంలోని శివసాయి ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎవరి మనోభావాలు కించపరచకుండా శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. జిల్లా మతసామరస్యానికి ప్రతీక అని, దేవునికడప, అమీన్ పీర్‌దర్గా, సీఎస్ఐ చర్చిలకు ప్రతి ఒక్కరూ వెళ్లడం సంతోషకరమన్నారు. వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటుచేసుకునేవారు ఇబ్బందులు కలిగించకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్య వుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రజల సహకారంతో నగరంలో శాంతిభద్రతలు పరిరక్షిస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు టీవీ సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణ, ఎస్ఐలు రాజరాజేశ్వరరెడ్డి, హుసేన్ , రుషేంద్రబాబు, యోగేంద్ర, మతపెద్దలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న డీఎస్పీ షేక్ మాసుమ్‌బాష, సీఐ సత్యనారాయణ

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

ముద్దనూరు: నల్లబల్లె గ్రామ భక్తుల సమక్ష్యంలో తిరుమలేసుని వద్దకు బుధవారం సైకిల్ యాత్ర భక్త బృందం భయలుదేరింది. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నుంచి ఈ సైకిల్ యాత్ర భయలు దేరింది. దాదాపు 50 మంది భక్త బృందం యాత్రలో పాల్గొంది. 2003 సంవత్సరం నుంచి, ప్రతి ఏటా శ్రావణమాసంలో సైకిల్ యాత్ర నిర్వహిస్తారు. ఇప్పటికి 15 సంవత్సరాలు అయ్యిందని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు సుఖసంతోషాలు కలుగజేయాలని తిరుమలేసుని వద్దకు వెళ్లి కోరుకుంటామని వారు తెలిపారు.

పునరావాసం రవాణా ఖర్చులు చెల్లించడంలో జాప్యం

కొండాపురం : తొమ్మిది నెలలుగా గండికోట పునరావాసం కాలనీలకు సామాన్లు తరలించడానికి ఏర్పాటుచేసిన రవాణా ఖర్చులను చెల్లించలేదని వాహన యజమానులు ఆందోళన చెందుతున్నారు. గత డిశంబర్‌లో గండికోట ప్రాజెక్టు నుంచి గ్రామాల్లోకి నీరు ఎక్కువగా వచ్చినప్పుడు గ్రామాల్లోని వారిని తక్షణమే పునరావాస కాలనీలకు తరలించేందుకు అధికారులు ట్రాక్టర్లు, వాహనాలను బాడుగకు పిలిపించారు. వాటికి బాడుగ చెల్లిస్తామని చెప్పి గ్రామంలో సామాన్లను పునరావాస కేంద్రాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఇప్పటికి 9 నెలలు కావస్తున్నా తమకు బిల్లులు చెల్లించలేదని వాహన యజమానులు వాపోతున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



సామగ్రి తరలిస్తున్న దృశ్యం (ఫైల్)

మాపై ఒత్తిడి తెస్తున్నారు

గ్రామ పెద్దగా అధికారులు ట్రాక్టర్లను పిలవమంటే పిలిపించాం. 9 నెలలు కావస్తున్నా ఇంత వరకు వారికి బాడుగలు చెల్లించలేదు. అధికారులు పట్టించుకోలేదు.

-రామలింగేశ్వర్‌రెడ్డి, సర్పంచు, చౌటిపల్లె

'విద్యుత్ కార్మికులను సంస్థలో విలీనం చేసుకోవాలి'

వేంపల్లె: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్యంగా తమ సమస్యలను సాధించుకునేందుకు సమ్మె నోటీసు ఇచ్చేందుకు విజయవాడకు కార్మికులు తరలివెళ్లారు. వేంపల్లె విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో చక్రాయపేట, వేముల, వేంపల్లె మండలాల నుంచి కార్మికులు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. విలీన ప్రక్రియ చేసే వరకు కార్మికుల ఉద్యమం కొనసాగిస్తామని సీనియర్ నాయకులు మల్లికార్జున, రామయ్య, నరసింహారావులు పేర్కొన్నారు.

మెస్‌లో భోజనం సక్రమంగా లేదు

ట్రిపుల్ఐటి విద్యార్థుల నిరసన ● మెస్ నిర్వాహకులకు రూ.50వేలు జరిమానా




వేంపల్లె : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో తరచూ విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. మెస్‌ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భోజనం సక్రమంగా పెట్టడం లేదని, నాణ్యత పాటించడం లేదని, అరకొర భోజనం పెడుతున్నారని విద్యార్థులు పలుమార్లు ఆందోళనకు దిగిన సందర్భాలున్నాయి. మంగళవారం రాత్రి ఫైన్ ఆధ్వర్యంలో నడుస్తున్న 7వ మెస్‌లో భోజనం తక్కువగానూ, సక్రమంగా పెట్టడం లేదంటూ విద్యార్థులు రోడ్డెక్కారు. డైరెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సుమారు 8 నుంచి 10 గంటల వరకు విద్యార్థులు రోడ్డుపైనే బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో డైరెక్టర్ భగవన్నారాయణ, ఏఓ అమరేంద్రకుమార్ సంద్రలు విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆందోళన విరమించాలని నచ్చజెప్పారు. మెస్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పూర్తి విచారణ జరిపి ఫైన్ క్యాటరింగ్ నడుస్తున్న 7వ నెంబర్ మెస్‌కు రూ.50 వేలు జరిమానా విధించినట్లు సంద్ర తెలిపారు. ఈ సంఘటన మరువక ముందే మళ్లీ పీయూసీ చదువుతున్న విద్యార్థుల మెస్‌లో భోజనం తక్కువ రావడంతో అధికారులు మళ్లీ నిర్వాహకులను హెచ్చరించి విద్యార్థులకు సర్దిచెప్పి భోజనం పెట్టించారు. ఇలాంటి ఘటనలు ట్రిపుల్ ఐటిలో సర్వసాధారణంగా మారిపోయాయనే వాదన వినిపిస్తోంది. దీనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

కొత్త మెస్‌ల ఏర్పాటుకు టెండర్లు

రాజీవ్ గాంధీ టెక్నాలజీ నాలెడ్జ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ఐటిల్లో మెస్‌ల నిర్వహణకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాత్కాలికంగా మెస్‌లను నిర్వహిస్తున్నారు. దీనిపై గతం నుంచి విమర్శలు వస్తుండడంతో కొత్తగా 10 మెస్‌లను ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలవాలని చర్యలు చేపట్టారు. దీనిపై గతంలో కోర్టు సమస్య రావడంతో పెండింగ్‌లో ఉంచారు. కానీ ప్రస్తుతం కోర్టు నుంచి మెస్ టెండర్లు నిర్వహించుకోవాలని ట్రిపుల్ఐటిలకు సూచించారు. దీనిపై తాజాగా మెస్‌లపై విద్యార్థులు ఆందోళనకు దిగడంతో ఈ విషయంపై డైరెక్టర్ భగవన్నారాయణ, ఏఓ అమరేంద్రకుమార్‌లు వైస్ చాన్సలర్ రామచంద్రరాజుతో చర్చించినట్లు తెలిసింది. కొత్తగా 10 మెస్‌ల ఏర్పాటుకు టెండర్లు త్వరలోనే పిలవాలని నిర్ణయం తీసుకున్నట్లు ట్రిపుల్ఐటి వర్గాలు తెలిపాయి.

బోగస్ పాసుపుస్తకాలను ఏరివేస్తాం

● నారాయణ, వీఆర్వో



వేముల: మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో బోగస్ పాసు పుస్తకాలు ఉంటే వాటిని ఏరివేస్తామని వీఆర్వో నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్ర: ప్రస్తుతం ఏఏ గ్రామానికి విధులు నిర్వహిస్తున్నారు ?
జ: వి.కొత్తపల్లె గ్రామంలో వీఆర్ఓగా పనిచేస్తున్నాను.
ప్ర: వి.కొత్తపల్లె గ్రామ భూ విస్తీర్ణం ఎంత ?
జ: భూ విస్తీర్ణం 2493.70 ఎకరాలు ఉంది.
ప్ర: ఆ గ్రామంలో ఎన్ని పట్టాదారు పాసు పుస్తకాలున్నాయి ?
జ: దాదాపు 750 పట్టాదారు పుస్తకాలున్నాయి.
ప్ర: బోగస్ పాసుపుస్తకాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?
జ: ఇంత వరకు నా దృష్టికి రాలేదు. ఒకవేళ వస్తే సర్వేయర్‌ను పిలుచుకెళ్లి కొలతలు వేసి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తాం.
ప్ర: ప్రభుత్వ ఆస్తులను ఎలా కాపాడుతారు ?
జ: అప్పుడప్పుడు వాటి సంరక్షణ మేము చూసుకుంటున్నాం. ఏదైనా అన్యాయం అనిపిస్తే తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.
ప్ర: వీఆర్ఏలు అందుబాటులో ఉంటున్నారా ?
జ: అందుబాటులో ఉంటున్నారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే

వేముల: విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని ఎంఈఓ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్లో ఎక్కువగా పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి విలువలతో కూడిన విద్యనభ్యసించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, అది ఉపాధ్యాయుల నుంచే రావాలని కోరారు. అంతేకాకుండా మీరు కూడా సమయపాలన పాటించి, విద్యార్థుల చదువుపై దృష్టి సారించేలా వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలల సాధనకు కష్టపడి చదవండి

● శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

వేంపల్లె: పిల్లలు చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులు కనే కలలను నిజం చేయాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. కష్టపడి, పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. వేంపల్లెలోని దేవి జూనియర్ కళాశాలలో బుధవారం సీనియర్లు జూనియర్లను ఆహ్వానించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్‌రెడ్డి మాట్లాడారు. ఇంటర్ చదివే విద్యార్థులు చదువుపైనే ఏకాగ్రత చూపాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు. అనంతరం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, శివలింగారెడ్డి, రామచంద్ర, మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలస్వామిరెడ్డి, టీడీపీ నాయకులు షబ్బీర్, ఈఓ నాగభూషణంరెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ డాక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖండాంతరాలు దాటి స్నేహితురాలి పెళ్లికి విదేశీ యువతి


వివాహ వేడుకల్లో పాల్గొన్న లండన్‌కు చెందిన యాండీ

వేంపల్లె: ఖండాంతరాలు దాటి స్నేహితురాలి పెళ్లికి విదేశీ వనిత హాజరైంది. వివరాల్లోకెళ్తే... లండన్ లో నివసిస్తున్న ఆంటోనియా (యాండీ), ఇండియాలోని వేంపల్లెలో ఉంటున్న సాయిరజితరెడ్డిలు స్నేహితులయ్యారు. ఎంఎస్ చదివేందుకు రెండేళ్ల క్రితం వేంపల్లె ఎంపీపీ కుమార్తె సాయిరజిత రెడ్డి లండన్ లోని స్వాంజ్ యూనివర్సిటీలో చేరింది. ఆ సమయంలో లండన్ కు చెందిన యాండీ అక్కడే చదువుకుంటూ స్నేహితులయ్యారు. వేంపల్లెలో బుధవారం జరిగిన వివాహానికి లండన్ లో ఉన్న స్నేహితురాలికి ముందుగా ఫోన్ లో పిలువగా రెండురోజుల ముందే వేంపల్లెకు చేరుకుంది. భారత సంప్రదాయం ప్రకారం తెలుగింటి ఆడపడుచులా చీరకట్టుకొని స్నేహితురాలి వివాహ వేడుకలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

లింగాల: లింగాల పోలీస్‌స్టేషన్ లో గురువారం ద్విచక్ర వాహనాలు వేలం వేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ కేసులకు సంబంధించి ఆరు వాహనాలు సీజ్ చేశామన్నారు. వీటిని బుధవారం ఒక్కొక్కటిగా వేలం వేస్తామని, వేలంలో పాల్గొనదలచిన వారు 10 గంటలకు లింగాల స్టేషన్ కు రావాలని తెలిపారు.


తాగునీటి పథకాలకు రూ.750 కోట్లతో ప్రతిపాదనలు


పార్నపల్లె వద్దనున్న మంచినీటి పథకాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ సంజీవరావు

లింగాల: జిల్లాలో తాగునీటి పథకాల కోసం రూ.750 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరావు తెలిపారు. బుధవారం ఆయన చిత్రావతి వద్దనున్న మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గానికి సరఫరా చేస్తున్న చిత్రావతి డ్యాంలో నీరు పూర్తిగా అడుగంటిపోయింది. ఇక్కడ మోటర్లకు సరిపడా నీరు అందడం లేదని, అందుకే తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయన్నారు. మరో నాలుగైదు రోజుల్లో మోటర్ల అడుగు భాగాన ఉన్న మట్టిని తొలగించే కార్యక్రమం చేపడుతామన్నారు. అనంతరం ఆయన తాతిరెడ్డిపల్లె గ్రామానికి పైప్‌లైన్ రహదారిని పరిశీలించారు. ఇక్కడ కూడా త్వరగా పైప్‌లైన్ పూర్తిచేసి గ్రామానికి తాగునీరందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలి : ఎంవీఐ

పులివెందుల టౌన్: ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎంవీఐ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీఏ కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్లకు లైసెన్స్ మేళా నిర్వహించారు. ఈ లైసెన్స్ మేళా డీటీసీ ఆదేశాల మేరకే నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఇందులో 123 మంది ఆటో రిక్షా డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అంతేకాకుండా ప్రతి వాహనానికి రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రికార్డులు లేని ఆటోలను గుర్తిస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు ఎంవీఐ ప్రసాద్‌కు పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో రిక్షా డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ అందించిన ఎంవీఐ ప్రసాద్

పేదల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి

పులివెందుల టౌన్: పేదల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం బీసీ సెల్ అధ్యక్షుడు కొమ్మెర హరినాథ్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు మునెయ్య, పెంచలయ్యలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా వలన కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రన్న బీమా కుటుంబానికి దీమా అని పేర్కొన్నారు.

రెండు లారీలు ఢీ - డ్రైవరు గాయాలు

చాపాడు: మండలంలోని కుందూ బ్రిడ్జి తూర్పు వైపున జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఏపి.04.యు.9379, ఎపి.04.పి.డబ్ల్యూ.1266 అనే నంబర్లుగల రెండు లారీలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఆదినారాయణ అనే డ్రైవరుకు గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ప్రొద్దుటూరు నుంచి మైదుకూరు నుంచి వస్తున్న ఈ లారీలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు.

ఆదినారాయణను చికిత్స కోసం ప్రొద్దుటూరులోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వారు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

రైతులను నట్టేట ముంచిన నకిలీ బెండ విత్తనాలు

చాపాడు : నకిలీ బెండ విత్తనాలు రైతులను నట్టేట ముంచాయి. దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలను ఇచ్చి తనను మోసం చేశారని చాపాడు గ్రామానికి చెందిన నూర్ మహ్మద్‌గారి యూసుఫ్, రసూల్ అనే రైతులు తెలిపారు. ప్రొద్దుటూరులోని మైదుకూరు రోడ్డులో ఉన్న వెంగల్‌రెడ్డిపేటలోనూ, మైదుకూరులోని బద్వేలు రోడ్డులో ఉన్న విత్తనం విక్రయించే దుకాణాల్లో బెండ విత్తనాలు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. బెండ విత్తనాలు రాశి రకానికి చెందిన కేజీ రూ. 2,100 చొప్పున కొనుగోలు చేసి రెండు ఎకరాల్లో పైరు సాగు చేసినట్లు చెప్పారు. రెండు నెలల క్రితం విత్తనాలు భూమిలో నాటగా ఇప్పటికి కేవలం రెండు అడుగులు ఎత్తు మాత్రమే పెరిగాయన్నారు. మొక్కల పెరుగుదల సరిగా లేదని వారు వివరించారు. దీంతో బెండకాయల దిగుబడి ఎకరాకు నాలుగు మూటెలు మాత్రమే అయ్యాయన్నారు. మంచి రకం విత్తనాలు అయితే పది మూటెలు అవుతాయన్నారు. ఇప్పటికి పది కోతలు కోసినప్పటికి ఒక్క రూపాయి ఆదాయం మిగలలేదన్నారు. దిగుబడి చాలా తక్కువగా వస్తున్నదని, దీనికితోడు బెండకాయలు తెల్లగా ఉన్నాయన్నారు. వీటికి మార్కెట్‌లో గిరాకీ తక్కువగా ఉంటుందన్నారు. బెండ చెట్లు పెరుగుదల రోజు రోజుకు క్షీనిస్తున్నాయి. ఎకరా సాగు చేసేందుకు ఇప్పటికి సుమారు రూ.25 వేలు ఖర్చు అయిందన్నారు.

ఈ బెండ చెట్లకు వైరస్ కూడా సో కిందన్నారు. పలురకాల పురుగు మందులు వాడినప్పటికి ఫలితం లేదని వివరించారు. కాపు సరిగా కాయకపోవడంతో తాము చా లా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ నకిలీ విత్తనాల పై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


పెరుగుదల లేని బెడ చెట్లు

● నకిలీ విత్తనాలే కారణం



ప్రొద్దుటూరు పట్టణంలో నకిలీ బెండ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయాను. విత్తన దుకాణాల యజమానులు మంచి మాటలు చెప్పి తమను మోసం చేశారు. ఎకరాకు సుమారు రూ.20 వేలకు పైగా ఖర్చు అయింది. ఒక ఎకరాలో పది మూటెలు బెండకాయలు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం నాలుగు మూటెలు వచ్చాయి. ప్రభుత్వ అధికారులు నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలి.

- యూసుఫ్, రైతు, చాపాడు గ్రామం

ఇంటిస్థలాలకు దరఖాస్తు చేసుకోండి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని ఇంటి స్థలంలేని నిరుపేదలందరూ ఇంటిస్థలాలకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని తహసీల్దార్ దామోదర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలు తమ రేషన్ , ఆధార్ జిరాక్స్ కాపీలతోపాటు దరఖాస్తు ఫారాన్ని నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో కానీ, వీఆర్వోకు గానీ అందజేయాలని తహసీల్దార్ దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు.

సబ్సిడీ రుణాలకు రేపు ఇంటర్వ్యూలు

మైదుకూరు రూరల్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, కాపు మరియు మైనారిటీ కార్పొరేషన్లకు సంభందించి శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ ఆవరణలోని స్త్రీ శక్తి భవనం నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని మెప్మా అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరవుతున్న వారందరు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పక తీసుకొని రావలెనని తెలిపారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని చెంచయ్యగారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీఅయిన గణిత ఉపాధ్యాయుడు సూర్యనారాయణరెడ్డి మరియు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడు ఎర్రనాగు పెంచలయ్యను బుధవారం పాఠశాలలో ఉధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెంచలయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల తరువాత గురువే వారి అభివృద్ధిని కోరుకునే మొదటి వ్యక్తిఅని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలన్నదే ఉపాధ్యాయుడి యొక్క లక్ష్యమని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రవికేశవరావు, తుపాకుల శ్రీనివాసులు, ఎమ్మార్‌కే మూర్తిలు మాట్లాడుతూ పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్నందుకు చాలా బాదాకరంగా ఉందన్నారు.

అలాగే 24 సంవత్సరాలుగా పెంచలయ్య, ఎమ్మార్పీ, ఎంఎల్ఓ, సీఆర్‌పీగా తమ బాధ్యతలను నిర్వహించారని, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రహాసన్ రెడ్డి, డి. రమణ, కోర్‌కమిటీ చైర్మన్ నాగయ్య, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


బదిలీఅయిన ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు

ఎంఆర్‌టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి

బ్రహ్మంగారిమఠం : పిల్లల నిండు జీవితానికి ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరి సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని మల్లేపల్లె పంచాయితీ, తోట్లపల్లె పంచాయతీ, పలుగురాళ్లపల్లె ఉపకేంద్రం నందు ఎంఆర్‌టీకా పిల్లలకు వేస్తున్నామని, తప్పనిసరిగా పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈమె వెంట హెల్త్‌అసిస్టెంట్ రామతీర్థం, ఏఎన్ ఎంలు ఉన్నారు.

పాఠశాలల పరిశుభ్రత చేపట్టాలి

బ్రహ్మంగారిమఠం : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీఆర్‌డీఎలో అమలవుతున్న వెలుగు పథకం ద్వారా బ్రహ్మంగారిమఠం మండలంలోని పాఠశాలల్లో స్వచ్ఛదూదతలు(స్వీపర్లు) ద్వారా పాఠశాలల పరిశుభ్రతను చేపట్టాలని మండల విద్యాశాఖాధికారి టి.పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎమ్మార్సీ భవనం నందు మాట్లాడుతూ గత సంవత్సరంలో వెలుగు ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలకు స్వచ్ఛదూతలు(స్వీపర్లు)ను ఏర్పాటు చేసి ప్రతి పాఠశాల ఆవరణ మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచేవారని, ప్రస్తుతం స్వచ్ఛదూదతలు లేకపోవడంతో పాఠశాలల ఆవరణం మొత్తం చెత్తా చెదారాలతో దర్శనం ఇస్తున్నాయని ఆయన తెలిపారు.

వెంటనే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థవారు గతంలో ఏ విధంగా అయితే స్వచ్ఛదూతలను పెట్టి పరిసరాల పరిశుభ్రతను చేపట్టారో ఆ విధంగా చేపట్టినట్లు అయితే పాఠశాలల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంటాయని ఎంఈఓ పుల్లయ్య పేర్కొన్నారు.


పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎంఈఓ పుల్లయ్య

సీసీ కెమెరాల దాతలకు ఘనంగా సన్మానం

రైల్వేకోడూరు : బుధవారం రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు ఏపీఎండీసీ సీపీవో కేదార్‌నాథ్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచి నేనివిశ్వేశ్వరనాయకుడు, లారీఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాతంశెట్టి నరసింహాప్రసాద్, సభ్యులు జగత్పతినాయుడు, రెడ్డి, స్కూల్సు అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ కుమార్, విక్టరీ స్కూలు అధినేత నరసింహరెడ్డి, ఫైనాషియర్స్ సుగవాసి బాబు, కోడూరు కుదవవ్యాపారాల సంఘం అధ్యక్షుడు మల్లెంకొండు నవీన్‌కుమార్, కోడూరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మందలరామక్రిష్ణ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మేడా వెంకటసుబ్బయ్య తదితరులను జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ ఘనంగా సన్మానించారు.

పులివెందుల నుంచి బి.మఠంకు పాదయాత్ర

బ్రహ్మంగారిమఠం : పులివెందులటౌన్ లింగాల మండలం లోట్నోతల గ్రామానికి చెందిన 40 మంది శ్రీరామాభజనమండలి సభ్యులు బ్రహ్మంగారిమఠానికి పాదయాత్రతో సోమవారం బయలుదేరి బుధవారం బ్రహ్మంగారిమఠం శ్రీకాలజ్ఞాకర్త శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిదానంకు చేరుకున్నారు.

ఈ సందర్భంగా పాదయాత్ర సభ్యులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని, తద్వారా రైతులు పంటపొలాలను సంవృద్ధిగా వేసుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతోనే పులివెందుల నుంచి కాలజ్ఞాన సన్నిదికి పాదయాత్రతో బయలుదేరి ఇక్కడకు చేరామని వారు పేర్కొన్నారు.


బి.మఠంకు చేరుకున్న పులివెందుల వాసుల పాదయాత్ర

ఉత్సాహంగా నగర సంకీర్తన

ప్రొద్దుటూరు టౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ మధురేష్‌దాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పుర వీధుల్లో మహానగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా వేల మందికి ప్రసాదం పంపిణీ చేశారు. హనుమాన్‌గుత్తి, కొండపేట, గోపవరం, శంకరాపురంకు చెందిన వందలాది మంది భక్తులు హరినామ సంకీర్తన యజ్ఞం నిర్వహించారు.

అమృతానగర్‌లోని ఖాళీ గృహాలను అర్హులకు ఇవ్వాలి

ప్రొద్దుటూరు కల్చరల్: ఇళ్లులేని పేద ప్రజలందరికి అమృతానగర్‌లో ఖాళీగా ఉన్న గృహాలను ఇవ్వాలని బీజేపీ దళితమోర్చ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చలపతిరావులు డిప్యూటీ తహసీల్దారు ఉమామహేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఇచ్చిన వినతి పత్రంలో పట్టణంలో చాలా మందికి సొంత గృహాలు లేక బాడుగలు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమృతానగర్‌లో ఖాళీగా ఉన్న స్థలాలను, గృహాలను, అర్హులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు ప్రసాద్‌రెడ్డి, ఇసాకు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల విచారణ


మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

ఎర్రగుంట్ల: విజయానంద్‌తో కూడిన విజిలెన్స్ బృందం బుధవారం నగరపంచాయతి ఛైర్మన్ ముసలయ్య, కార్మికులను విచారించారు. 2013లో నగరపంచాయతిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఈఎస్ఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అవి మంజూరు అయ్యాయి. అయితే కార్డులు ఇచ్చేందుకు కడప శాఖలోని అధికారులు వారిని లంచం అడిగారు. అయితే వారు ఈవిషయాన్ని విజిలెన్స్ శాఖకు, మున్సిపల్ ఆర్డీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈవిషయంపై స్పందించిన ఆర్డీ చర్యలు తీసుకోవడంతో వారికి కార్డులు ఇచ్చారు. అప్పుడు చేసిన ఫిర్యాదుకు నాలుగు సంవత్సరాల తర్వాత స్పందించిన విజిలెన్స్ శాఖ బుధవారం విజిలెన్స్ అధికారి విజయానంద్‌తో కూడిన బృందం ఛైర్మన్ సమక్షంలో ఫిర్యాదు చేసిన కార్మికులను విచారించారు. అయితే తమకు కార్డులు వచ్చాయని తెలిపారు. కడపలో లంచం అడిగిన వారు వీరేనా అంటూ అక్కడి అధికారుల ఫోటోలను చూపించారు. విచారణ చేసుకున్న వారు తిరిగి కడపకు వెళ్లారు.

అంజన్నకు శ్రావణమాస పూజలు

రాయచోటిటౌన్: ఎస్ఎన్‌కాలనీలో స్టేట్‌బ్యాంక్‌కు సమీపంలో వెలసిన వీరాంజనేయస్వామికి బుధవారం శ్రావణమాస పూజలను ఘనంగా నిర్వహించారు. మహేంద్రరాజు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

టూరిజం ద్వారా గ్రామాభివృద్ధి

జమ్మలమడుగు రూరల్: టూరింజం అభివృద్ధి చెందడం వలన గండికోట చారిత్రాత్మక ప్రదేశం చాలా అభివృద్ధి చెందుతుందని టూరిజం శాఖ అధికారి గోపాల్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జమ్మలమడగు మండలంలోని గండికోటలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోట పర్యాటక ప్రదేశాన్ని పర్యాటకులకు వివరించేందుకు బాగా చదువుకున్నవారు గైడ్‌గా ఉపయోగపడుతారని ఆసక్తిగల వారు రావాలన్నారు. గండికోట టూరిజం అభివృద్ధి చెందడం వలన అన్ని విధాల వ్యాపారాలు, రోడ్లు, గ్రామంలో అద్దె భవనాలు అభివృద్ధి చెందుతాయన్నారు. స్థానికులకు ఉపాధి కూడా దొరుకుతుందని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల గూర్చి, వాటి అభివృద్ధి గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ మొగిలి చెండు సురేష్, ఉషారాణి, వెలుగు ఏపీ లావణ్య, ఏపీవో మహేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ సరస్వతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


గండికోటలో గ్రామసభలో మాట్లాడుతున్న టూరిజంశాఖ అధికారి గోపాల్

జిప్సం వాడకంతో నేల సారవంతం



మైలవరం: జిప్సం వాడకంతో నేల సారవంతంగా మా రుతుందని మండల వ్యవసాయాధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించే జిప్సంను మండల రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి 110 మెట్రిక్ టన్నుల జిప్సం మంజూరు కాగా ఇప్పటికి 89 టన్నులు జిప్సం మండలానికి చేరిందన్నారు. రైతులకు ప్రభుత్వం జిప్సం ఉచితంగా అందిస్తుందన్నారు. ఇప్పటికి మండలంలోని రైతులకు 60 టన్నులు జిప్సం పంపిణీ చేశామన్నారు. ఇంకా 21 టన్నులు మండలానికి రావాల్సి ఉందన్నారు. జిప్సంను వేరుశనగ, పత్తి, వరి తదితర పంటలు సాగు చేసి ఈ క్రాప్‌లో నమోదు అయిన రైతులకు అందిస్తామన్నారు. రైతులు ఆధార్‌కార్డు, భూసార పరీక్ష పత్రాన్ని తీసుకురావాలని తెలిపారు. బుధవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులకు జిప్సం పంపిణీ చేశారు. ఎఈవో గురుభాస్కర్, ఎంపీఈవోలు ప్రదీప్, వీణా, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

‘ఆదిని మంత్రి పదవి నుంచి తొలగించాలి’

జమ్మలమడుగు రూరల్: ఎస్సీల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి ముఖ్యమంత్రి తొలగించాలని ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేశారు. వారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మే కల ఆంజనేయులు, ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మంగదొడ్డి సింగరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల్లో మార్పు వచ్చింది-రామేశ్వరుడు

ఎస్సీ, ఎస్టీల్లో చాలా వరకు మార్పు వచ్చిందని, కాకపోతే ఇంకొంత మారాలని మంత్రి ఆదినారాయణరెడ్డి చెప్పినట్లు ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ రామేశ్వరుడు, వారి సిబ్బంది తెలిపారు. బుధవారం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ చదువు ఉండాలన్నారు. చదువుతోనే గౌరవం పెరుగుతుందని, ఎస్సీలు కూడా తమ హోదాలో నిలబడాలని మంత్రి ఆదినారాయణరెడ్డి చెప్పారని వారిని కించపరచలేదన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

దళితుల అభివృద్ధే మంత్రి ధ్యేయం- నెల్సన్ కుమార్

దళితుల అభివృద్ధే మంత్రి ఆదినారాయణరెడ్డి ధ్యేయమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నెల్సన్‌కుమార్ అన్నారు. బుధవారం మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ జైపాల్ మాట్లాడుతూ దళితుల శ్రేయస్సు కోరే ఆయన మాట్లాడారన్నారు.

దళితులపై ఆది వ్యాఖ్యలు సరికాదు -వీరయ్య మాదిగ

కొండాపురం: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచితవ్యాఖ్యలు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ తెలిపారు. బుధవారం ఆయన కొండాపురంలో విలేకరులతో మాట్లాడుతూ వెంటనే ఆయన దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు గంగులు, మండల అధ్యక్షుడు నాగసుబ్బరాయుడు పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలు తగవు-మనోహర్‌బాబు

మంత్రి ఆది ఎస్సీ, ఎస్టీలను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌బాబు అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్లను వద్దని చెప్పడానికి ఆయనకు ఏం అర్హత ఉందన్నారు. మాలమహానాడు మండల అధ్యక్షుడు జయంత్ , గిరి, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో...

ఎర్రగుంట్ల: దళితుల పట్ల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇలాంటి వ్యాఖ్యలు చేసి దళితుల ఆగ్రహానికి గురికావద్దని ఏపీజీస్ జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటరాముడు అన్నారు. దుస్తులు నల్లగా ఉన్నా, తెల్లగా ఉన్నా ఓటు మాత్రం అందరికీ ఒకటేనన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	7989554548
పెండ్లిమర్రి	9550811311
వీఎన్ పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

● ఉరుకులు పరుగులు తీసిన పోలీసులు

ఖాజీపేట: ఓ తాగుబోతు తనపై మారణాయుధాలతో దాడిచేయడానికి వచ్చారని తనను చంపుతారంటూ ఖాజీపేట పోలీసులను ఓ తాగుబోతు తిప్పలు పెట్టాడు. ఖాజీపేటలోని మైదుకూరు రోడ్డులో నివాసం వుంటున్న రమణ అనే వ్యక్తి బుధవారం మద్యం మత్తులో ఒక్కసారిగా తమ ఇంట్లో దొంగతనానికి వచ్చారని తనను చంపడానికి వెంబడించారని ఇంటి వద్ద నుంచి ఉరుకులు పరుగులతో కేకలు వేస్తూ అతని ఇంటిపైకి ఎక్కి గందరగోళం సృష్టించారు. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా అక్కడికి చేరుకుని ఆరాతీశారు. అయితే అంతా రమణ సృష్టేనని తెలుసుకుని అతనిని మందలించి వెళ్ళిపోయారు.

విశ్వబ్రాహ్మణ పేద విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యం

బ్రహ్మంగారిమఠం: విశ్వబ్రాహ్మణ పేదవిద్యార్థులకు విద్యను బోధించి పేదవిద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యమని శ్రీవీరబ్రహ్మేంద్రవేద సాంస్కృత పాఠశాల గురువు అప్పసముద్రం చంద్రాస్వామి తెలిపారు. బుధవారం వేద సాంస్కృత పాఠశాలలో విద్యార్థులకు సామూహిక ఉపనయ న కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రతి విద్యార్థికి విద్యను గురించి కొన్ని విషయాలను తెలిపారు. అలాగే శ్రీవీరబ్రహ్మేంద్రవేద సాంస్కృత పాఠశాలలో పేదవిద్యార్థులు ఎవరైనా చేరవచ్చని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి విశ్వబ్రాహ్మణ పేదవిద్యార్థులను విద్యావంతులుగా, ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చంద్రాస్వామి పేర్కొన్నారు.

సినిమాగైడ్

కమలాపురం	
ప్రదీప్	: నేనే రాజు నేనే మంత్రి
చెన్నూరు	
కృష్ణ	: లై

వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

కమలాపురం రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభు త్వం ఘోరంగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎం ఓబులేసు యాద వ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడునెలలైనా ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారమ్ అందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో విద్యాభివృద్ధి చేస్తామన్న చంద్రబాబు నేడు ఆ పాఠశాలలను మూసేస్తున్నారన్నారు. మోడల్ స్కూల్స్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వాటిని మొండి గోడలకే పరిమితం చేస్తోందన్నారు. ఇంతవరకు 2014-15, 2015-16, 2016-17 విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో వుంచి మధ్యలోనే విద్యార్థులు చదువుల మానుకునే విధంగా పాలిస్తుందన్నారు. రాబోవు రోజుల్లో విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా వచ్చేవరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి వెంకటసాయి, అధ్యక్షులు మోహన్ , సభ్యులు అరవింద్, రమణ పాల్గొన్నారు.

భ్రూణ హత్యలను నివారించాలి

ఖాజీపేట: సమాజంలో మగ, ఆడ అనే తేడా లేదని కొందరు ఆడ బిడ్డపై వివక్ష పెంచుకొని భ్రూణహత్యలకు పాల్పడుతున్నారని.. అలా చేస్తే నేరమనే విషయాన్ని గ్రహించాలని మన బిడ్డ ప్రతినిధులు భాస్కర్, ఎమ్.విజయలు తెలిపారు. ఖాజీపేటలోని బీసీ కాలనీలో బుధవారం మన బిడ్డ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భవతులకు శీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భ్రూణ హత్యలు చేయడం అనాగరికతకు నిదర్శనమన్నారు. ఆడ పిల్లలు మగ వారితో సమాన శక్తులు వున్నాయన్న సత్యాన్ని గ్రహించాలన్నారు. బాల్య వివాహాలు జరపడం కూడా నే రమన్నారు. అనంతరం ప్రజానేత మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అవగాహన కలిగి ఉన్నతంగా ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యూడబ్ల్యూ సాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

జిప్సం వాడకంతో నేల సారవంతం

మైలవరం: జిప్సం వాడకంతో నేల సారవంతంగా మారుతుందని మండల వ్యవసాయాధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించే జిప్సంను మండల రైతులకు పం పిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి 110 మెట్రిక్ టన్నుల జిప్సం మంజూరు కాగా ఇప్పటికి 89 టన్నులు జిప్సం మండలానికి చేరిందన్నారు. రైతులకు ప్రభుత్వం జిప్సం ఉచితంగా అందిస్తుందన్నారు. ఇప్పటికి మండలంలోని రైతులకు 60 టన్నులు జిప్సం పంపిణీ చేశామన్నారు. ఇంకా 21 టన్నులు మండలానికి రావాల్సి ఉందన్నారు. జిప్సంను వేరుశనగ, పత్తి, వరి తదితర పంటలు సాగు చేసి ఈ క్రాప్‌లో నమోదు అయిన రైతులకు అందిస్తామన్నారు. రైతులు ఆధార్‌కార్డు, భూసార పరీక్ష పత్రాన్ని తీసుకురావాలని తెలిపారు. బుధవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులకు జిప్సం పంపిణీ చేశారు. ఏఈవో గురుభాస్కర్, ఎంపీఈవోలు ప్రదీప్, వీణా, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


కళాకారులకు బహుమతులందజేస్తున్న పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం రూరల్: శ్రీకృష్ణ జయంతి సందర్భంగా గత మూడు రోజులుగా ప్రతి రోజూ రాత్రి 9 గంటలకు పౌరాణిక నాటకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి కళాకారులు వచ్చి తమ కళలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే న్యాయనిర్ణేతలు ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. అందులో చంద్రశేఖర్‌యాదవ్, సాయి లీలలు పౌరాణిక నాటకం ప్రదర్శించి ప్రథమ బహుమతి రూ.10వేలను, రెండో బహుమతి వెదురూరు గంగయ్య, మూడో బహుమతి వెల్లటూరు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు అందుకున్నారు. వీరికి టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి పుత్తా నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ జిల్లాలో కళాకారులు చాలా మంది వున్నారని, వారిలోని కళలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాదర్ బాష, మండల నాయకులు పల్లె రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పెంచలయ్య, ధర్మారెడ్డి, రాఘవరెడ్డి, జంపాల నరసింహారెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల బాసట


విద్యార్థి తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందిస్తున్న ఎంఈవో

సీకేదిన్నె: విద్యార్థి కుందేళ్ల నాగేంద్రప్రసాద్ కుటుంబానికి బాసటగా వుంటామని ఎంఈవో నాగమునిరెడ్డి తెలిపారు. ట్రాక్టర్ ట్రాలీలో పడి గంగయ్య, లక్ష్మీదేవిల పెద్దకుమారుడు నాగేంద్రప్రసాద్ చనిపోయిన విషయం విదితమే. బుధవారం విద్యార్థి కుటుంబానికి రూ.4వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగయ్య చిన్న కుమారుడి చదువుకు అవసరమయ్యే పుస్తకాలు, బ్యాగు, పెన్నులు అందించి ఉన్నత విద్యావంతుడిని చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌తో కలిసి ఉపాధ్యాయులు క్రిష్ణప్రసాద్, నాగేంద్ర తదితరులు విద్యార్థి ఇంటికెళ్లి తల్లిదండ్రులను పరామర్శించారు.

అరటి సాగుకు నిరంతర డిమాండ్


రైతులకు అరటిలో ఇన్‌పుట్స్ అందిస్తున్న శాస్త్రవేత్తలు

సీకేదిన్నె: అరటి సాగుకు నిరంతర డిమాండ్ వుంటుందని, అరటిసాగుపై రైతులు శ్రద్ధపెట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం అరటి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించి అరటిలో లోపాల నివారణకు ఇన్ పుట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో జాగ్రత్తగా అరటిని సాగు చేసి అందుకు అవసరమైన పరిస్థితులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కమలాపురం రూరల్: మండల పరిధిలోని రాయునిపేట గ్రామ పొలాల్లో అదే గ్రామానికి చెందిన పేర్ల వెంకటరెడ్డికి చెందిన పాడి ఎనుము బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. రైతు పేర్ల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ బుధవారం ఉదయం తనకున్న ఆరు ఎనుములను మేత కోసం సమీపంలోని పొలానికి తోలుకుపోగా అందులో ఒకటి పచ్చిగడ్డి ఏపుగా పెరిగి వున్న విద్యుత్ స్థంభం పక్కన మేస్తూ బంపర్ కడ్డీని తాకిందని, వెంటనే విద్యుత్ సరఫరా అయి అక్కడిక్కడే చనిపోయిందన్నారు. అధికారులు ఆదుకోవాలని కోరారు.

నియోజకవర్గ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల ఫోన్ నెంబర్లు

చింతకొమ్మదిన్నె పోలీసుస్టేషన్		- 08562- 231233
	ఎస్ఐ	- 9440796915
పెండ్లిమర్రి పీఎస్		- 08562-202433
	ఎస్ఐ	- 9440796992
వల్లూరు పీఎస్		- 08562- 236433
	ఎస్ఐ	- 9440796916
చెన్నూరు పీఎస్		- 08562-245200
	ఎస్ఐ	- 9440796911

వల్లూరు మండల సమాచారం

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్:	9440796900
డీఎస్పీ:	9440796904
సీఐ:	9440796914
ఎస్ఐ:	9440796916
పోలీస్‌స్టేషన్ ల్యాండ్‌లైన్:	08562-36433
తహసీల్దార్:	7674950714
ఆర్ఐ:	9642046010
ఎంపీడీవో:	9849900076
ఏపీవో (ఉపాధి):	7702070319
ఏవో (వ్యవసాయశాఖ):	8886613466
ఏఈ (పంచాయితీరాజ్):	9885191265
ఏఈ (నీటిపారుదల):	9885283143
ఏఈ (విద్యుత్):	9440811955
ఏఈ (హౌసింగ్):	7093931106
ఏపీఎం (వెలుగు):	9000404718
ఎంపీపీ:	9490033399
జడ్పీటీసీ:	9000100489

పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అభివృద్ధి జరిగినట్లే


శివాలపల్లెలో మురికి ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో


పూడిక తీయిస్తున్న ఈవోఆర్డీ

చెన్నూరు: మండలంలోని ప్రతి మారుమూల గ్రామం పరిశుభ్రంగా వుండాలన్నదే తన ధ్యేయమని ఎంపీడీవో మహబూబ్‌బీ అన్నారు. శివాలపల్లెలో బుధవారం ఎంపీడీవో స్వచ్ఛభారత్ కింద పలు రకాల పనులు చేయించారు. వర్షాకాలం నీటి నిల్వల వ ల్ల మురికి కాలువల్లో దోమలు పెరగడంతో పాటు అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుందన్నారు. అన్ని మురుగుకాలువల్లో పూడిక తీయించారు. ఓవర్‌హెడ్‌ట్యాంకును శుభ్రం చేయించారు. అనంతరం ఎంపీడీవో గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఈవోఆర్డీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ , కార్యదర్శి గ్రామాల్లో తిరిగి ప్రజలకు అబివృద్ధి, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పిస్తున్నారని, ప్రజలకు తమ ఊరు బాగుండాలి, అందరూ ఆరోగ్యంగా వుండాలన్న పట్టుదల వుండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరమ్మ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పలువురిపై బైండోవర్ కేసులు

తొండూరు: మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగలూరు గ్రామానికి చెందిన దస్తగిరిరెడ్డి అతని వర్గానికి చెందిన వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా ఈ బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు.

డాక్టర్ మల్లికార్జునయ్య సేవలు ప్రశంసనీయం


మల్లికార్జునయ్యను సన్మానిస్తున్న ఉపసర్పంచు తదితరులు

సింహాద్రిపురం: డాక్టర్ మల్లికార్జునయ్య సేవలు ప్రశంసనీయమని ఉపసర్పంచు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15 సందర్భంగా జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా బెస్ట్ అవార్డును తీసుకున్న డాక్టర్ మల్లికార్జునయ్యను బుధవారం సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచు మాట్లాడుతూ ఇలాంటి వైద్యాధికారి మన పీహెచ్ సీకి రావడం అదృష్టమన్నారు. సీహెచ్ ఓ కృష్ణమూర్తి, హెచ్ ఎస్ సుకుమార్, హెడ్‌నర్స్ రాణిలు మాట్లాడుతూ ఈ డాక్టర్ ఆసుపత్రిలో విధులు చేపట్టిన తర్వాత ఓపి సంఖ్య రెండింతలు పెరగడమే ఆయన పనికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు స్వచ్ఛందంగా డాక్టర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భ్రూణ హత్యలను ఆపాలి



ఎగువపల్లెలో మనబిడ్డ కార్యక్రమంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

లింగాల: భ్రూణహత్యలను నివారించాలని, దీని వల్ల జిల్లాలో ఆడపిల్లల సంఖ్య రోజురోజుకూ తగ్గుముఖం పడుతోందని మనబిడ్డ సూపర్‌వైజర్ అజరయ్య పేర్కొన్నారు. బుధవారం ఎగువపల్లె గ్రామంలో మనబిడ్డ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయడం పెద్ద నేరమన్నారు. చిన్నప్పుడే వివాహం జరిపిస్తే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అనంతరం మహిళలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి మొదటి బహుమతి సూట్‌కేస్, రెండవ బహుమతి దుప్పట్లు, మిగిలిన వారికి కన్సలేషన్ బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

పంటలు పరిశీలించిన సీపీఐ నాయకులు

తొండూరు: తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలో ఎండిపోయిన వివిధ పంటలను సీపీఐ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య, కార్యదర్శి ఓబులేసులు పరిశీలించారు. బుధవారం వారు వివిధ గ్రామాలకు వెళ్లి ఎండిపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. ఈ ఏడాది వర్షాభావం కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారన్నారు. కరువు ఇంతలా తాండవిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కావున నష్టపోయిన రైతులకు బీమాలు అందించి వారిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

మంత్రి ఆదిని పదవి నుంచి తొలగించాలి

దళిత మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం దారుణం ● దళిత సంఘ నేతలు


మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘం నేతలు

పులివెందుల టౌన్: దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన మార్కెట్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని దళిత సంఘ నేతలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా నిరసన చేశారు. అలాగే ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు వెనుకబడి ఉన్నారని, దానికి కారణం వారేనని అనడం దారుణమన్నారు. అంతేకాకుండా వారు శుభ్రంగా ఉండరని, సరిగా చదవరని అనడం సరికాదన్నారు. అలాంటి వ్యక్తిని రాష్ట్ర మంత్రిగా ఉంచడం శోచనీయమన్నారు. ఆయనను మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దళితుల్లో కూడా మేధావులు ఉన్నారని అనడానికి అంబేద్కర్ నుంచి రాష్ట్రపతి వరకు దళితులేనని తెలుసుకోవాలన్నారు. దళితుల ఓట్లతో గెలిచి గద్దె ఎక్కిన ఆదినారాయణరెడ్డి ఇలా మాట్లాడడం దారుణమన్నారు. కార్యక్రమంలో దళిత సంఘం నేతలు కృష్ణమూర్తి, సూరి, అంజి, సాయి, కిషోర్, మాలమహానాడు నాయకులు చంద్ర, దానం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును మంజూరు చేయించండి


పీఆర్ ఎస్ఈ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

వేంపల్లె: మండలంలోని పాపాగ్ని నదిపై అలిరెడ్డిపల్లెకు హైలెవెల్ బ్రిడ్జి, తువ్వపల్లె నుంచి నందిమండలం వరకు తారురోడ్డుకు నిధులు మంజూరు చేయించాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ నాగేశ్వర్‌రావుకు బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కడపలో పీఆర్ ఎస్ఈని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, బీజేపీ పులివెందుల అసెంబ్లీ మాజీ కన్వీనర్ డాక్టర్ సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్, పవన్ కుమార్‌లు కలిసి బుధవారం వినతిపత్రం సమర్పించారు. హైలెవెల్ బ్రిడ్జి కింది స్థాయిలో ఉందని త్వరలోనే అనుమతులు వస్తాయని ఎస్ఈ తెలిపారు. తువ్వపల్లె నుంచి నందిమండలం వరకు రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించాలని కోరారు.

కళ్యాణ మంటపం త్వరలో పూర్తి : కందుల


రాజమోహన్‌రెడ్డికి శాలువాలు కప్పి మెమెంటోలు అందిస్తున్న చైర్మన్, ఎ.సి.లు

చక్రాయపేట: గండి క్షేత్రంలో రూ.1.20 కోట్లతో నిర్మించనున్న కళ్యాణ మంటపాన్ని త్వరలో పూర్తి చేసి దేవస్థానానికి అప్పజెపుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుల రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సతీ సమేతంతో బుధవారం గండి అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో సత్కరించి చైర్మన్ వడ్లకుంట రాజారావు, సహాయ కమిషనర్ గురుప్రసాద్‌లు శాలువాలు కప్పి, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం వివాహాలు చేసుకునేందుకు కళ్యాణమంటప నిర్మాణం చేపట్టామని, అతి త్వరలో పనులు పూర్తిచేసి దేవస్థానానికి అప్పజెపుతామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ద్వారా రుణాలందించాలి

పులివెందుల టౌన్: కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలందించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు కోరారు. బుధవారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘీయులు కాపు కార్పొరేషన్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ పరిధిలో కాపు, బలిజ, ఒంటరి మొదలైన వారు కాపు కార్పొరేషన్ కు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ముందుగా ఇచ్చిన దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు చేయలేదని, మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారన్నారు. కానీ ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే పార్టీలకతీతంగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, తదితర బలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

పులివెందుల టౌన్: మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మధుసూధన్ రెడ్డి, బ్యాంకు అధికారులు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సబ్సిడీ రుణాలకు సంబంధించి ఎస్సీలకు 137 యూనిట్లు, ఎస్టీలకు 4, బీసీలకు 150, మైనార్టీలకు 45, క్రిస్టియన్ మైనార్టీలకు 6, కాపులకు 100 యూనిట్లు మంజూరయ్యాయని కమీషనర్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో రుణాల కోసం వచ్చిన అభ్యర్థులకు తోపులాట జరగడంతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న గదిలోని అద్దాలు పగలడంతో ఇద్దరు గాయాలపాలయ్యారు. అనంతరం పోలీసుల పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ, సిండికేట్, ఏపీజీబీ, కెనరా, ఆంధ్రాబ్యాంకు అధికారులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కళ్యాణమంటప నిర్వహణకు వేలం పాట

పులివెందుల టౌన్: పట్టణంలోని శ్రీమిట్టమల్లేశ్వరస్వామి కళ్యాణ మంటప నిర్వహణకు బుధవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రవణమ్మ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. మిట్టమల్లేశ్వరస్వామి కళ్యాణ మంటపానికి జరిగిన ఈ వేలంపాటలో పోటీ పడ్డారు. రూ.2లక్షల నుంచి ప్రారంభం కాగా పోటాపోటీగా రూ.4.60 లక్షలకు పాట ముగిసింది. వేలంపాటలో కొత్త రవికుమార్ రూ.4.60 లక్షలకు పాటపాడి కళ్యాణమంటప నిర్వహణకు వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ రమణ, ఆలయ ఛైర్మన్ ఉన్నతి కృష్ణారెడ్డి, సభ్యులు జిల్లా తెలుగు ఉపాధ్యక్షులు నల్లగారి భాస్కర్‌రెడ్డి, అంకాళమ్మగుడి ఛైర్మన్ గంగాధర్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అభ్యున్నతే ఎన్ ఎంయూ లక్ష్యం

పులివెందుల టౌన్: ఆర్టీసీ కార్మికుల అభ్యున్నతికి ఎన్ ఎంయూ ఎనలేని కృషి చేసిందని ఆ యూనియన్ రీజనల్ ప్రెసిడెంట్ రామకృష్ణయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఎన్ ఎంయూ స్థాపించి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో రీజనల్ కమిటీ మెంబర్ విటి రావు, డిపో కమిటీ అధ్యక్షుడు జివి రెడ్డి, డిపో సెక్రటరీ రమణ, జోనల్ జాయింట్ సెక్రటరీ బిఎస్ రెడ్డి గ్యారేజీ సెక్రటరీ రమణ, జోనల్ జాయింట్ సెక్రటరీ బిఎస్ రెడ్డి, బాష పాల్గొన్నారు.